RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 26 సెప్టెంబర్ 2026 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:22 | సంచిక:102

## తల్లి ఒడ్డుకు చేరిన గణనాథుడు...



హైదరాబాద్, సెప్టెంబర్ 25 ఖైరతాబాద్ గణేశుడి నిమజ్జనం విజయవంతంగా పూర్తయింది. ఈ ఏడాది 69 అడుగుల ఎత్తులో 'పంచముఖ సంకటహర మహాగణపతి'గా దర్శనమిచ్చిన స్వామి గంగమ్మ ఒడికి చేరాడు. ఎన్టీఆర్ మార్గ్‌లోని క్రేన్ నంబర్ 4 వద్ద మధ్యాహ్నం 2.15 గంటలకు భారీ క్రేన్ల సాయంతో నిమజ్జన ప్రక్రియను అధికారులు పూర్తి చేశారు. హుస్సేన్‌సాగర్ వద్దకు చేరుకుని భక్తులు బైబై గణేశా అంటూ నినాదాలు చేస్తుంటే గంగమ్మ ఒడికి చేరాడు.శుక్రవారం ఉదయం ఖైరతాబాద్ గణేష్ శోభాయాత్ర ఆలస్యంగా ప్రారంభమైనా నిమజ్జనం మాత్రం కాస్త వేగంగా జరిగిందని చెప్పవచ్చు. ఉదయం 6 గంటలకు శోభాయాత్ర ప్రారంభ కావాల్సి ఉండగా, బాహుబలి క్రేన్ పైపులలో టెక్నికల్ ప్రాబ్లం కారణంగా దాదాపు మూడు గంటలు లేటయింది. ఉదయం 9.30 గంటలకు ఖైరతా బాద్ నుంచి బడా గణేశుడి శోభా యాత్ర కనులపండువగా ప్రారంభమైంది. సెన్సేషన్ థియేటర్, రాజ్‌దూత్ చౌరస్తా, టెలిఫోన్ భవన్ నుంచి ఇక్బాల్ మినార్, తెలంగాణ తల్లి చౌరస్తా మీదుగా ఎన్టీఆర్ మార్గ్ వరకు ఈ ఖైరతాబాద్ గణేషుడి శోభాయాత్ర సాగింది. .ఈ ఏడాది 'పంచముఖ సంకటహర మహా గణపతి'గా దర్శనమిచ్చిన 69 అడుగుల భారీ విగ్రహాన్ని గురువారం రాత్రి దర్శనాలు ముగిసిన అనంతరం ప్రత్యేక భారీ రవాణా వాహనం (ట్రాన్స్‌పోర్టర్)పైకి చేర్చారు. వెల్డింగ్ పనులు, ఇతర తుది ఏర్పాట్ల కారణంగా ఉదయం 6 గంటలకు బదులుగా కాస్త ఆలస్యంగా శోభాయాత్ర మొదలైంది. మధ్యాహ్నం 2 గంటల కల్లా హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం పూర్తవుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు.ఖైరతాబాద్ మండపం నుంచి బయలుదేరిన ఈ యాత్ర రాజీవ్ గాంధీ విగ్రహం, టెలిఫోన్ భవన్, ఇక్బాల్ మినార్, తెలుగు తల్లి జంక్షన్, సచివాలయం మీదుగా ట్యాంక్ బండ్‌కు చేరుకుంటుంది. ఈ యాత్ర సందర్భంగా పోలీసులు నగరం అంతటా పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. వేలాది మంది సిబ్బంది, ప్రత్యేక బృందాలను మోహరించి, ఊరేగింపు సాఫీగా సాగేలా పర్యవేక్షిస్తున్నారు.పర్యావరణ హితంగా మట్టితో రూపొందించిన ఈ విగ్రహాన్ని పది రోజుల పాటు 25 లక్షల మందికి పైగా భక్తులు దర్శించుకున్నారు. ఉత్సవాలు ప్రశాంతంగా ముగిసేందుకు ప్రజలందరూ సహకరించాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## సీఎం రేవంత్‌కు కేరళ ప్రతిష్ఠాత్మక 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డ్..



హైదరాబాద్, సెప్టెంబర్ 25: కేరళ ప్రతిష్ఠాత్మక 'బెస్ట్ పబ్లిక్ సర్వెంట్' అవార్డును తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి ప్రదానం చేసింది. ఈ మేరకు ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ ఈ అవార్డును సీఎంకు అందజేశారు.ఆర్యదాన్ మహమ్మద్ పురస్కారం-2026 ఏడాదికి గానూ కేరళ ఆర్యదాన్ మహమ్మద్ ఫౌండేషన్ ఈ అవార్డును తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రకటించింది. రైతులు, బీసీలు, సామాన్య పౌరుల సంక్షేమ పాలనకు గుర్తింపుగా రేవంత్‌కు ఈ అవార్డును ప్రకటించినట్లు జ్యూరీ తెలిపింది. కేరళలోని నిలంబూరులో జరిగిన కార్యక్రమంలో సీఎం రేవంత్ పాల్గొన్నారు. కేరళ ఎంపీ, ఏఐసీసీ జనరల్ సెక్రటరీ కేసీ వేణుగోపాల్ చేతుల మీదుగా తెలంగాణ సీఎం రేవంత్ ఈ అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా.. ప్రజాస్వామిక విలువలపై రేవంత్ రెడ్డి నిబద్ధతను జ్యూరీ ప్రశంసించింది.

## తెలంగాణలో 200 కొత్త కోర్టుల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్




హైదరాబాద్, సెప్టెంబర్ 25: రాష్ట్రంలో న్యాయవ్యవస్థను బలోపేతం చేయడంతో పాటు కేసుల విచారణను వేగవంతం చేసేందుకు తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాష్ట్ర వ్యాప్తంగా నూతనంగా 200 అదనపు జూనియర్ సివిల్ జడ్జి-కమ్-అదనపు జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులను ఏర్పాటు చేయడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు న్యాయ శాఖ కార్యదర్శి బీ. పాపిరెడ్డి ఆర్థిక శాఖ ఆమోదంతో జీవో ఎంఎస్ నంబర్ 59 (G.O.Ms.No.59)ను జారీ చేశారు. రాష్ట్రంలో పెరుగుతున్న కేసుల భారాన్ని తగ్గించేందుకు మొత్తం 594 కొత్త కోర్టులను ఏర్పాటు చేయాలని తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ (విజిలెన్స్) ప్రభుత్వాన్ని కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ప్రభుత్వం తొలిదశ కింద 200 కోర్టుల ఏర్పాటుకు ఆమోదం తెలిపింది.

అధిక కోర్టులు కేటాయించిన జిల్లాలు

రంగా రెడ్డి జిల్లా: గరిష్ఠంగా 30 కోర్టులు (రాజేంద్రనగర్, ఎల్బీనగర్, కూకట్‌పల్లి, హయత్‌నగర్, చేవెళ్ల, షాద్‌నగర్, ఆమన్‌గల్, ఇబ్రహీంపట్నంలలో).

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా: 25 కోర్టులు (మల్కాజిగిరి, ఉప్పల్, మేడ్చల్ ప్రాంతాల్లో).

హైదరాబాద్: సిటీ సివిల్, సెషన్స్ కోర్టుల పరిధిలో 16 కోర్టులు.

ఇతర జిల్లాలు: నల్గొండ (10), ఖమ్మం (8), సంగారెడ్డి (8), కరీంనగర్ (7), సూర్యాపేట (7), నిజామాబాద్ (6), జగిత్యాల (6), సిద్దిపేట (5), మంచిర్యాల (5), వరంగల్, హనుమకొండ కలిపి (12) కోర్టులు మంజూరయ్యాయి.

## హైదరాబాద్ అభివృద్ధికి అందరం ఐక్యంగా పనిచేయాలి: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి




హైదరాబాద్, సెప్టెంబర్ 25: నగరంలో అందరూ ఐకమత్యంగా ఉంటూ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కలిసి పనిచేయాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. సెక్రటేరియట్ ఎదుట భాగ్యనగర్ గణేశ్ ఉత్సవ సమితి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వేదికపై ఆయన మాట్లాడారు. హిందువులందరూ ఐక్యంగా ఉండాలని, అందరూ కలిసి తమ శక్తిని చాటాలని అన్నారు. పండుగల సమయంలో మాత్రమే కాకుండా అన్ని రోజుల్లోనూ సమాజంలో ఐకమత్యం కొనసాగాలని సూచించారు. ఐకమత్యంగా లేకపోతే అనేక ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. అందరం కలిసి హైదరాబాద్‌ను మరింత అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హైదరాబాద్‌లో జరిగే గణేశ్ నిమజ్జనం ప్రత్యేక ఆకర్షణగా ఉంటుందని, దేశంలోని వివిధ ప్రాంతాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాలు, దేశాల నుంచి కూడా నిమజ్జనాన్ని వీక్షించేందుకు ప్రజలు వస్తున్నారని తెలిపారు.

## హైదరాబాద్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం.. నేడు ఆవిష్కరించనున్న సీఎం రేవంత్ రెడ్డి



మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్ మన్మోహన్ సింగ్ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లో ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఏర్పాట్లు పూర్తి చేసింది. నగరంలోని ఐటీ కారిడార్ అయిన గచ్చిబౌలి విప్రో సర్కిల్ వద్ద ఏర్పాటు చేసిన ఈ కాంస్య విగ్రహాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం (సెప్టెంబరు 26) ఆవిష్కరించనున్నారు.

ఈ కార్యక్రమ ఏర్పాట్లను హైదరాబాద్ ఇన్‌చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన్మోహన్ సింగ్ దేశానికి అందించిన సేవలను స్మరించుకున్నారు. ఈ విగ్రహం కేవలం ఒక స్మారక చిహ్నం కాదని, దేశ నిర్మాణంలో మన్మోహన్ సింగ్ పోషించిన పాత్ర, ఆయన ఆర్థిక దార్శనికత, నిస్వార్థ ప్రజాసేవ, నిరాడంబర నాయకత్వ లక్షణాలను భవిష్యత్ తరాలకు గుర్తుచేసే ఒక శాశ్వత ప్రతీక అని ఆయన అభివర్ణించారు.

మన్మోహన్ సింగ్ పేరు భారత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతుందని పొన్నం కొనియాడారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన ప్రారంభించిన సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కీలక మార్పులకు బాటలు వేశాయని గుర్తుచేశారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా దేశాభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆర్థిక స్థిరత్వం కోసం ఆయన చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ఆయన హయాంలోనే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం వంటివి అమల్లోకి వచ్చాయని తెలిపారు.

తెలంగాణ ప్రజల దశాబ్దాల ఆకాంక్ష అయిన ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు ప్రక్రియలో మన్మోహన్ సింగ్ కీలక పాత్ర పోషించారని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. 2009లో ప్రక్రియ ప్రారంభించాలని నాటి యూపీఏ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం నుంచి 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం ద్వారా తెలంగాణ రాష్ట్రం ఏర్పడే వరకు కేంద్రంలో మన్మోహన్ సింగ్ నేతృత్వంలోని ప్రభుత్వం చారిత్రాత్మక పాత్ర పోషించిందని ఆయన వివరించారు. రాష్ట్ర ఏర్పాటులో యూపీఏ ప్రభుత్వం, మన్మోహన్ సింగ్ పాత్రను తెలంగాణ ప్రభుత్వం అధికారికంగా గుర్తించిందని ఆయన తెలిపారు. ప్రధానిగా మన్మోహన్ సింగ్ మార్గదర్శకత్వంలో ఎంపీగా పనిచేయడం తన రాజకీయ జీవితంలో గర్వకారణమని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

## ఐరాసలో పాకిస్థానీ జర్నలిస్టుకు గట్టిగా బదులిచ్చిన జైశంకర్



ఐక్యరాజ్యసమితి సమావేశం వేదికగా భారత విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్, పాకిస్థాన్‌కు చెందిన ఓ జర్నలిస్టుకు ఘాటుగా సమాధానమిచ్చారు. పాకిస్థాన్‌లో ఉగ్రవాదాన్ని భారత్ ఎప్పుడు ఆపుతుందంటూ సదరు విలేకరి అడిగిన ప్రశ్నకు జైశంకర్ తీవ్రంగా స్పందించారు. "ఒక ఉగ్రవాద దేశం నన్ను ఈ ప్రశ్న అడుగుతోందా?" అంటూ ఆయన సూటిగా ఎదురు ప్రశ్నించారు.న్యూయార్క్‌లో జరుగుతున్న ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం సందర్భంగా ఈ ఘటన చోటుచేసుకుంది. జర్నలిస్టు అడిగిన ప్రశ్నకు జైశంకర్ పైవిధంగా బదులిచ్చి, ఇతర భారత ప్రతినిధులతో కలిసి అక్కడి నుంచి నిష్క్రమించారు. ఆ జర్నలిస్టు తన ప్రశ్నను పూర్తి చేసేలోపే భారత బృందం ఆ గదిని వీడింది.ఇటీవల కాలంలో ఉగ్రవాదం అంశంపై ఇరు దేశాల మధ్య తీవ్ర ఉద్రిక్తతలు నెలకొన్న విషయం తెలిసిందే. 2025 ఏప్రిల్ 22న జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిలో 26 మంది ప్రాణాలు కోల్పోయారు. ఈ దాడి వెనుక పాక్ ప్రేరేపిత ఉగ్రవాదుల హస్తం ఉందని భారత్ ఆరోపించింది. దీనికి ప్రతిచర్యగా, పాక్ ఆక్రమిత కశ్మీర్‌లోని ఉగ్రవాద స్థావరాలపై భారత్ క్షిపణి దాడులు నిర్వహించింది.ఇదే సమయంలో, ఐరాస మానవ హక్కుల మండలిలో భారత దౌత్యవేత్త క్షితిజ్ త్యాగి సైతం పాకిస్థాన్ తీరును తీవ్రంగా విమర్శించారు. పరాయి దేశాల భూభాగాలను ఆశించడం, ఉగ్రవాదాన్ని ఎగుమతి చేయడం వంటి చర్యలు మానుకుని, పాకిస్థాన్ తన సొంత ఆర్థిక సమస్యలు, అభివృద్ధిపై దృష్టి పెట్టాలని ఆయన హితవు పలికారు. పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో జరుగుతున్న నిరసనల్లో పౌరుల మరణాలపై వస్తున్న నివేదికలను కూడా ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఉగ్రవాదంపై ఇరు దేశాల మధ్య కొనసాగుతున్న తీవ్ర దౌత్యపరమైన వైరుధ్యాలకు ఈ పరిణామాలు నిదర్శనంగా నిలుస్తున్నాయి.

ప్రజాబలం

26 సెప్టెంబర్ 2026 శనివారం

# మలుపులు తిరుగుతున్న ఈసీ వ్యవహారం

ఓటర్ల జాబితాల ప్రత్యేక విస్తృత సవరణ (సర్) ప్రక్రియ భారత ఎన్నికల సంఘంలో తీవ్ర కలకలం రేపుతోంది. అర్హులైన ఓటర్ల పేరును జాబితా నుంచి తొలగించడం, అలాగే అధికారిక నిర్ణయాలలో పారదర్శకత లోపించడంపై దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. గత 10 నెలల్లో ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషీలు ఈసీ తీసుకున్న పలు నిర్ణయాలపై దాదాపు 14 సార్లు అధికారికంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు కథనాలు వెలువడటంతో ఈ వివాదం మరింత ముదిరింది. సుప్రీంకోర్టు గతంలో పలు కేసుల్లో ఇచ్చిన తీర్పుల్ని ఉల్లంఘిస్తూ తీసుకున్న నిర్ణయాలపై ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ కు కోర్టు ధిక్కార చర్యల ముప్పు పొంచి ఉంది. దేశవ్యాప్తంగా ప్రత్యేక ఓటర్ల జాబితాల సవరణ సందర్భంగా ఎన్నికల సంఘంలో ఇతర కమిషనర్ల అంగీకారం లేకుండా ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న జ్ఞానేష్.. అదే సమయంలో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాల్నీ బేఖాతరు చేశారు. తోటి కమిషనర్లు అభ్యంతరాలు చెబుతున్నా. పట్టించుకోకుండా కోర్టు తీర్పుల్ని ఉల్లంఘించిన వ్యవహారంలో సీఈసీ జ్ఞానేష్ పై కోర్టు ధిక్కార చర్యలకు రంగం సిద్ధమవుతోంది సీఈసీ జ్ఞానేష్ కుమార్ గతంలో సుప్రీంకోర్టు వివిధ సందర్భాల్లో ఇచ్చిన తీర్పుల్ని ఉల్లంఘించడం ద్వారా కోర్టు ధిక్కారానికి పాల్పడ్డారని, ఆయనపై క్రిమినల్ కోర్టు ధిక్కార చర్యల కోసం పిటిషన్ దాఖలు చేసేందుకు అనుమతి ఇవ్వాలంటూ అటార్నీ జనరల్ వెంకట రమణిని సుప్రీంకోర్టు లాయర్ బ్రజేష్ సింగ్ కోరారు. తాజాగా ఇండియన్ ఎక్స్ ప్రెస్ పరిశోధనాత్మక కథనంలో పేర్కొన్న విధంగా జ్ఞానేష్.. తోటి కమిషనర్ల కంటే ప్రత్యేకంగా భావిస్తూ, ఏకపక్షంగా తీసుకున్న కోర్టు ధిక్కార నిర్ణయాలపై సమీక్ష అవసరమని బ్రజేష్ సింగ్ తెలిపారు.ఓటర్ల తొలగింపును 'అనిధికారికమైనది, చట్టవిరుద్ధమైనది' అని కమిషనర్ సంధు లిఖితపూర్వకంగా పేర్కొనడం ఎన్నికల సంఘం అంతర్గత విభేదాలను బట్టబయలు చేసింది మామూలుగా లేదు! ఓటర్ల జాబితా ప్రక్రియ పరిమాణం ఈ చర్చను మరింత తీవ్రతరం చేసింది. ాఎఖీ మూడో దశలో 17 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలలో 6.15 కోట్ల మంది ఓటర్లు ముసాయిదా జాబితాల నుంచి మాయమయ్యారు. వీరిలో 4.52 కోట్ల మంది గైర్హాజరైనట్లు, 1.11 కోట్ల మంది మరణించినట్లు, 49.58 లక్షల మందికి రెండు చోట్ల ఓట్లు ఉన్నట్లు వర్గీకరించారు. దీనివల్ల ఆయా ప్రాంతాల్లో ఓటర్ల సంఖ్య 36.08 కోట్ల నుంచి 29.93 కోట్లకు పడిపోయింది. 2024 లోక్‌సభ ఎన్నికల జాబితాతో పోలిస్తే ఇది నికరంగా 15.7 శాతం(దాదాపు 5.57 కోట్లు) తగ్గుదలను సూచిస్తోంది. అయితే తొలగించబడిన ప్రతి ఒక్కరూ అనర్హులు కాదని, అభ్యంతరాలు తెలిపి పేర్లను పునరుద్ధరించుకోవడానికి ఈసీ అవకాశం ఇచ్చినప్పటికీ.. పెద్ద ఎత్తున గైర్హాజరుగా వర్గీకరించబడటం అనుమానాలకు తావిస్తోంది. ఈ వివాదం ఇప్పుడు కేవలం ఎన్నికల సంఘం, రాజకీయ పార్టీల మధ్యనే కాకుండా, ఓటర్ల మధ్య కూడా కొనసాగుతోంది. వన్‌ఇండియా నిర్వహించిన ఓ అభిప్రాయ సేకరణలో ాఎఖీ ప్రక్రియపై స్థానికులు తీవ్ర భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో తమ పేర్లు లేకపోవడంతో ఎన్నికల సంఘంపై నమ్మకం కోల్పోయామని కొందరు చెప్పగా.. మరికొందరు ఎన్నికల సంఘంపై తమ విశ్వాసం కొనసాగుతోందని, నకిలీ, వేరే చోటికి మారిన లేదా ఇతరత్రా అనర్హమైన పేర్లను తొలగించడానికి ఈ సవరణ అవసరమని తాము నమ్ముతున్నామని తెలిపారు. ఆటోడ్రైవర్ రాజన్న మాట్లాడుతూ.. పాత జాబితాలో ఉండి ప్రతిసారీ ఓటు హక్కును వినియోగించుకుంటున్న తమ కుటుంబంలోని నలుగురు పేర్లు కొత్త జాబితాలో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. ఆధార్ పత్రాలు, ఫోటోలతో ఆఫీసుల చుట్టూ తిరిగినా ప్రయోజనం లేకపోయిందని.. రెక్కాడితే గానీ డొక్కాడని తమలాంటి వారికి ఈ ప్రక్రియ నరకంగా మారిందని వాపోయారు. అలాగే క్యాబ్ డ్రైవర్ నవీర్, మరో వ్యక్తి శంకర్‌లు మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా ఈ ప్రాంతంలోనే నివసిస్తున్నా తమ ఓటు హక్కు రద్దవ్వడంతో ఎన్నికల వ్యవస్థపైనే నమ్మకం పోయిందని ఆందోళన చెందారు అయితే ఈ ాఎఖీ ప్రక్రియను సమర్థించే వారు కూడా లేకపోలేదు. నకిలీ ఓట్లను, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి పేర్లను తొలగించడానికి ఇటువంటి సవరణలు అవసరమేనని బీజాపూర్?కు చెందిన శివానంద్ అభిప్రాయపడ్డారు. ప్రియ అనే యువతి మాట్లాడుతూ.. ఈ సవరణ అవసరమే అయినప్పటికీ సరైన పద్ధతిలో జరగాలని, బతికి ఉన్న తమ అమ్మమ్మ పేరును తొలగించి చనిపోయిన వారి పేర్లను జాబితాలో కొనసాగించడం నిర్వహణ లోపానికి నిదర్శనమని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ.. లక్షలాది మంది ఓటు హక్కు కోల్పోవడం రాబోయే ఎన్నికల ఫలితాలపై తీవ్ర ప్రభావం చూపుతుందని.. నిష్పక్షమైన ఓటింగ్ ప్రక్రియ కోసం ఎన్నికల సంఘం వెంటనే పారదర్శక చర్యలు చేపట్టాలని ఓటర్లు కోరుతున్నారు.చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీనామా చేయాలని కాక్రోచ్ జనతా పార్టీ దీప్కే డెడ్ లైన్ పెట్టారు. దేశంలో అత్యున్నత విద్యాసంస్థ అయిన ఐఐటీలో మరో విద్యార్థి నిండు ప్రాణం బలైపోయి, విద్యార్థి లోకం నిరసన వ్యక్తం చేస్తోంది. అయితే ఆ విద్యార్థుల ఉద్యమాన్ని అసలు పట్టించుకోని ఈ జెన్ జీ దీప్కే రాజకీయ వివాదంలోకి మాత్రం పరుగెత్తుకు వచ్చేస్తున్నారు. విద్యాసంస్థల్లో ఒత్తిడి, యువత ఆత్మహత్యలపై దేశవ్యాప్తంగా చర్చ జరగాలని, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని మేధావులు, విద్యార్థి సంఘాలు గళమెత్తుతుంటే.. కాక్రోచ్ జనతా పార్టీ మాత్రం చీఫ్ ఎలక్షన్ కమిషనర్ పై ఆరోపణలు చేస్తున్నారు.కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అది దేశద్రోహి అని.. జ్ఞానేష్ కుమార్ భారత ప్రజాస్వామ్యానికే పెనుముప్పుగా మారారు అంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న వాదనను వినిపిస్తూ మీడియా ముందుకు వచ్చారు. వేచ్ఛాయుత, నిష్పక్షపాత ఎన్నికల ప్రక్రియను కాపాడాలంటే ఆయన వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని, రాబోయే 48 గంటల్లోగా తప్పుకోకపోతే దేశవ్యాప్తంగా భారీ ఎత్తున నిరసనలకు దిగుతామని దీప్కే అల్టిమేటం జారీ చేశారు అయితే ఇప్పుడు మళ్లీ.. ఓ కేంద్ర మంత్రిని రాజీనామా చేయించినట్లుగా సీఈసీని రాజీనామా చేయిస్తారా లేదా అన్నది వేచి చూడాలి.

# మాజీ ప్రధాని డాక్టర్. మన్మోహన్ సింగ్ విగ్రహావిష్కరణ ఏర్పాట్లు పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్







హైదరాబాద్ భారత మాజీ ప్రధానమంత్రి, ప్రముఖ ఆర్థికవేత్త డాక్టర్. మన్మోహన్ సింగ్ గారి కాంస్య విగ్రహాన్ని నేడు ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఐటీ కారిడార్‌లో విప్రో సర్కిల్ వద్ద ఆవిష్కరించనున్న నేపథ్యంలో విగ్రహ ఏర్పాటు పనులను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు.ఈ సందర్భంగా మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ సేవలు మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేసుకున్నారు.డాక్టర్ మన్మోహన్ సింగ్ భారతదేశ ఆర్థిక ప్రగతికి దిశానిర్దేశం చేసిన మహోన్నత ఆర్థికవేత్త, మాజీ ప్రధానమంత్రి అని అన్నారు. 1991లో ఆర్థిక మంత్రిగా ఆయన చేపట్టిన ఆర్థిక సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కీలకమైన మార్పులకు దోహదపడ్డాయని పేర్కొన్నారు. 2004 నుంచి 2014 వరకు ప్రధానమంత్రిగా దేశ అభివృద్ధి, ప్రజా సంక్షేమం, ఆర్థిక స్థిరత్వం కోసం ఆయన అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.ప్రజలకు హక్కులు, అవకాశాలను విస్తరించే దిశగా ఆయన ప్రధానమంత్రిగా ఉన్న కాలంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, సమాచార హక్కు చట్టం, విద్యా హక్కు చట్టం వంటి కీలక చట్టాలు, కార్యక్రమాలు అమలులోకి వచ్చాయని మంత్రి తెలిపారు. దేశ నిర్మాణంలో డాక్టర్. మన్మోహన్ సింగ్ సేవలు చిరస్థాయిగా నిలిచిపోతాయని అన్నారు.మన్మోహన్ సింగ్ మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం నా అదృష్టండాక్టర్. మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్న సమయంలో పార్లమెంట్ సభ్యుడిగా ఆయన మార్గదర్శకత్వంలో పనిచేసే అవకాశం తన ప్రజా జీవితంలో ఎంతో గర్వకారణమైన విషయమని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.


# యూపీ తయారీ బ్రహ్మోస్ క్షిపణులతో పాకిస్థాన్‌కు కంటి మీద కునుకు లేదు: అమిత్ షా

**అమేథీ ఏకే-203 రైఫిళ్లు నక్సలైట్లను వణికిస్తున్నాయన్న అమిత్ షా**

**నేరాల అడ్డా నుంచి రక్షణ ఉత్పత్తుల కేంద్రంగా మారిన యూపీ**

**భారత్ రక్షణ ఉత్పత్తుల విలువ రూ.లక్ష కోట్లు దాటింది**

**దాదాపు 80 దేశాలకు రక్షణ పరికరాలు ఎగుమతి చేస్తున్న భారత్**



ఉత్తరప్రదేశ్‌లో తయారవుతున్న బ్రహ్మోస్ క్షిపణులు పాకిస్థాన్‌కు నిద్రలేని రాత్రులను మిగులుస్తున్నాయని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యానించారు. దేశ రక్షణ ఉత్పత్తుల తయారీలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కీలక కేంద్రంగా ఎదుగుతోందని ఆయన పేర్కొన్నారు. గ్రేటర్ నోయిడాలో శుక్రవారం జరిగిన 'ఉత్తరప్రదేశ్ అంతర్జాతీయ వాణిజ్య ప్రదర్శన' (యూపీఐటీఎస్)ను ప్రారంభించిన అనంతరం ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

యూపీ డిఫెన్స్ ఇండస్ట్రియల్ కారిడార్‌లో భాగంగా లక్నోలో తయారవుతున్న బ్రహ్మోస్ క్షిపణుల గురించి అమిత్ షా ప్రత్యేకంగా ప్రస్తావించారు. పహల్గామ్ ఉగ్రదాడికి ప్రతీకారంగా చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్'ను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. అదేవిధంగా, అమేథీలో తయారవుతున్న ఏకే-203 అసాల్ట్ రైఫిళ్లు నక్సలైట్లు, ఉగ్రవాదులకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని ఆయన స్పష్టం చేశారు.

కేంద్రం, రాష్ట్రంలోని డబుల్ ఇంజిన్ ప్రభుత్వాల సమన్వయంతో, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నాయకత్వంలో ఉత్తరప్రదేశ్ రూపురేఖలు పూర్తిగా మారిపోయాయని అమిత్ షా ప్రశంసించారు. ఒకప్పుడు నేరాలు, వలసలకు నిలయంగా ఉన్న రాష్ట్రం, నేడు రక్షణ సామాగ్రి, వాహన శ్రేణి, వైద్య పరికరాల తయారీకి గమ్యస్థానంగా మారిందని కొనియాడారు. మెరుగైన శాంతిభద్రతల వల్లే రాష్ట్రానికి భారీగా పెట్టుబడులు వస్తున్నాయని, 'ఒక జిల్లా-ఒక ఉత్పత్తి' పథకం అద్భుతమైన ఫలితాలను ఇస్తోందని వివరించారు.

ప్రధాని మోదీ నాయకత్వంలో 12 ఏళ్ల క్రితం ప్రారంభించిన 'మేక్ ఇన్ ఇండియా' కార్యక్రమం నేడు సత్ఫలితాలను ఇస్తోందని షా తెలిపారు. ప్రస్తుతం భారత్ రక్షణ ఉత్పత్తుల విలువ రూ. 1 లక్ష కోట్లు దాటిందని, దాదాపు 80 దేశాలకు రక్షణ పరికరాలను ఎగుమతి చేస్తోందని, ఇందులో యూపీ పాత్ర కీలకమని అన్నారు. లక్నోలోని బ్రహ్మోస్ ఇంటిగ్రేషన్ ఫెసిలిటీని 2025 మే నెలలో ప్రారంభించగా, తొలి బ్యాచ్ క్షిపణులను 2025 అక్టోబర్ లో విడుదల చేశారని ఆయన పేర్కొన్నారు.

# సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌ను ఉరి తీయాలి.. ఎంపీ పప్పు యాదవ్ సంచలన వ్యాఖ్యలు

**జ్ఞానేశ్‌పై అభిశంసన చేపట్టాలన్న పప్పు యాదవ్**

**ఆయన రాజీనామా చేసే వరకు ఎన్నికలు బహిష్కరించాలని ప్రతిపక్షాలకు పిలుపు**

**బీహార్, అసోం, బెంగాల్ ఎన్నికలు రద్దు చేయాలని వ్యాఖ్య**

**జ్ఞానేశ్‌కు మోదీ, షా, ఆర్ఎస్ఎస్ మద్దతు ఉందని ఆరోపణ**




ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌పై బీహార్ లోని పూర్ణియా ఎంపీ పప్పు యాదవ్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ (సర్) విషయంలో ఆయనపై తీవ్ర ఆరోపణలు చేశారు. జ్ఞానేశ్ కుమార్‌కు ఉరిశిక్ష విధించాలని వ్యాఖ్యానించారు.

పేదలు, దళితులు, బలహీన వర్గాల ఓటు హక్కులను హరిస్తున్నారని పప్పు యాదవ్ ఆరోపించారు. జ్ఞానేశ్ కుమార్ రాజ్యాంగాన్ని ఉక్కిరిబిక్కిరి చేశారని, ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారని విమర్శించారు. ఆయనపై అభిశంసన ప్రక్రియ ప్రారంభించాలని డిమాండ్ చేశారు.

జ్ఞానేశ్ కుమార్‌కు ఆర్ఎస్ఎస్, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, ప్రధాని మోదీ మద్దతు ఉందని పప్పు యాదవ్ ఆరోపించారు. జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేసే వరకు ప్రతిపక్షాలు ఏకమై అన్ని ఎన్నికలను బహిష్కరించాలని పిలుపునిచ్చారు. బీహార్, అసోం, పశ్చిమ బెంగాల్‌లో జరగాల్సిన ఎన్నికలను రద్దు చేయాలని కోరారు.

'సర్' ప్రక్రియపై ఎన్నికల సంఘంలోనే భిన్నాభిప్రాయాలు ఉన్నట్లు ఓ ప్రముఖ ఆంగ్ల పత్రికలో కథనం ప్రచురితమైన నేపథ్యంలో పప్పు యాదవ్ ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల కమిషనర్లు సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి కొన్ని నిర్ణయాలు, ప్రక్రియలపై అంతర్గతంగా అభ్యంతరాలు వ్యక్తం చేసినట్లు ఆ కథనం పేర్కొంది.

దేశంలో 13 కోట్ల మంది ప్రజలకు అన్యాయం జరిగిందని పప్పు యాదవ్ ఆరోపించారు. జ్ఞానేశ్ కుమార్‌పై ప్రతిపక్షాలన్నీ ఒకే వేదికపైకి వచ్చి పోరాడాలని పిలుపునిచ్చారు. ఆయనపై దేశద్రోహం కేసుతో పాటు మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశారు.

ఇదే సమయంలో వికాస్‌శీల్ ఇన్సాన్ పార్టీ అధినేత ముకేశ్ సహానీ కూడా జ్ఞానేశ్ కుమార్‌పై వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. హత్య చేసి తప్పించుకునే అవకాశమే ఉంటే.. జ్ఞానేశ్ కుమార్‌ను కాల్చిపారేసేవాడినని వ్యాఖ్యానించారు.

## వీఆర్‌ఏల సమస్యల పరిష్కరించాలని అర్ధనగ్న ప్రదర్శన.

రుద్రవరం. మండల కేంద్రమైన రుద్రవరం లోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో చేపట్టిన వీఆర్‌ఏల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ అర్ధ నగ్న ప్రదర్శన నిర్వహించారు. శుక్రవారం 10వ రోజు తహశీల్దార్ కార్యాలయం దగ్గర సహాయ నిరాకరణ ఉద్యమ దీక్షలో పాల్గొన్న వీఆర్‌ఏల సంఘం అధ్యక్షుడు హుస్సేన్ భాష మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ వీఆర్‌ఏ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో తమ సమస్యలను పరిష్కరించుకునేందుకు దీక్ష నిర్వహించడం జరుగుతోందన్నారు. సమ్మె దీక్ష చేపట్టి 10 రోజులు అవుతున్న ప్రభుత్వ నుండి ఎటువంటి పరిష్కారం కనిపించడం లేదన్నారు.

## పోరుమామిళ్లలో అంగన్‌వాడీ టీచర్లకు ఘన సన్మానం

### - ఘనంగా అంగన్వాడీ ఉత్సవం



బద్వేలు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని బద్వేలు నియోజకవర్గం పోరుమామిళ్ల మండలం రామాయపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో శుక్రవారం అంగన్‌వాడీ ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. సీడీపీఓ లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు నాగేంద్ర ఆధ్వర్యంలో అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్లను ఘనంగా సన్మానించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషణ, ఎదుగుదలతో పాటు విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ టీచర్లు అందిస్తున్న సేవలు ఎంతో కీలకమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పోషకాహారం అందించడం, చిన్నారుల ఎదుగుదలను పర్యవేక్షించడం, విద్యకు పునాది వేయడం వంటి కార్యక్రమాలు సమర్థవంతంగా అమలవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మన సుబ్బరాయుడు హాజరయ్యారు. కార్యక్రమంలో బద్వేల్ ఒ౮అ చైర్‌పర్సన్ నారిశెట్టి సుప్రజ, జిల్లా అధికార ప్రతినిధి నారోజు రమణ చారి, బద్వేల్ టౌన్ అధ్యక్షుడు దరిశెట్టి వెంకటసుబ్బయ్య రాయల్, అంగన్‌వాడీ సమన్వయకర్త మనోహర్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు చెన్నయ్య, బ్రహ్మయ్య, తమ్మిశెట్టి రమణ, కార్యదర్శి మోహన్ రెడ్డి, జనసేన నాయకుడు రమణయ్య, నాగిరి, ఇమ్రాన్ షేక్, ఓబీసీ మోర్చా నాయకుడు శ్రీను, యువ నాయకుడు భరత్, మహిళా నాయకురాలు ధనలక్ష్మి, వెంకటేష్, రామాయణపు సురేష్, జిల్లా కార్యవర్గ సభ్యుడు రవీంద్ర తదితరులు పాల్గొన్నారు. సూపర్ వైసర్ లు మాధవి, చంద్రకళ, హరిప్రియ, రత్నకుమారి తదితరులు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. అంగన్‌వాడీ సిబ్బంది సేవలను గుర్తించి సన్మానించడం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## తుగ్గలి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించాలి

### మహాధర్నా కార్యక్రమంలో పాల్గొన్న సీపీఐ,సిపిఎం, వైఎస్సార్సీపీ నాయకులు. మహాధర్నా ప్రభావంతో కిలోమీటర్ మేర నిలిచిపోయిన వాహనాలు.



తుగ్గలి: : కరువు పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని తుగ్గలి మండలాన్ని తక్షణమే కరువు మండలంగా ప్రకటించి,రైతులను ఆదుకోవాలని సిపిఐ,సిపిఎం, వైఎస్ఆర్సిపి నాయకులు వివిధ గ్రామాల రైతుల ఆధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమాన్ని శు క్రవారం రోజున నిర్వహించారు. మంత్రాలయం ? బెంగళూరు ప్రధాన రహదారిపై ర్యాలీతో వెళ్లి ఎంపీడీవో కార్యాలయ కూడలి వద్ద రోడ్డును దిగ్బంధం చేసి పెద్ద ఎత్తున మహాధర్నా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తుగ్గలి మండలంలో ఈ ఏడాది వర్షాలు సక్రమంగా కురవకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. వర్షాభావం కారణంగా సాగు చేసిన పంటలు ఎండిపోతుండటంతో రైతులు పెట్టుబడులు సైతం కోల్పోయే పరిస్థితి ఏర్పడిందన్నారు. వేరుశనగ, కంది,సజ్జ తదితర పంటలు సాగు చేసిన రైతులు వర్షాల కోసం ఎదురు చూస్తూ తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు. మండలంలోని అనేక గ్రామాల్లో తాగునీటి సమస్య కూడా తీవ్రమవుతోందని,పశువులకు మేత, నీటి కొరత ఏర్పడుతోందని నాయకులు పేర్కొన్నారు. కరువు పరిస్థితులపై ప్రభుత్వం తక్షణమే ప్రత్యేక దృష్టి సారించి రైతులు, వ్యవసాయ కూలీలు,పశుపోషకులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మండలంలోని ప్రతి గ్రామంలో కరువు పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, వాస్తవ పరిస్థితుల ఆధారంగా తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. తుగ్గలి మండలాన్ని కరువు మండలంగా ప్రకటించడంతో పాటు రైతులకు పంట నష్టపరిహారం అందించాలని,పంటల బీమా పరిహారం,ఇన్‌పుట్ సబ్సిడీ అందించాలని వారు డిమాండ్ చేశారు. పంటలు సాగు చేయలేని పరిస్థితుల్లో ఉన్న రైతులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలని, వ్యవసాయ కూలీలకు ఉపాధి హామీ పనులను విస్తృతంగా చేపట్టాలని కోరారు. మహాధర్నా సందర్భంగా నాయకులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ తమ డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని కోరారు. రైతుల ఇబ్బందులను అధికారులు,ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా మండలంలోని క్షేత్రస్థాయి పరిస్థితులను పరిశీలించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ మహాధర్నా ప్రభావంతో రోడ్డుకు ఇరువైపులా కిలోమీటర్కు పైగా వాహనాలు నిలిచిపోయాయి. వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. పోలీసులు జోక్యం చేసుకొని ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నబి రసూల్, సుల్తాన్,వైఎస్సార్‌సీపీ నాయకులు జిట్టా నాగేష్,గోపాల్ రెడ్డి,మోహన్ రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి,శభాష్ పురం హనుమంతు,ఎర్ర నాగప్ప,రఘు, సిపిఎం నాయకులు,రైతు సంఘం నాయకులు,కార్యకర్తలు,రైతులు, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు

## పోషణే లక్ష్యంగా... సేవే సంకల్పంగా..

### మండల వ్యాప్తంగా అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమాలు

### అంగన్వాడి కేంద్రాలలో సేవ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహణ.

తుగ్గలి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గౌరవ డైరెక్టర్,జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని అంగన్వాడీ కేంద్రాలలో సేవా సంకల్ప అభియాన్ కింద అంగన్వాడీ ఉత్సవ్ కార్యక్రమాలను అంగన్వాడి కార్యకర్తలు నిర్వహిస్తున్నారు. శుక్రవారం రోజున మండల కేంద్రమైన తుగ్గలిలోని అంగన్వాడీ కేంద్రం 2 నందు గర్భవతులు,బాలింతలు, హక్కుదారులకు పోషణ ఆరోగ్యం ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సూపర్వైజర్ శకుంతల హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంగన్వాడి ఉత్సవ్ కార్యక్రమంలో భాగంగా బాలింతలు,గర్భవతులు తీసుకోవలసిన పోషకాహారాల గురించి,వారి కొరకు అంగన్వాడి కేంద్రాలు అందిస్తున్న పోషక పదార్థాల గురించి వివరించారు. అదేవిధంగా కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆమె తెలియజేశారు. అదేవిధంగా మోడీ 25 సంవత్సరాల పాలన పూర్తయిన సందర్భంగా బిజెపి పార్టీ ఆదేశాల మేరకు బిజెపి మండల అధ్యక్షుడు లక్ష్మన్న,ఓబీసీ జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ రాంపల్లి రంగయ్య లు అంగన్వాడి కేంద్రంలో నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం అంగన్వాడి కేంద్రాలకు అందిస్తున్న పథకాల గురించి వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు జ్యోతి, రంజాని,జయలక్ష్మి,కాంతమ్మ, మహిళా పోలీస్ లక్ష్మి,ఏఎన్ఎం పద్మావతి,అంగన్వాడి ఆయా భాగ్యమ్మ,ఆశా వర్కర్లు షకీనా, నాగమణి,ఆనందమ్మ,ఎస్తేరమ్మ, గర్భవతులు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

## సఖి కేంద్రం సేవలు మరింత సమర్థవంతంగా అందించాలి

### జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్





కరీంనగర్ మహిళలకు రక్షణ, న్యాయ సహాయం, కౌన్సెలింగ్‌తో పాటు అవసరమైన సేవలను అందిస్తున్న సఖి వన్‌స్టాప్ సెంటర్ సేవలను మరింత సమర్థవంతంగా అందించాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ సూచించారు. శుక్రవారం ప్యానల్ అడ్వకేట్లతో కలిసి కరీంనగర్ సఖి వన్‌స్టాప్ సెంటర్‌ను సందర్శించిన ఆయన, కేంద్రంలో నమోదవుతున్న కేసులు, బాధితులకు అందుతున్న న్యాయ సహాయం, కౌన్సెలింగ్, వైద్య సహాయం, తాత్కాలిక ఆశ్రయం తదితర సేవలను అడిగి తెలుసుకున్నారు. రిజిస్టర్లు, కేసు ఫైళ్లు, రికార్డులను పరిశీలించి, కేసుల పురోగతిపై సమీక్షించారు. షెల్టర్ రూమ్, కౌన్సెలింగ్ గదులు, పరిసరాలను పరిశీలించి పరిశుభ్రతతో పాటు బాధితులకు సురక్షితమైన, గౌరవప్రదమైన వాతావరణం కల్పించాలని సూచించారు. ప్రొటెక్షన్ ఆఫీసర్, సఖి కేంద్రం ద్వారా దాఖలయ్యే గృహహింస కేసులను క్రమం తప్పకుండా సమీక్షిస్తూ బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని, సంబంధిత శాఖలు, లీగల్ కౌన్సిల్, సఖి సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. బాధితుల గోప్యతను కాపాడుతూ వారి హక్కులు, అందుబాటులో ఉన్న న్యాయ పరిహారాలపై అవగాహన కల్పించాలని సూచించారు. న్యాయ సహాయం అవసరమైన బాధితులు జిల్లా న్యాయ సేవాధికార సంస్థను సంప్రదించవచ్చని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మహేష్ తణుకు, ప్యానల్ అడ్వకేట్లు ఏ. కిరణ్ కుమార్, పెరుక రంగయ్య, సి.హెచ్. చంద్రప్రకాష్ రెడ్డి, సఖి సెంటర్ అడ్మినిస్ట్రేటర్ దామెర లక్ష్మి, లీగల్ కౌన్సిలర్ ఎన్. సంధ్యారాణి, సోషల్ కౌన్సిలర్ రేణుక, కేస్ వర్కర్ పద్మ, సిబ్బంది పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వివాదంలో వ్యక్తి కిడ్నాప్..

### హత్యకు బెదిరింపు



**జహీరాబాద్ టౌన్, సెప్టెంబరు 25 ప్రజాబలం ప్రతినిధి:** రియల్ ఎస్టేట్ లావాదేవీలకు సంబంధించిన వివాదంలో ఓ వ్యక్తిని అడ్డగించి, ఇంటికి తీసుకెళ్లి బంధించి హత్య చేస్తామని బెదిరించిన కేసులో రౌడీషీటర్‌ను జహీరాబాద్ టౌన్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసుల వివరాల ప్రకారం.. జహీరాబాద్ మోమిన్ మొహల్లాకు చెందిన సయ్యద్ అబిద్ హుస్సేన్ అలియాస్ అబెద్ హుస్సేన్ అలియాస్ అలీభాయ్ (55)పై హైదరాబాద్, జహీరాబాద్‌లో గతంలో సుమారు తొమ్మిది క్రిమినల్ కేసులు నమోదయ్యాయి. ఆదర్శనగర్ కాలనీకి చెందిన ఉప్పరి నర్సింహం, అబిద్ హుస్సేన్ గత మూడేళ్లుగా కలిసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు. ఈ క్రమంలో డబ్బుల విషయమై ఇద్దరి మధ్య ఇటీవల వివాదం ఏర్పడింది. సెప్టెంబరు 9న మధ్యాహ్నం ఫరీదుద్దీన్ ఫ్లైఓవర్ వద్ద నర్సింహంను అబిద్ హుస్సేన్, అతని తమ్ముడు సయ్యద్ జఫర్ అలియాస్ పప్పుతో పాటు మరో ముగ్గురు అడ్డగించి కొట్టినట్లు పోలీసులు తెలిపారు. అనంతరం అతడిని అబిద్ హుస్సేన్ ఇంటికి తీసుకెళ్లి బంధించి, గొంతుపై కత్తి పెట్టి హత్య చేస్తామని బెదిరించినట్లు పేర్కొన్నారు. కత్తి వెనుక భాగంతో ముఖంపై దాడి చేయడంతో నర్సింహంకు రక్తగాయమైనట్లు తెలిపారు. డబ్బులు ఇవ్వకపోతే తనను, కుటుంబ సభ్యులను చంపుతామని బెదిరించినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. బాధితుడి ఫిర్యాదు మేరకు జహీరాబాద్ టౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. టౌన్ ఎస్‌హెచ్‌ఓ ఎన్.లవకుమార్ ఆధ్వర్యంలో పోలీసులు దర్యాప్తు చేపట్టి అబిద్ హుస్సేన్‌ను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. కేసు దర్యాప్తులో ఎస్ఐపీ–III కే.సంగమేశ్వర్, హెడ్‌కానిస్టేబుల్ నర్సింహులు, కానిస్టేబుళ్లు ఖదీర్‌పాషా, హరి నేత్ర పాల్గొన్నారు.

## శేరిలింగంపల్లిలో ఘనంగా గణేష్ నిమజ్జనోత్సవాలు

రంగారెడ్డి శేరిలింగంపల్లి గణేష్ నిమజ్జనోత్సవాలు ఘనంగా కొనసాగాయి. శేరిలింగంపల్లి నియోజకవర్గంలోనూ గణనాథుల నిమజ్జనానికి భక్తులు భారీగా తరలించారు. లింగంపల్లి, చందానగర్, తారానగర్, మియాపూర్, ప్రాంతాల నుంచి గణేష్ విగ్రహాలను నిమజ్జనానికి తరలించారు. డప్పు చప్పుళ్లు, నృత్యాలతో యువత, భక్తులు ఉత్సాహంగా గణపయ్యకు వీడ్కోలు పలికారు. వినాయక విగ్రహాల ఊరేగింపుతో ప్రధాన రహదారులు సందడిగా మారాయి. భక్తుల భక్తిశ్రద్ధలతో చిన్న పెద్ద తేడా లేకుండా డాన్సలు చేస్తూ డి జె పాటల మార్మోగుతున్నాయి. నిమజ్జనం సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ట్రాఫిక్కు అంతరాయం కలగకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. గణపతి బప్పా మోరియా? వచ్చే ఏడాది త్వరగా రా" అంటూ భక్తులు గణనాథుడికి ఘనంగా వీడ్కోలు పలికారు. .

## పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ఆల్బెండజోల్ దోహదం చేస్తాయి..

### డాక్టర్ నాగశ్రీజా రెడ్డి.

రుద్రవరం. చిన్న పిల్లలు మరియు కిషోర బాలల కడుపులో చేరిన నులిపురుగుల వలన పిల్లలలో తీవ్రరక్తహీనత పోషకాహార లోపాలు ఏర్పడి వారి శారీరక మానసిక ఎదుగుదల కుంటుపడుతుందని పిల్లల ఆరోగ్య పరిరక్షణకు ఆల్బెండజోల్ మాత్రలు దోహదం చేస్తాయని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ నాగశ్రీజారెడ్డి , డాక్టర్,ధరణి కుమార్ అన్నారు. శుక్రవారం ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల లోపు పిల్లలు కిశోర బాలలు తరుచు కడుపులో నులిపురుగుల వలన బాధపడుతుంటారని దీని నివారణ కొరకు ప్రతి 6 నెలలకు ఒక సారి ఆల్బెండజోల్ 400 మి.గ్రా మాత్ర వేసుకోవలసి ఉంటుందని అన్నారు. నులిపురుగుల భారిన పడకుండా ఉండాలంటే పిల్లలు పరిసరాలు మరియు వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ చేతి గోళ్లు చిన్నవిగా కట్ చేసుకోవాలని, ఆహారం తీసుకోవడానికి ముందు మరియు మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత శుభ్రంగా చేతులు సబ్బుతో కడుక్కోవాలని, బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయారాదన్నారు. బయట తిరిగేటప్పుడు కాళ్లకు చెప్పులు ధరించాలన్నారు. కూరగాయలు పళ్ళను శుభ్రమైన నీటితో కడిగి ఉపయోగించాలన్నారు. అలాగే ఆలమూరు ప్రాథమికఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని గ్రామాలలో ఉన్న పాఠశాలలు అంగన్వాడీ కేంద్రాలులోని 1775 మంది పిల్లలకుగాను 1690 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్ వైజర్స్ రసూల్,మల్లేశ్వరి, హెల్త్ ఎడ్యుకేటర్ రత్నాలు, ఆరోగ్య సిబ్బంది, ఉపాధ్యాయులు, అంగన్వాడీ వర్కర్లు, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ లో కొత్త ఆందోళన

విశాఖపట్టణం, సెప్టెంబర్ 25, ఓటమి ఇచ్చిన గాయం కంటే, రానున్న రోజుల్లో చుట్టుముట్టబోయే చట్టపరమైన ఉచ్చులే వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌ ఒడ్డిలో ఆందోళనను రేకెత్తిస్తున్నట్లు కనిపిస్తోంది. ఇటీవల ఆయన అడుగులు, ప్రసంగాలు, ఆకస్మిక కార్యాచరణలను నిశితంగా పరిశీలిస్తే ఆ అంతర్గత కంగారు స్పష్టంగా బయటపడుతోంది. నిరుద్యోగులను రెచ్చగొట్టేందుకు డీఎస్సీ క్రీడా కోటాపై ఆధారాల్లేని ఆరోపణలు గుప్పించడం, ఏ చిన్న అవకాశాన్ని వదలకుండా హుటాహుటిన రాజ్ భవన్‌కు పరుగులెత్తి గవర్నర్‌కు వినతిపత్రాలు సమర్పించడం వంటివి ఆయన కంగారును చూపిస్తున్నాయి. ఏపీలో గత ఐదేళ్ల పాలనలో సాగిన భారీ లిక్కర్ సిండికేట్ వ్యవహారంపై కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ శరవేగంగా పావులు కదుపుతోంది. ఢిల్లీ మద్యం కుంభకోణాన్ని మించిన రీతిలో సాగిన నగదు లావాదేవీలు, డిస్టిలరీల బెదిరింపులు, ప్రత్యేక బ్రాండ్ల ముసుగులో జరిగిన దోపిడీకి సంబంధించిన మనీ ట్రయల్స్ చిక్కుముడులను దర్యాప్తు సంస్థలు పక్కా ఆధారాలతో ఛేదించినట్లు ఢిల్లీ వర్గాల సమాచారం. దర్యాప్తు పరిధి విస్తరిస్తున్న కొద్దీ తాడేపల్లి కీలక చక్రాల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి. ఈ మొత్తం వ్యవహారంలో జగన్‌కు అత్యంత సన్నిహితుడిగా, తెరవెనుక ఆర్థిక లావాదేవీలను పర్యవేక్షించినట్లు ప్రచారంలో ఉన్న ఆయన సమీప బంధువు అనిల్ రెడ్డి పాత్రపై దర్యాప్తు సంస్థల నిఘా మరింత కఠినతరమైంది. లిక్కర్ స్కామ్‌లో ముడుపుల సేకరణ, వాటిని హవాలా మార్గాల్లోకి మళ్లించడం వెనుక కీలక సూత్రధారిగా భావిస్తున్న అనిల్ రెడ్డిని ఈడీ ఏ క్షణమైనా అదుపులోకి తీసుకునే అవకాశముందన్న గుసగుసలు తారాస్థాయికి చేరాయి. ఒకసారి సూత్రధారులు పట్టుబడితే దర్యాప్తు సెగ నేరుగా అధినేత ద్వారాలనే తాకుతుందని జగన్‌కు స్పష్టంగా అర్థమైపోయింది. అందుకే గతంలో ఎన్నడూ లేని విధంగా ఒకవైపు మీడియా సమావేశాల్లో దూకుడు ప్రదర్శిస్తూనే, మరోవైపు తీవ్ర నైతిక రక్షణలోకి వెళ్లే పరిస్థితి తలెత్తింది. ఇదే సమయంలో ఆయన బెంగళూరు ప్యాలెస్ కేంద్రంగా సాగుతున్న రహస్య మంతనాలు సరికొత్త రాజకీయ చర్చకు తెరలేపాయి. తన ప్రభుత్వ హయాంలో వైఎస్సార్‌సీపీ తరఫున రాజ్యసభకు పంపిన రిలయన్స్ గ్రూప్ కీలక ప్రతినిధి పరిమళ్ నత్వానీ ఇటీవల బెంగళూరులో ఓ వివాహ వేడుకకు హాజరైనప్పుడు.. జగన్ ఆయనను ప్రత్యేకంగా తన నివాసానికి ఆహ్వానించి ఏకాంత చర్చలు జరిపారు. కేంద్ర ప్రభుత్వ పెద్దలతో సత్సంబంధాలు, ఢిల్లీ రాజకీయాల్లో విస్తృత పలుకుబడి ఉన్న పరిమళ్ నత్వానీతో జగన్ ఏం మాట్లాడి ఉంటారనేది ఊహించడం పెద్ద కష్టమేమీ కాదు. కేసులు ముంచుకొస్తున్న వేళ ఢిల్లీ స్థాయిలో రాయబారాలు నడిపి రక్షణ పొందడానికే ఈ ఆకస్మిక లంచ్ డిప్లొమసీని ఉపయోగించుకున్నారు. ఒకవైపు కూటమి ప్రభుత్వం సూపర్ సిక్స్ అమలు, పోలవరం పనుల పునరుద్ధరణ, రాజధాని నిర్మాణాలతో ముందుకెళ్తుంటే.. మరోవైపు జగన్ మాత్రం పాత స్క్రిప్టులు వల్లెవేస్తూ, కల్పిత ఆరోపణలతో కాలం వెళ్లదీస్తున్నారు. పచ్చి అబద్ధాలతో ప్రజలను నమ్మించలేమని తెలిసినప్పటికీ, కేసుల నుంచి ప్రజా దృష్టిని మరల్చడానికి ఆయన చేస్తున్న ఈ ఆపసోపాలు సొంత కేడర్‌లోనే నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తున్నాయి. కేంద్ర దర్యాప్తు సంస్థల దూకుడు, అనిల్ రెడ్డి చుట్టూ బిగుస్తున్న ఉచ్చు, బెంగళూరు రహస్య భేటీలు.. ఇవన్నీ జగన్ రాజకీయ భవితవ్యం తీవ్ర సంక్షోభంలో పడిందనడానికి ప్రత్యక్ష నిదర్శనాలుగా నిలుస్తున్నాయివైసీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి విశాఖ నేతలను పిలిపించుకుని ప్రసంగించారు. ఎప్పుడూ చెప్పే మాటలే చెప్పారు. కూటమి ప్రభుత్వంపై అడ్డగోలు విమర్శలు గుప్పించడంతో పాటు.. ప్రస్తుతం జరుగుతున్న అభివృద్ధి పనులన్నింటినీ గతంలో తామే చేసేశామని, భోగాపురం ఎయిర్‌పోర్టు నుంచి అదానీ డేటా సెంటర్ దాకా అన్నీ తమ ఘనతేనంటూ ఆయన చెప్పుకున్నారు. విశాఖకు ఐటీ కంపెనీలను తరిమేసి, రుషికొండను బోడిగుండు చేసి విలాసవంతమైన ప్యాలెస్ నిర్మించుకున్న ఘన చరిత్రను ప్రజలు ఇంకా మరువకముందే.. తానేదో నగరాన్ని ఉద్ధరించేశానని జగన్ చెప్పుకోవడం విడ్డూరంగా మారింది. తన ఐదేళ్ల పాలనలో ఉత్తరాంధ్రకు రాజధాని ముసుగులో భూకబ్జాలు, గంజాయి దందాలు తప్ప చేసిందేమీ లేదు. అయినా మేం చేసిన అభివృద్ధి కళ్ల ముందే ఉందని చెప్పుకున్నారు. అన్నింటికంటే పరాకాష్ట ఏమిటంటే.. "మా హయాంలో పోలీసులను వాడుకోలేదు, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయలేదు" అంటూ జగన్ చెప్పుకోవడంఅయిదేళ్ల పాటు ప్రత్యర్థి పార్టీల నేతలపై అక్రమ కేసులు, సీఐడీ వేధింపులు, అర్ధరాత్రి అరెస్టులు, ప్రతిపక్ష గొంతు నొక్కేందుకు పోలీసు బలగాలను సొంత ప్రైవేటు సైన్యంగా మార్చుకున్న తీరు యావత్ దేశానికే తెలుసు. అలాంటి వ్యక్తి నేడు పోలీసులపై నిందలు వేస్తూ.. అధికారుల పేర్లను డిజిటల్ డైరీ లో రాసి పెట్టుకోవాలని, మూడేళ్ల తర్వాత తమ ప్రభుత్వం రాగానే సినిమా చూపిస్తామని కేడర్‌ను బహిరంగంగా రెచ్చగొట్టడం ఆయన హింసాత్మక రాజకీయ మనస్తత్వాన్ని తేటతెల్లం చేస్తోంది. వినేవాళ్లు, గుడ్డిగా నమ్మేవాళ్లు ఉంటే జగన్ రెడ్డి ఎలాంటి కట్టుకథలైనా చెబుతారనేందుకు ఆయన ప్రసంగమే సాక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా స్థానిక సంస్థల ఎన్నికలు సమీపిస్తుండటంతో కేడర్‌లో నైతిక స్థైర్యం నశించిందని గ్రహించిన జగన్.. లేని గెలుపును ఊహించుకుంటూ కార్యకర్తలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారు. కానీ వారేమీ వేరే గ్రహం నుంచి రాలేదు కదా.. జగన్ రెడ్డి పాలన చేసినప్పుడూ వారు ఉన్నారు. తెలియకుండా ఉంటుందా?

# విశాఖకు డబుల్ డెక్కర్ ట్రైన్

విశాఖపట్టణం, సెప్టెంబర్ 25, సాగర నగరం విశాఖపట్నం ప్రజా రవాణా వ్యవస్థలో సరికొత్త విప్లవానికి తెరలేచింది. విశాఖ ప్రజలు ఎప్పటినుంచో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ప్రతిష్టాత్మక విశాఖపట్నం డబుల్ డెక్కర్ మెట్రో రైల్ ప్రాజెక్ట్ కు కేంద్ర ప్రభుత్వం అధికారికంగా గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ కీలక పరిణామాన్ని ఆంధ్రప్రదేశ్ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి. నారాయణ స్వయంగా వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ ఆమోదం లభించడంతో ప్రాజెక్టు పట్టాలెక్కేందుకు మార్గం సుగమమైందని, త్వరలోనే క్షేత్రస్థాయిలో నిర్మాణ పనులను ప్రారంభించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. తీర నగరమైన విశాఖ వేగంగా విస్తరిస్తున్న నేపథ్యంలో భవిష్యత్ ట్రాఫిక్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఈ ప్రాజెక్టును అత్యాధునిక ఇంజనీరింగ్ ప్రమాణాలతో డిజైన్ చేశారు. ఒకే పిల్లర్‌పై దిగువన ఫ్లైఓవర్ రోడ్డు మార్గం, ఎగువన మెట్రో రైలు కారిడార్ వెళ్లేలా డబుల్ డెక్కర్ విధానాన్ని అమలు చేయనున్నారు. భూసేకరణ సమస్యలు, భారీ ఖర్చులను తగ్గించుకోవడంతో పాటు, ఇరుకైన కారిడార్లలో సాధారణ రోడ్డు రవాణా, ప్రజా రవాణా రెండింటికీ ఇది శాశ్వత పరిష్కారంగా నిలవనుంది. ఈ మెట్రో కారిడార్ ద్వారా నగరంలోని ప్రధాన వాణిజ్య ప్రాంతాలు, ఐటీ కారిడార్లు, విద్యా సంస్థలు, పోర్టు ప్రాంతం, ప్రతిపాదిత భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం అనుసంధానానికి విస్తృతమైన లబ్ధి చేకూరనుంది. రోడ్డు ట్రాఫిక్ తీవ్రతను గణనీయంగా తగ్గించడంతో పాటు, సామాన్యులు, ఉద్యోగులు తక్కువ సమయంలో సురక్షితంగా, కాలుష్య రహితంగా ప్రయాణించేందుకు ఈ ప్రాజెక్ట్ అత్యంత కీలకం కానుంది. విశాఖను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా, ఏపీ ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దాలన్న కూటమి ప్రభుత్వ సంకల్పానికి కేంద్రం ఆమోదం మరింత వేగాన్ని చేకూర్చింది. కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల ఉమ్మడి భాగస్వామ్యంతో శరవేగంగా నిధుల సమీకరణ పూర్తి చేసి, నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం కార్యాచరణ సిద్ధం చేస్తోంది. ఈ మెట్రో ప్రాజెక్ట్ పూర్తితో వైజాగ్ రూపురేఖలు అంతర్జాతీయ స్థాయి మెట్రోపాలిటన్ నగరాల సరసన నిలవడం ఖాయంగా కనిపిస్తోంది.

# నలుగురు జెన్‌జీలకు కోటంరెడ్డి టిక్కెట్లు

నెల్లూరు, సెప్టెంబర్ 25, ఆంధ్రప్రదేశ్‌లో త్వరలో జరగనున్న మున్సిపల్, స్థానిక సంస్థల ఎన్నికల్లో సరికొత్త నాయకత్వానికి బాటలు వేసే దిశగా అధికార కూటమి వ్యూహాత్మక అడుగులు వేస్తోంది. రాజకీయాల్లో పేరుకుపోయిన సంప్రదాయ మూస ధోరణిని బద్దలు కొడుతూ, డిజిటల్ యుగంలో పెరిగిన జెన్ జీ యువతను ప్రత్యక్ష ప్రజా జీవితంలోకి ఆహ్వానించాలన్న సరికొత్త కాన్సెప్ట్‌ను తెరపైకి తెస్తోంది. తలలు పండిన తర్వాతే ప్రత్యక్ష ఎన్నికల్లోకి రావాలన్న పాతకాలపు నిబంధనలను పక్కనపెట్టి, సమాజం పట్ల బాధ్యత, సామాజిక చైతన్యం, యువ రక్తంలో ఉన్న ఫైర్‌ను గుర్తించి వారిని కార్పొరేటర్లు, కౌన్సిలర్లుగా నిలబెట్టేందుకు క్షేత్రస్థాయిలో కసరత్తు ముమ్మరం చేసింది. ఈ విప్లవాత్మక మార్పునకు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి తీసుకున్న తాజా నిర్ణయం ఒక బలమైన నాందిగా నిలిచింది. తన నియోజకవర్గ పరిధిలోని నగరపాలక సంస్థ డివిజన్లలో నలుగురు యువ జెన్ జీ అభ్యర్థులకు టిక్కెట్లు కేటాయించడమే కాకుండా, వారి ఎన్నికల ఖర్చు మొత్తాన్ని తానే స్వయంగా భరిస్తానని ఆయన ప్రకటించడం రాజకీయ వర్గాల్లో సంచలనంగా మారింది. రాజకీయాలంటే కేవలం ధనబలం, కుల సమీకరణాలు, పాతతరం నేతలకే పరిమితం కాదనే స్పష్టమైన సందేశాన్ని ఇది ప్రజల్లోకి పంపింది. ఇదే మోడల్‌ను రాష్ట్రవ్యాప్తంగా ఉన్న కీలక నగరాలు, మేజర్ మున్సిపాలిటీల్లో అమలు చేసి, విద్యావంతులైన యువతను రాజకీయాల్లోకి లాగాలని కూటమి పెద్దలు భావిస్తున్నారు. ప్రస్తుత సమాజంలో ఓటరు నాడిని పరిశీలిస్తే.. సాంకేతికత, ఆధునిక ఆలోచనలు, వేగవంతమైన నిర్ణయాలు తీసుకునే నాయకత్వాన్నే నేటి తరం కోరుకుంటోంది. సోషల్ మీడియా ద్వారా ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తెచ్చే యువతీయువకులు పాలనా వ్యవస్థలో భాగస్వాములయితే స్థానిక సంస్థల పనితీరు సమూలంగా మారుతుందని కూటమి విశ్లేషిస్తోంది. ఈ సరికొత్త ప్రయోగం వెనుక ఉన్న అసలు రాజకీయ లక్ష్యం భవిష్యత్ నాయకత్వ నిర్మాణం . టీడీపీ, జనసేన శ్రేణుల్లో రాబోయే రెండు మూడు దశాబ్దాల రాజకీయాలను శాసించగల బలమైన ద్వితీయ, తృతీయ శ్రేణి నాయకత్వాన్ని ఈ మున్సిపల్ పోరు నుంచే తయారు చేయాలని చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లక్ష్యంగా పెట్టుకున్నారు. క్షేత్రస్థాయిలో వార్డు, డివిజన్ స్థాయి నుంచే ప్రజలతో మమేకమై పనిచేసే నాయకులను తీర్చిదిద్దడం వల్ల పార్టీల సంస్థాగత పునాదులు మరింత పటిష్టమవుతాయని వారు గట్టిగా విశ్వసిస్తున్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు కేవలం పార్టీల బలపరీక్షగానే కాకుండా.. సంప్రదాయ పాతతరం రాజకీయాలకు, ఆవేశం-ఆలోచన కలగలిసిన కొత్తతరం ఆలోచనలకు మధ్య జరిగే పరివర్తనగా మారనున్నాయి. యువతకు టిక్కెట్లు ఇవ్వడంతో పాటు వారిని గెలిపించుకోగలిగితే, ఏపీ రాజకీయాల్లో ఇదొక సువర్ణ అధ్యాయంగా మిగిలిపోనుంది. ఒకప్పుడు రాజకీయాలంటే భయపడి దూరంగా ఉన్న విద్యావంతులైన యువత, నేడు స్థానిక పాలనను తమ చేతుల్లోకి తీసుకునేందుకు సిద్ధమవుతుండటం రాష్ట్ర ప్రజాస్వామ్య వ్యవస్థకు శుభపరిణామం అవుతుందనడంలో సందేహం లేదు.

# ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ రూట్ మ్యాప్

విజయవాడ, సెప్టెంబర్ 25, ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ప్రవాహం, పారిశ్రామిక ప్రగతిని పరుగులు పెట్టించే లక్ష్యంతో రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ జాతీయ స్థాయిలో సరికొత్త ఎజెండాను బలంగా వినిపిస్తున్నారు. ఢిల్లీ వేదికగా పారిశ్రామికవేత్తలు, విధాన నిర్ణేతలతో పబ్లిక్ అఫైర్స్ ఫోరం ఏర్పాటు చేసిన ప్రత్యేక ఫైర్‌సైడ్ చాట్ కార్యక్రమంలో ఆయన పాల్గొని రాష్ట్ర ప్రభుత్వ అభివృద్ధి రోడ్‌మ్యాప్‌ను వివరించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దశాబ్దాలుగా అమలు చేస్తున్న సమర్థవంతమైన పాలనా నమూనాను గుర్తుచేస్తూ.. పని, జవాబుదారీతనం, నాణ్యమైన సేవలు అనే మూడు మూలస్తంభాలపైనే తమ ప్రభుత్వం నడుస్తోందని స్పష్టం చేశారు. ఒకప్పుడు ప్రపంచమంతా మాట్లాడిన ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ దశ దాటిపోయిందని, ఆధునిక పోటీ ప్రపంచంలో వేగమే సర్వస్వమని, అందుకే కూటమి ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ను తమ అధికారిక పాలనా సంస్కృతిగా మార్చుకుందని లోకేష్ ప్రకటించారు. పరిపాలనలో జవాబుదారీతనం కేబినెట్ మంత్రుల స్థాయి నుంచే మొదలవుతోందని లోకేష్ స్పష్టం చేశారు. మంత్రుల పనితీరు నివేదికలు , ఫైళ్ల పరిష్కార వేగం , మంత్రుల ర్యాంకింగ్‌లు, క్షేత్రస్థాయిలో కలెక్టర్లతో లైవ్ రివ్యూ సమావేశాలు నిర్వహించడానికి అపారమైన రాజకీయ ధైర్యం అవసరమని పేర్కొన్నారు. ఇలాంటి కఠినమైన పనితీరును ఐదేళ్లపాటు నిరంతరాయంగా కొనసాగిస్తే, ఆ జవాబుదారీతనం రాష్ట్ర సచివాలయం నుంచి ప్రతి గ్రామంలోని కింది స్థాయి ఉద్యోగి వరకు చేరుతుందని అన్నారు. గత ప్రభుత్వాల మాదిరిగా విలాసవంతమైన ప్యాలెస్‌లు కట్టుకోవడం సులభమేమో కానీ.. నిజమైన సుపరిపాలన అందించడం అంటే ఒక మహత్తర బాధ్యత అని వ్యాఖ్యానించారు. ఇదే సిద్ధాంతం గత 44 ఏళ్లుగా తెలుగుదేశం పార్టీ పసుపు జెండాను తరతరాలుగా సగర్వంగా నిలబెట్టిందని ఆయన వివరించారు. రాష్ట్రానికి ప్రాజెక్టులను తీసుకురావడంలో తమ ప్రభుత్వం అవలంబిస్తున్న దూకుడు వ్యూహాన్ని లోకేష్ పంచుకున్నారు. ఒకప్పుడు గుజరాత్ రాష్ట్రం ఇతర ప్రాంతాల నుంచి భారీ పరిశ్రమలను తరలించుకుపోతోందని వార్తలు వినే స్థాయి నుంచి, నేడు స్వయంగా గుజరాత్‌కే వెళ్లి అక్కడ వ్యాపార దిగ్గజాల ముందు ఆంధ్రప్రదేశ్‌ను నంబర్ వన్ ఇన్వెస్ట్‌మెంట్ డెస్టినేషన్‌గా నిలబెట్టేందుకు తాను త్వరలోనే పర్యటించనున్నట్లు వెల్లడించారు. రాష్ట్రాల మధ్య ఆరోగ్యకరమైన పోటీ నెలకొన్నప్పుడే దేశం అంతిమంగా విజయం సాధిస్తుంది అని స్పష్టం చేశారు. వ్యవసాయం, పారిశ్రామికోత్పత్తి నుంచి సాధారణ పాలన వరకు ప్రతి అంశంలోనూ పనులను శరవేగంగా అమలు చేయడమే తమ ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యమని తెలిపారు. రాష్ట్రంలో పారిశ్రామిక వేగాన్ని మరింత విస్తరించేందుకు 23 ఇండస్ట్రీ క్లస్టర్ల ఏర్పాటుకు ప్రభుత్వం సమగ్ర ప్రణాళిక సిద్ధం చేసిందని లోకేష్ వివరించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన తయారీ సంస్థలు, స్థానిక నైపుణ్యాభివృద్ధి కేంద్రాలు , నాణ్యతా పరీక్షా ల్యాబ్‌లు, విద్యా సంస్థలను కేవలం 100 కిలోమీటర్ల పరిధిలోని ఒకే ఎకోసిస్టమ్‌లో అనుసంధానం చేయడమే ఈ క్లస్టర్ల ప్రధాన ఉద్దేశమని చెప్పారు. దీని ద్వారా కంపెనీలకు లాజిస్టిక్స్, ఉత్పత్తి వ్యయాలు భారీగా తగ్గడంతో పాటు అంతర్జాతీయ ఇన్వెస్టర్లను పెద్దఎత్తున ఆకర్షించవచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. రాబోయే ఐదేళ్లలో యువతకు 20 లక్షల ఉద్యోగాల కల్పన లక్ష్యంగా ప్రభుత్వం అన్ని రంగాల్లో ముందడుగు వేస్తోందని, ఆంధ్రప్రదేశ్ ఇకపై దేశంలోనే ఇన్వెస్ట్‌మెంట్‌లకు కేరాఫ్ అడ్రస్‌గా నిలుస్తుందని ఫైర్‌సైడ్ చాట్ వేదికగా మంత్రి నారా లోకేష్ ధీమా వ్యక్తం చేశారు.

## తీవ్ర వాయుగుండం ఎఫెక్ట్..
## జలదిగ్బంధంలో కళ్లికోట!
## నాలుగు రోజులుగా భారీ వర్షాలు.. విద్యుత్, రాకపోకలు బంద్

పార్వతీపురం మన్యం  కోమరాడ మండలం కళ్లికోట గ్రామాన్ని వరద నీరు చుట్టుముట్టింది. గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో గ్రామం చుట్టూ నీరు చేరడంతో.. ప్రజలు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొంది. విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు రాకపోకలు కూడా పూర్తిగా బంద్ అయ్యాయి. చుట్టూ నీరు.. మధ్యలో గ్రామం.. ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు తక్షణమే స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# భారీ వర్షాలతో వంశధార, నాగావళి నదులకు వరద ఉధృతి

**గొట్టా బ్యారేజ్ వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ**

**నారాయణపురం ఆనకట్ట వద్ద కూడా మొదటి ప్రమాద హెచ్చరిక**

**నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచన**

**నదుల్లోకి ఈత, చేపల వేటకు వెళ్లొద్దని విపత్తుల సంస్థ హెచ్చరిక**

భారీ వర్షాల నేపథ్యంలో ఉత్తరాంధ్రలోని ప్రధాన నదులైన వంశధార, నాగావళిలో వరద ఉధృ క్రమంగా పెరుగుతోంది. నదీ ప్రవాహం పోటెత్తుతుండటంతో అధికారులు ప్రధాన బ్యారేజీల వద్ద మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ఈ క్రమంలో నదీ పరివాహక



ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ సూచించింది. వంశధార నదిపై ఉన్న గొట్టా బ్యారేజ్ వద్ద అధికారులు మొదటి ప్రమాద హెచ్చరికను జారీ చేశారు. ప్రస్తుతం ఈ బ్యారేజ్‌లోకి 41,014 క్యూసెక్కుల వరద నీరు వచ్చి చేరుతుండగా, అంతే మొత్తంలో నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారు. మరోవైపు నాగావళి నదిలోనూ వరద ప్రవాహం కొనసాగుతోంది. తోటపల్లి బ్యారేజ్ వద్ద ఇన్-ఫ్లో, అవుట్-ఫ్లో 45,661 క్యూసెక్కులుగా నమోదవుతోంది. నాగావళి నదిపై ఉన్న నారాయణపురం ఆనకట్ట వద్ద ప్రవాహం 59,700 క్యూసెక్కులకు చేరడంతో అధికారులు అక్కడ కూడా మొదటి ప్రమాద హెచ్చరికను అమలులోకి తెచ్చారు. ఈ పరిస్థితులపై రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ స్పందిస్తూ.. నదీ పరివాహక ప్రాంతాల ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. వరద తీవ్రత దృష్ట్యా నదుల్లోకి ఈతకు వెళ్లడం, చేపలు పట్టడం వంటి పనులు అత్యంత ప్రమాదకరమని, అటువంటి వాటికి దూరంగా ఉండాలని ఆయన స్పష్టం చేశారు.

# సీఎం రిలీఫ్ చెక్కులు పంపిణీ చేసిన మంత్రి నాదేండ్ల

తెనాలి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న నిరుపేద కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా అండగా నిలుస్తున్నామని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి, తెనాలి శాసనసభ్యులు నాదెండ్ల మనోహర్ తెలిపారు. గుంటూరు జిల్లా తెనాలిలోని తన క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. వివిధ తీవ్రమైన వ్యాధులతో బాధపడుతున్న ముప్పై నాలుగు మంది బాధితులకు మొత్తం ఇరవై ఆరు లక్షల రూపాయల విలువైన చెక్కులను అందజేసి వారికి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ తెనాలి నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు ఏడు వందల పద్నాలుగు మంది నిరుపేదలకు సుమారు ఏడు కోట్ల రూపాయల విలువైన సహాయాన్ని పారదర్శకంగా అందించినట్లు వివరించారు. ఖరీదైన వైద్యాన్ని చేయించుకోలేని దీనస్థితిలో ఉన్న సామాన్య ప్రజలకు ఈ నిధి ఎంతో భరోసాగా నిలుస్తోందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సకాలంలో వైద్య సాయం అందేలా ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని, నిధుల మంజూరులో ఎలాంటి జాప్యం లేకుండా వేగవంతమైన నిర్ణయాలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు

# కార్పొరేషన్స్ విజయవాడ, విశాఖలలో డివిజన్ల పెంపు

విజయవాడ , సెప్టెంబర్ 25 రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలను వీలైనంత త్వరగ నిర్వహించాలనే గట్టి సంకల్పంతో ఉన్న కూటమి ప్రభుత్వం అందుకోసం ముమ్మరంగా కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా పలు కార్పొరేషన్లు, మున్సిపాల్టీల్లో డివిజన్లు, వార్డుల సంఖ్య పెంపుపై ప్రభుత్వం నిర్ణయాలు తీసుకుంటోంది. ఈ క్రమంలోనే అత్యంత విజయవాడ నగర పాలక సంస్థలో డివిజన్ల సంఖ్యను భారీగా పెంచింది. ఇప్పటి వరకూ 64 డివిజన్లుగా విజయవాడ కార్పొరేషన్‌లో కొత్తగా మరో 22 డివిజన్లను జోడించారు. మొత్తం 86 డివిజన్లకు పెంచుతూ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసింది.మున్సిపల్ ఎన్నికల సన్నాహాల్లో భాగంగా ఈ ఏడాది మే నెలలో డివిజన్ల పెంపు ప్రతిపాదనలు తెరపైకి వచ్చాయి. అదే నెల 18 నుంచి 24 వరకు ప్రజలు, వివిధ వర్గాల నుంచి అభ్యంతరాలు, సూచనలను స్వీకరించారు. వీటి ఆధారంగానే విజయవాడ కార్పొరేషన్‌లో డివిజన్లను 86కి పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఈ ప్రక్రియలో అత్యధిక మార్పులు విజయవాడ ఈస్ట్ నియోజకవర్గ పరిధిలోనే చోటుచేసుకోవడం గమనార్హం. ఇప్పటివరకు ఆ నియోజకవర్గంలో 21 డివిజన్లు ఉండగా.. ప్రస్తుతం ఈ సంఖ్య 29కి చేరింది. ప్రజల నుంచి పెద్దగా అభ్యంతరం వ్యక్తం కాకపోవడంతో 86 డివిజన్లను అధికారికంగా ఖరారు చేశారు. నగరంలో పెరుగుతున్న జనాభా, భౌగోళిక విస్తరణ, మెరుగైన పాలన అందించడం కోసమే డివిజన్లను పెంచినట్టు ప్రభుత్వం పేర్కొంది.రాజధాని అమరావతి పరిధిలో అత్యంత కీలకమైన నగర పాలక సంస్థ విజయవాడ కార్పొరేషన్. ఇక్కడ ఎన్నికలు రాజకీయంగా ఆసక్తిని రేపుతున్నాయి. ఈసారి మేయర్‌ను ప్రత్యక్ష ఎన్నిక విధానంలో ఎన్నుకునే అవకాశం ఉంది. దీంతో బెజవాడ నగర మేయర్ పదవికి పోటీ తీవ్రంగా ఉంది. అధికార టీడీపీ నుంచే దాదాపు 15 మందికిపైగా మేయర్ టికెట్ కోసం పోటీ పడుతుంటే.. మిత్రపక్షాలైన జనసేన, బీజేపీలు కూడా తమవంతు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఇదే సమయంలో ప్రతిపక్ష వైసీపీ కూడా తమ అదృష్టాన్ని పరీక్షించుకోడానికి వ్యూహాలను రచిస్తోంది.కొత్త డివిజన్ల ప్రకారం 2 నుంచి 30 వరకు సరిహద్దులను పునర్నిర్వచించారు. వీటి సరిహద్దులకు సంబంధించిన పూర్తి వివరాలను ప్రజల పరిశీలన కోసం అందుబాటులో ఉంచింది ప్రభుత్వం. నగర విస్తరణ, జనాభా పెరుగుదల, పాలనా సౌలభ్యం, అభివృద్ధి పనుల సమర్థ నిర్వహణను దృష్టిలో ఉంచుకుని డివిజన్ల సంఖ్య పెంపు నిర్ణయం తీసుకుంది.

ఇక విశాఖలో...

గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ (జీవీఎంసీ) వార్డుల పునర్విభజనకు ఆమోద ముద్ర పడింది. ఈ మేరకు గెజిట్ సెప్టెంబర్ 14, 2026 విడుదల చేశారు. జీవీఎంసీ పరిధిలోని వార్డుల సంఖ్యను 98 నుంచి 120కి పెంచుతూ/పునర్విభజిస్తూ తుది నోటిఫికేషన్ విడదలైంది. అంతేకాదు వార్డులకు సంబంధించి సరిహద్దులను కూడా ఖరారు చేశారు.. 120 వార్డులతో జీవీఎంసీకి త్వరలో ఎన్నికలు నిర్వహించనున్నారు. ఏపీ ప్రభుత్వం ఈ ఏడాది మార్చి 24న జీవీఎంసీ వార్డుల పునర్విభజన ప్రక్రియ కోసం జీవో 65, మే 17న నోటిఫికేషన్ విడుదల చేసింది. ప్రస్తుతం ఉన్న 98 వార్డుల్ని 120కి పెంచుతూ ఈ ఉత్తర్వులు ఇచ్చారు. అయితే జీవీఎంసీ వార్డుల పునర్విభజన జీవో, నోటిఫికేషన్‌ను సవాల్ చేస్తూ విశాఖపట్నానికి చెందిన భాగవతుల నరసింహప్రతాప్‌తో పాటుగా మరొకరు హైకోర్టును ఆశ్రయించారు.దేశంలో జనగణన-2027 ప్రారంభమైందని.. వార్డుల సరిహద్దులు నిర్ణయించడానికి వీల్లేదని వాదనలు వినిపించారు. ఎలాంటి అభ్యంతరాలు స్వీకరించకుండా వార్డుల పునర్విభజన సరికాదన్నారు.. వెంటనే ఈ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై హైకోర్టు సింగిల్ జడ్జి మే 29న విచారణ జరిపి.. ఈ ఏడాది మే 17న జీవీఎంసీ వార్డుల పునర్వభజనపై ముందుకు వెళ్లొద్దని ఆదేశించారు. అయితే ఆంధ్రప్రదేశ్ పురపాలకశాఖ ముఖ్యకార్యదర్శి, జీవీఎంసీ కమిషనర్ సింగిల్ జడ్జి ఉత్తర్వుల్ని హైకోర్టు ధర్మాసనం ముందు అప్పీల్ చేశారు. ఈ మేరకు విచారణ జరిపిన హైకోర్టు జనాభా లెక్కలకు, వార్డుల పునర్విభజనకు సంబంధం లేదని వ్యాఖ్యానించింది. జీవీఎంసీ సరిహద్దు మార్చకుండా వార్డుల పునర్విభజన మాత్రమే చేస్తున్నారు కాబట్టి ఈ పిటిషన్‌పై విచారణ జరపాల్సిన అవసరం లేదని అభిప్రాయపడుతూ కొట్టేసింది. దీంతో జీవీఎంసీ వార్డుల విభజనకు న్యాయపరమైన అడ్డంకులు తొలగిపోయాయి.జీవీఎంసీ అధికారులు హైకోర్టు తీర్పు తర్వాత వార్డుల పునర్విభజన ప్రక్రియను ప్రారంభించారు. వార్డుల పునర్విభజనకు సంబంధించి ఇప్పటికే ప్రాథమిక ముసాయిదాపై ప్రజల నుంచి అభ్యంతరాలను పరిశీలించారు. దీంతో తుది ముసాయిదాను తయారుచేసి ప్రభుత్వానికి పంపించగా అనుమతి వచ్చింది. మళ్లీ నోటిఫికేషన్ జారీ చేసి ప్రజల నుంచి అభ్యంతరాలు స్వీకరించి ప్రభుత్వానికి పంపగా.. తాజాగా ఏపీ ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేసింది. వార్డుల పునర్విభజనకు నోటిఫికేషన్ ప్రక్రియ కూడా పూర్తి కావడంతో ఎన్నికల నిర్వహణకు చర్యలు తీసుకోవాలంటూ రాష్ట్ర ఎన్నికల సంఘాన్ని కోరనున్నారు. మొత్తం మీద జీవీఎంసీలో 120 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. ఎన్నికల ప్రక్రియను అక్టోబరు చివరినాటికి పూర్తిచేస్తేనే కేంద్రం నుంచి 16వ ఆర్థిక సంఘం నిధులు విడుదలు కానున్నవాయి. కనుక ఆలోగా ఎన్నికలు పూర్తిచేసే అవకాశం ఉందనే టాక్ వినిపిస్తోంది

## కంటైనర్ స్కూలు ను ప్రారంభించిన మంత్రి సీతక్క

ములుగు ఏటూరునాగారం మండలం మామిడిగూడెం గ్రామంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ 15 లక్షల సి ఐ ఆర్ నిధులతో ఏర్పాటు చేసిన కంటైనర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావుతో కలిసి ప్రారంభించారు. అనంతరం పాఠశాల విద్యార్థులతో మంత్రి సీతక్క ముఖాముఖిగా మాట్లాడి వారి చదువు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాల గురించి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూస్ లను జిల్లా కలెక్టర్‌తో కలిసి మంత్రి సీతక్క పంపిణీ చేసి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా విద్యాశాఖాధికారి ఎ. సిద్ధార్థరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ రఘు, ఉల్లాస్ సమన్వయకర్త కృష్ణబాబు, మండల విద్యాధికారి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, సంబంధిత శాఖల అధికారులు, ఇతరులు పాల్గొన్నారు.

## పరుగుల బరిలో పతకాల పంట..
## మహిళా కానిస్టేబుల్ విజయకు హోంమంత్రి అనిత సత్కారం

అనకాపల్లి పాయకరావుపేట పోలీసుస్టేషన్లో మహిళా కానిస్టేబుల్గా విధులు నిర్వహిస్తున్న వి. విజయకు అరుదైన ఘనత లభించింది. విజయ పోలీసు విధులతో పాటు క్రీడల్లోనూ సత్తా చాటుతోంది.

అమరావతిలో జరిగిన రాష్ట్రస్థాయి పోలీస్ క్రీడా పోటీల్లో ఆరు విభాగాల్లో స్వర్ణ పతకాలు లభించాయి. 5 వేల మీటర్లు, 1500 మీటర్లు, 800 మీటర్ల పరుగులో ప్రథమ స్థానం, 40౪4 మీటర్ల రిలేలోనూ బంగారు పతకం విజయ సాధించింది. ఖోఖో, కబడ్డీ పోటీల్లోనూ విజయ ప్రాతినిధ్యం వహించిన జట్లు ప్రథమ స్థానంలో నిలిచాయి. నక్కపల్లిలోని తన నివాసం వద్ద కానిస్టేబుల్ విజయను హోం మంత్రి అనిత ఘనంగా సత్కరించారు.

పోలీసులతో కలిసి టిఫిన్ చేసారు. కానిస్టేబుళ్లతో టిఫిన్ చేస్తూ పలు అంశాలపై ముచ్చటించారుహోంమంత్రి.విధి నిర్వహణతో పాటు క్రీడల్లోనూ రాణిస్తూ విజయ పలువురికి స్ఫూర్తిగా నిలుస్తున్నారనిఅనిత ప్రశంసించారు. భవిష్యత్లో మరిన్ని విజయాలు సాధించాలని మహిళా కానిస్టేబుల్ విజయకు హోంమంత్రి అనిత ఆకాంక్షించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన కానిస్టేబుల్ రాంబాబును కూడాహోంమంత్రిఅనితసత్కారించారు. పాయకరావుపేట పోలీస్‌పరిధిలో పలు కేసుల దర్యాప్తులో కానిస్టేబుల్ రాంబాబు కీలకపాత్ర పోషిస్తున్నారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ విధుల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారు.హోంమంత్రిఅనిత కానిస్టేబుల్ రాంబాబు సేవలను అభినందించి సత్కరించారు. అవయవ దానం చేసిన నర్సీపట్నం డీఎస్పీ శ్రీనివాసురావును హోం మంత్రి అనిత అభినందించారు.

## భారీ వర్షాలతో గిరిజన ప్రాంతాల్లో తీవ్ర నష్టం బాధితులకు సహాయం అందించాలి: సుజాత సల్మాన్

అరకులోయ బంగాళాఖాతం అల్పపీడనం వాయుగండం ప్రభావంతో కురిసిన భారీ వర్షాలు, వరదలతో అల్లూరి జిల్లా వ్యాప్తంగా గిరిజన ప్రాంతాల్లో ప్రజలు తీవ్రంగా నష్టపోయారని సామాజిక కార్యకర్త, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకురాలు సుజాత సల్మాన్ తెలిపారు.పలు ప్రభవిత గ్రామాల్లో పర్యటించిన ఆమె ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. భారీ వర్షాలకు పంటలు వరదల్లో కొట్టుకుపోయాయని, ఇళ్లు, రహదారులు దెబ్బతినడంతో గిరిజన ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు.జిల్లా కలెక్టర్, రెవెన్యూ అధికారులు వెంటనే గ్రామాల్లో పర్యటించి పంటలు, ఇళ్లు, రహదారులకు జరిగిన నష్టాన్ని సమగ్రంగా అంచనా వేయాలని ఆమె డిమాండ్ చేశారు. దెబ్బతిన్న రహదారులను యుద్ధప్రాతిపదికన పునరుద్ధరించి, నష్టపోయిన రైతులు, కుటుంబాలకు తక్షణ ఆర్థిక సహాయం అందించాలని కోరారు.ప్రభుత్వం గిరిజన ప్రాంతాల పరిస్థితిపై ప్రత్యేక దృష్టి సారించి కరువు జిల్లాగా ప్రకటించి బాధిత ప్రతి కుటుంబానికి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని సుజాత సల్మాన్ డిమాండ్ చేశారు.

# రిజిస్ట్రేషన్లపై సర్కార్ ఉక్కుపాదం



హైదరాబాద్, సెప్టెంబర్ 25, మరోసారి ల్యాండ్ పాలిటిక్స్ తెరపైకి వచ్చాయి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన భూ కేటాయింపులు, రిజిస్ట్రేషన్లపై రేవంత్ రెడ్డి సర్కార్ ఉక్కుపాదం మోపేందుకు సిద్ధమైంది. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, జగదీశ్వర్‌రెడ్డితో పాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సన్నిహితులకు భూబదలాయింపులపై సమగ్ర విచారణ జరిపేందుకు ప్రభుత్వం ఒక ఉన్నత స్థాయి కమిటీని ఏర్పాటు చేసింది.బీఆర్ఎస్ అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో పలు భూముల అక్రమాలు జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో వాస్తవాలను నిగ్గు తేల్చేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిపుణుల బృందాన్ని రంగంలోకి దించింది. సాంకేతిక, ఉన్నత విద్యా శాఖ కమిషనర్ ఎ. శ్రీదేవసేన చైర్‌పర్సన్ గా ఓ కమిటీని ఏర్పాటు చేసింది. స్టాంపులు-రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు దీనికి కన్వీనర్ గా వ్యవహరించనున్నారు. జనగామ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝాతో పాటు, ఏయే జిల్లాల పరిధిలోని భూములపై విచారణ జరుగుతుందో ఆయా జిల్లాల కలెక్టర్లు సభ్యులుగా ఉంటారు.తెలంగాణ అసెంబ్లీలో 22ఏ దుర్వినియోగం, నిషేధిత భూముల పరిధిపై జరిగిన వాడీవేడి చర్చ ఈ హైలెవల్ కమిటీ ఏర్పాటుకు ప్రధాన కారణమైంది. గత కేసీఆర్ ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ భూములు, సీలింగ్ మిగులు భూములు, అసైన్డ్ భూములు, జాగీర్, భూదాన్, ఇనామ్, అటవీ భూములతో పాటు చెరువులు, కుంటల పరివాహక ప్రాంతాల భూములను 22ఏ జాబితా నుంచి నిబంధనలకు విరుద్ధంగా తొలగించారనే ఆరోపణలు వెల్లువెత్తాయి. మార్పిడి చేసి ప్రైవేట్ వ్యక్తులకు కట్టబెట్టారన్న ఈ అంశంపై అసెంబ్లీలో పెద్ద ఎత్తున గందరగోళం చెలరేగడంతో, పరిపాలనాపరమైన చర్యలు తీసుకోవడానికి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.ఈ విచారణ కమిటీకి రేవంత్ సర్కార్ విస్తృతమైన అధికారాలను కల్పించింది. సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, జయశంకర్ భూపాలపల్లి, రాజన్న సిరిసిల్ల జిల్లాల్లోని నిర్దేశిత గ్రామాల్లో చట్టాలు, జీఓలు, ప్రభుత్వ నిబంధనల ఉల్లంఘనలను ఈ బృందం సవివరంగా పరిశీలిస్తుంది. ఒకవేళ అక్రమాలు జరిగినట్లు తేలితే, అందుకు బాధ్యులైన అధికారుల నుండి రాజకీయ నాయకుల వరకు అందరి జవాబుదారీతనాన్ని ఖరారు చేసి తగిన చట్టపరమైన చర్యలను సిఫార్సు చేస్తుంది. ఈ విచారణకు సంబంధించి అన్ని రకాల భూ రికార్డులను వెంటనే సమర్పించాలని సంబంధిత జిల్లాల కలెక్టర్లు, సీసీఎల్ఏ, రిజిస్ట్రేషన్ శాఖలను ప్రభుత్వం ఇప్పటికే ఆదేశించింది.గత ప్రభుత్వంలో అత్యంత కీలక పదవుల్లో కొనసాగిన అగ్రనేతలు, వారి బంధువులు, అనుచరులతో ముడిపడి ఉన్న భూములే లక్ష్యంగా చేసుకుని ఈ విచారణ సాగుతుండటం రాష్ట్ర రాజకీయాల్లో తీవ్ర సంచలనం సృష్టిస్తోంది. ఈ ఎంక్వైరీ కమిటీ పరిణామాలు అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్ మధ్య రాబోయే రోజుల్లో తీవ్ర రాజకీయ యుద్ధానికి దారితీసే సూత్రాలు కనిపిస్తున్నాయి. కమిటీ ఇచ్చే నివేదికల ఆధారంగా ప్రభుత్వం తీసుకోబోయే తదుపరి చర్యలు రాష్ట్ర రాజకీయాల్లో అత్యంత కీలకంగా మారనున్నాయి.

# గులాబీ వ్యూహంతోనే కాంగ్రెస్...

హైదరాబాద్, సెప్టెంబర్ 25, తెలంగాణలో మరోసారి హైవోల్టేజ్ రాజకీయం నడుస్తోంది. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ పార్టీని వ్యూహాత్మకంగా దెబ్బతీసేందుకు, ఆ పార్టీ అగ్రనేతలను వారి సొంత గడ్డపైనే కట్టడి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి పక్కా స్కెచ్ వేశారు. ఒకప్పుడు కాంగ్రెస్‌పై బీఆర్ఎస్ ఇదే తరహా వ్యూహం అమలు చేసింది. ఇప్పుడు అదే వ్యూహాన్నే గులాబీ పార్టీపై అమలు చేసేందుకు సీఎం రూపకల్పన చేశారు. ఇందులో భాగంగా కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాలపై సీఎం రేవంత్ ప్రత్యేకంగా కన్నేశారు.ఈ వ్యూహంలో భాగంగా ప్రతిపక్ష ముఖ్య నేతలను ఉక్కిరిబిక్కిరి చేసేందుకు కాంగ్రెస్ పార్టీ వరుస బహిరంగ సభలకు శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా మొదట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న సిరిసిల్లలో ఈనెల 30న సీఎం రేవంత్ రెడ్డి భారీ బహిరంగ సభ ఏర్పాటు చేశారు. ఆ తర్వాత వచ్చేనెల రెండో వారంలో హరీశ్‌రావు ప్రాతినిధ్యం వహిస్తున్న సిద్దిపేటలోనూ భారీ బహిరంగ సభ నిర్వహించేందుకు సర్వం సిద్ధమవుతోంది.ఈ రెండు నియోజకవర్గాల తర్వాత బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న గజ్వేల్ టార్గెట్‌గా రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు. కేసీఆర్ అసైన్డ్ భూముల లెక్కలు, గత ప్రభుత్వ హయాంలోని భూ ఆక్రమణలపై స్పష్టమైన లెక్కలు తేలాక, గజ్వేల్‌లో బహిరంగ సభను నిర్వహించాలని కాంగ్రెస్ పార్టీ ప్లాన్ చేస్తోంది. ఈ మూడు నియోజకవర్గాల్లో ముందుగా స్థానిక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టి, ఆ తర్వాత పూర్తిస్థాయిలో రాజకీయ వ్యూహాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్ భావిస్తున్నారు. కేవలం మాటల యుద్ధమే కాకుండా అభివృద్ధి పనులతో ప్రజల ముందుకు వెళ్లి, ఆపై ప్రత్యర్థులపై రాజకీయ దాడి పెంచాలనేది ప్రధాన ఉద్దేశంగా కనిపిస్తోంది.ఈ మూడు నియోజకవర్గాల్లో పార్టీని మరింత బలోపేతం చేసేందుకు, బీఆర్ఎస్ అగ్రనేతలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు బలమైన కాంగ్రెస్ నేతలకు ఇక్కడ ప్రత్యేక బాధ్యతలు అప్పగించనున్నారు. అభివృద్ధి ఎజెండాతో మొదలై ఫైనల్‌గా పూర్తిస్థాయి రాజకీయ వ్యూహంతో ముగిసేలా ఈ ప్రణాళికను అమలు చేస్తున్నారు.

# సంక్షోభంలో విద్యుత్ రంగం

హైదరాబాద్, సెప్టెంబర్ 25, తెలంగాణలో విద్యుత్ రంగం మరోమారు తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కొంటోంది. రాష్ట్రంలోని కీలకమైన థర్మల్ పవర్ స్టేషన్లలో తలెత్తిన బొగ్గు కొరత, జల విద్యుత్ ఉత్పత్తిలో మందగమనం రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి పెను సవాల్‌గా మారుతున్నాయి. ఎన్నికల హామీల అమలుతో పాటు పారిశ్రామిక, వ్యవసాయ, గృహ అవసరాలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేయాల్సిన తరుణంలో ఈ పవర్ క్రైసిస్ సర్కార్‌కు తీవ్ర తలనొప్పిగా మారుతోంది.రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్ ప్రస్తుతం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. మొత్తం 4వేల మెగావాట్ల సామర్థ్యం కలిగిన ఈ ప్లాంట్‌లో బొగ్గు నిల్వలు లేకపోవడంతో కేవలం 800 మెగావాట్ల విద్యుత్ మాత్రమే ఉత్పత్తి అవుతోంది. దీనికి తోడు నాణ్యత లేని బొగ్గును వాడవలసి రావడం వల్ల ప్లాంట్‌లోని రెండు యూనిట్లలో తీవ్ర సాంకేతిక లోపాలు తలెత్తి విద్యుత్ ఉత్పత్తి నిలిచిపోయింది. కేంద్ర విద్యుత్ ప్రాధికార సంస్థ నిబంధనల ప్రకారం.. ఎలాంటి అంతరాయం లేకుండా విద్యుత్ ఉత్పత్తి జరగాలంటే థర్మల్ ప్రాజెక్ట్‌లలో కనీసం 21 రోజులకు సరిపడా బొగ్గు నిల్వలు ఉండాలి. అయితే, యాదాద్రి ప్లాంట్‌లో ప్రస్తుతమున్న నిల్వలు కేవలం మూడు నుంచి నాలుగు రోజులకు మాత్రమే సరిపోతాయని అధికారిక వర్గాలు చెప్తున్నాయి. దీన్ని బట్టి పరిస్థితి తీవ్రతను అర్థం చేసుకోవచ్చు.ఈ నేపథ్యంలో విద్యుత్ శాఖపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. గత ప్రభుత్వ విధానాలపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు.

సింగరేణి కాలరీస్ వద్ద తగినంత బొగ్గు నిల్వలు, బ్లాకులు అందుబాటులో లేకపోయినప్పటికీ, కేవలం జీ9 గ్రేడ్ బొగ్గును మాత్రమే వినియోగించే టెక్నాలజీతో యాదాద్రి ప్లాంట్‌ను ఎందుకు నిర్మించారని ప్రశ్నించారు. రాజకీయ ప్రయోజనాల కోసం తీసుకున్న ఈ నిర్ణయాల వల్లే రవాణా భారం పెరిగి, నేడు బొగ్గు కొరత ఏర్పడిందని అధికారులు సీఎం దృష్టికి తెచ్చారు.మహానది కోల్ కీలిమిటెడ్, కోల్ ఇండియా నుంచి అదనంగా 5 మిలియన్ టన్నుల బొగ్గును కేటాయించాల్సిందిగా ఆగస్టు నెలలోనే టీజీ జెన్కో కేంద్ర ప్రభుత్వానికి, కోల్ ఇండియాకు లేఖ రాసినప్పటికీ ఇప్పటివరకు ఎలాంటి స్పందన రాలేదని అధికారులు వెల్లడించారు. సెప్టెంబర్ చివరి నాటికి తగినంత బొగ్గును సమకూర్చుకోకపోతే మిగతా ప్రాజెక్టులు కూడా ఇదే దుస్థితిని ఎదుర్కొనే ప్రమాదముంది. ఈ నేపథ్యంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కను కేంద్ర బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డిని కలిసి తక్షణమే బొగ్గును కేటాయించేలా చర్యలు తీసుకోవాలని సీఎం ఆదేశించారు. దసరా పండుగ నాటికి యాదాద్రి ప్లాంట్‌లో పూర్తి స్థాయిలో విద్యుత్ ఉత్పత్తిని ప్రారంభించాలని స్పష్టం చేశారు

మరోవైపు ఎల్ నినో ప్రభావంతో రాష్ట్రంలో రానున్న రోజుల్లో విద్యుత్ డిమాండ్ మరింత పెరిగే అవకాశం ఉంది. ఈ క్లిష్ట పరిస్థితిని ఎదుర్కొనేందుకు రేవంత్ సర్కార్ దేశంలోని వివిధ బొగ్గు సరఫరా సంస్థలతో ముమ్మర చర్చలు జరుపుతోంది.

ఏది ఏమైనప్పటికీ ఈ విద్యుత్ సంక్షోభాన్ని సమర్థవంతంగా అధిగమించడమే కాకుండా, భవిష్యత్తులో ఇలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వం ఎలాంటి శాశ్వత చర్యలు తీసుకుంటుందనేది ఇప్పుడు రాష్ట్ర రాజకీయాల్లో కీలకంగా మారింది.

# ఎన్నికలకు సిద్ధమౌతున్న కమలం

హైదరాబాద్, సెప్టెంబర్ 25, రాబోయే ఎమ్మెల్సీ, మున్సిపల్ ఎన్నికల పోరుకు బీజేపీ ఇప్పటినుంచే వ్యూహాత్మకంగా అడుగులు వేస్తోంది. రానున్న రెండు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలతో పాటు, 5 కీలక మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పార్టీ సమాయత్తమవుతోంది. హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రాంచందర్ రావు అధ్యక్షతన నిర్వహించిన సన్నాహక సమావేశం పార్టీ శ్రేణుల్లో సరికొత్త ఉత్సాహాన్ని నింపింది. ఈ సమావేశానికి ఆయా మున్సిపల్ కార్పొరేషన్లు, ఎమ్మెల్సీ పరిధిలోని కీలక నేతలు హాజరై భవిష్యత్ కార్యాచరణపై సుదీర్ఘంగా చర్చించారు. రాష్ట్రంలో రాజకీయ సమీకరణాలు శరవేగంగా మారుతున్న వేళ, అర్బన్ ఓటర్లతో పాటు విద్యావంతులు, యువత బీజేపీ వైపు మొగ్గు చూపేలా పక్కా కార్యాచరణను పార్టీ సిద్ధం చేస్తోంది. ఈ క్రమంలో రెండు గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల్లో పార్టీ క్యాడర్‌ను పూర్తిస్థాయిలో రంగంలోకి దించడం, క్షేత్రస్థాయిలో పార్టీ పట్టును మరింత బిగించడంపై విస్తృతంగా చర్చించారు. ఓటరు నమోదు ప్రక్రియ నుంచి పోలింగ్ బూత్ స్థాయి వరకు సమన్వయ లోపం లేకుండా ఒక పక్కా వ్యూహంతో ముందుకు సాగాలని రాంచందర్ రావు నాయకులకు దిశానిర్దేశం చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బీజేపీ నాయకత్వం, కీలక నేతలకు బాధ్యతలు అప్పగించింది. వరంగల్- ఖమ్మం- నల్గొండ గ్రాడ్యుయేట్ నియోజకవర్గ ఎన్నికల బీజేపీ ఇన్‌ఛార్జ్‌గా ఎమ్మెల్సీ అంజిరెడ్డిని ని య ం వి ం ం చా ం ం . హైదరాబాద్-మహబూబ్‌నగర్- రంగారెడ్డి పట్టభద్రుల నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌గా సీనియర్ నేత మల్క కొమురయ్య బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ నియోజకవర్గాల్లో విద్యావంతులు, ఉద్యోగులు, నిరుద్యోగ యువత సమస్యలను ప్రధాన ఎజెండాగా తీసుకుని పోరాటాలు చేయాలని నిర్ణయించారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయానికి ఓటర్ల నమోదు అత్యంత కీలకమైన అంశం. దీన్ని గుర్తించిన బీజేపీ అధిష్ఠానం, ఈ నెల 27న హైదరాబాద్‌లో ఎమ్మెల్సీ ఓట్ల నమోదుపై రాష్ట్ర స్థాయి ప్రత్యేక వర్క్‌షాప్‌ను నిర్వహించనుంది. ఈ రాష్ట్ర స్థాయి సదస్సు ముగిసిన వెంటనే, సంబంధిత నియోజకవర్గాల పరిధిలో జిల్లాల వారీగా వర్క్‌షాప్‌లు నిర్వహించి, ప్రతి గ్రామం, వార్డు స్థాయిలో గ్రాడ్యుయేట్ ఓటర్ల నమోదు ప్రక్రియను ఉద్యమ రూపంలో చేపట్టాలని నిర్ణయించారు. కొత్తగా డిగ్రీ పూర్తి చేసిన యువతను, పట్టభద్రులను పెద్ద సంఖ్యలో ఓటర్లుగా చేర్పించడమే లక్ష్యంగా బూత్ స్థాయి కమిటీలకు టార్గెట్లు నిర్దేశించనున్నారు. మరోవైపు పట్టణ ప్రాంతాల్లో పార్టీకి ఉన్న బలమైన ఓటు బ్యాంకును మరింత పటిష్టం చేసుకునే దిశగా 5 మున్సిపల్ కార్పొరేషన్ల ఎన్నికల కోసం ప్రత్యేక ఇన్‌ఛార్జ్‌లను బీజేపీ నియమించింది. ఈ 5 కార్పొరేషన్ల పరిధిలో పార్టీ సంస్థాగత నిర్మాణంపై ప్రత్యేక కమిటీలు దృష్టి సారించనున్నాయి. వార్డు, డివిజన్, బూత్ స్థాయి కమిటీల పునర్వ్యవస్థీకరణ, స్థానిక ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టడం, ప్రజలతో నిరంతరం మమేకమయ్యేలా కార్యక్రమాలు రూపొందించడం ఈ కమిటీల ప్రధాన బాధ్యత. రాష్ట్ర నాయకత్వం నుంచి కింది స్థాయి కార్యకర్త వరకు పూర్తి సమన్వయంతో కదం తొక్కితేనే ఆశించిన ఫలితాలు సాధించగలమని సమావేశంలో స్పష్టం చేశారు. ఎన్నికల సమయానికి కాకుండా, ముందుగానే ఇన్‌ఛార్జ్‌లను రంగంలోకి దించడం, వర్క్‌షాప్‌ల ద్వారా శ్రేణులకు దిశానిర్దేశం చేయడం చూస్తుంటే.. అటు గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ స్థానాలను కైవసం చేసుకోవడంతో పాటు ఇటు 5 కార్పొరేషన్లలో బలమైన శక్తిగా ఎదిగేందుకు బీజేపీ సర్వశక్తులూ ఒడ్డుతోందని స్పష్టమవుతోంది.

## ప్రమాదకరంగా మారిన రోడ్డు మధ్యలో గుంతలు,

**పట్టించుకోని అధికారుల వైనం.**

**ప్రజలు ప్రమాదానికి గురైతే ఎవరు బాధ్యత వహిస్తారు.**

**మండల సిపిఎం పార్టీ నిరసన. రోడ్లు మరమ్మత్తులు చేపట్టాలి.**

రాజన్న సిరిసిల్ల బోయిన్పల్లి మండల కేంద్రం నుంచి కొదురుపాక కు వెళ్లే బ్రిడ్జి సమీపాన పెద్ద పెద్ద గుంతలు ఏర్పడడం వల్ల ప్రజలు ప్రమాదానికి గురి కావలసిన పరిస్థితి పాలకుల , అధికారుల,నిర్లక్ష్యానికి ఏర్పడుతుంది. రోడ్లు భవనాల శాఖ అధికారులు ఆఫీసులకే పరిమితమవుతూ రోడ్ల మరమ్మత్తులకు పరిష్కారము చేపట్టడంలో ప్రజల భద్రత పట్ల , ప్రజలంటే లెక్క లేకుండా,పూర్తి నిర్లక్ష్యం వహిస్తున్నారు ఈ నిర్లక్ష్యాన్ని సిపిఎం పార్టీగా పూర్తిగా ఖండించడం జరుగుతుంది. ప్రమాదాలు జరుగుతే దీనికి పూర్తి బాధ్యత రోడ్ల భవనాల శాఖ అధికారులే బాధ్యత వహించాలని తెలియజేస్తూ,తక్షణమే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని ప్రజల పక్షాన మండల సిపిఎం పార్టీ కన్వీనర్ గురజాల శ్రీధర్,అధికార యంత్రంగాన్ని డిమాండ్ చేయడం జరుగుతుంది.



## జ్ఞానేష్ కుమార్ తొలగింపు.. ప్రజాస్వామ్య పరిరక్షణకు అత్యవసరం...

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు గిడుగు రుద్రరాజు డిమాండ్**

**ఇండియా కూటమి అభిశంసన తీర్మానానికి పార్టీల మద్దతు కూడగడతామని స్పష్టం**

విజయవాడ :- ఏకపక్షంగా ఎన్నికల సంఘాన్ని నియంతృత్వధోరణిలో శాసిస్తున్న ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ జ్ఞానేష కుమార్‌ను తక్షణమే పదవి నుంచి తప్పించాలని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు, ఏపీసీసీ మాజీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. జ్ఞానేష్ కుమార్ ఏకపక్షంగా తీసుకున్న పలు నిర్ణయాల పట్ల కేంద్ర ఎన్నికల సంఘంలోని మిగిలిన ఇరువురు కమిషనర్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వార్తా కథనాలు వస్తున్నాయన్నారు. ఈ నిర్ణయాలపై పునఃసమీక్షించాలని కేంద్రాన్ని కోరారు. గత 10 నెలల్లో 14 సార్లు ఇరువురు కేంద్ర ఎన్నికల కమిషనర్లు సంధు, జోషిలకు ఏమాత్రం సమాచారం ఇవ్వకుండా కేంద్ర ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ఏకపక్ష నిర్ణయాలు తీసుకున్నారని ఆ వార్తా కథనాల సారాంశం అని తెలిపారు. జ్ఞానేష్ కుమార్ నేతృత్వంలోని ముగ్గురు సభ్యులతో కూడిన కేంద్ర ఎన్నికల సంఘాన్నివివాదాలు చుట్టుముట్టాయన్నారు. జ్ఞానేష్ కుమార్ పదవి నుంచి వైదొలగాలని ప్రతిపక్షాలన్నీ సమిష్టిగా డిమాండ్ చేస్తున్నాయని పేర్కొన్నారు. అదే బాటలో శుక్రవారంనాడు దేశ వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నిరసన ప్రదర్శనలు చేపట్టిందని తెలిపారు. “ఓటు చోరీ”కి పాల్పడిన కేంద్ర ఎన్నికల సంఘానికి కాంగ్రెస్ నాయకులం దరూ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ నెల 29న మంగళవారం “కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ” కూడా సమావేశమై బృహత్తర కార్యాచరణ ఖరారు చేయనుందన్నారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాల్సిన శాశ్వత రాజ్యాంగబద్ధ సంస్థ, స్వయం ప్రతిపత్తి గల “కేంద్ర ఎన్నికల సంఘం” అధికార బిజేపికి సహకరించేలా వ్యవహరించడం సిగ్గు చేటు, దేశ ద్రోహం అని రుద్రరాజు వ్యాఖ్యానించారు. జ్ఞానేష్‌కుమార్‌కు వ్యతిరేకంగా పార్లమెంట్‌లో “అభిశంసన తీర్మానం” ప్రవేశపెట్టాలని ప్రతిపక్ష “ఇండియా” కూటమి నిర్ణయం తీసుకుందని తెలిపారు. జ్ఞానేష్ కుమార్‌ను పదవి నుంచి తప్పించే వరకు విశ్రమించేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా జ్ఞానేష్ కుమార్ వ్యవహార శైలి,పనితీరుపట్లప్రతిపక్ష“ఇండియా” కూటమిఅవిశ్వాసాన్నిప్రకటించిందని రుద్రరాజు పేర్కొన్నారు. పెద్దఎత్తున సమిష్టి పోరాటం చేసి, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించే బాధ్యతలను ప్రతిపక్షాలు తీసుకుంటాయని వెల్లడించారు

## వివాహేతర సంబంధం పంచాయితీ.. పీఎస్లోనే ఫైటింగ్

భద్రాద్రి కొత్తగూడెం కొత్తగూడెంలో త్రీ టౌన్ పోలీస్ స్టేషన్లోనే ఇరువర్గాలు ఘర్షణకు దిగాయి. వివాహేతర సంబంధం వ్యవహారంలో వివాదం మొదలయింది. తొలుత మాటల యుద్ధం జరిగింది. ఆపై ముదిరి పరస్పర దాడులకు దారి తీసింది. ఒకరిపై ఒకరు దాడులు చేసుకుంటూ పీఎస్లోకి ఇరువర్గాలు దూసుకెళ్లాయి. స్టేషన్లోనూ రెండు వర్గాలు పరస్పరం దాడులు చేసుకున్నాయి. త్రీ టౌన్ పోలీసులు అధికశాతం వినాయక నిమజ్జనం బందోబస్తు విధుల్లో వున్నారు. స్టేషన్ లో సిబ్బంది తక్కువగా ఉండటంతో అక్కడే హల్చల్ చేసుకున్నారు. పదుల సంఖ్యలో ఇరువర్గాలు పీఎస్కు చేరుకున్నాయి. అప్రమత్తమైన నైట్ డ్యూటీ కానిస్టేబుళ్లు.. ఇరువర్గాలను చెదరగొట్టారు. ఘర్షణకు పాల్పడిన కొంతమందిని అదుపులోకి తీసుకుని విచారణ చేస్తున్నారు.

# 22 ఏపై బ్యాక్ స్టెప్...

హైదరాబాద్, సెప్టెంబర్ 25, తెలంగాణలో 22ఎ నిషేధిత భూముల వ్యవహారం ఇప్పుడు కేవలం రెవెన్యూ సమస్యగా కాకుండా.. రాజకీయంగా కూడా హాట్‌టాపిక్‌గా మారింది. సొంత భూములు ఉన్నప్పటికీ రిజిస్ట్రేషన్లు జరగక ఇబ్బందులు పడుతున్న బాధితుల ఆవేదనకు తోడు.. బీఆర్ఎస్, బీజేపీ సహా ప్రతిపక్షాల ఆందోళనలు, అసెంబ్లీలో రగడ, ప్రభుత్వంపై వచ్చిన ప్రశ్నలు ఈ వ్యవహారాన్ని మరింత వేడెక్కించాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా తీసుకున్న నిర్ణయం చర్చకు దారితీస్తోంది. ఇంతకాలం కఠినంగా ఉన్న ప్రభుత్వం.. ఇప్పుడు ఎందుకు సడలింపులు ప్రకటించింది? ప్రజా, రాజకీయ ఒత్తిడి పెరగడంతోనే వెనక్కి తగ్గిందా? అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. 22ఎ జాబితాలో ఉన్న భూముల విషయంలో రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో పెద్ద సంఖ్యలో ఆస్తి యజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం గత కొంతకాలంగా చర్చనీయాంశంగా ఉంది. ముఖ్యంగా ఇప్పటికే ప్రభుత్వ అనుమతులతో లేఅవుట్లు వేసుకుని ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి కూడా రిజిస్ట్రేషన్ సమస్యలు ఎదురయ్యాయి. ఈ సమస్యపై అసెంబ్లీలో చర్చ జరిగిన సమయంలో సీఎం రేవంత్‌రెడ్డి 22ఎ సమస్యకు పరిష్కారం చూపేందుకు 12 అంశాలతో కూడిన కార్యాచరణ ప్రణాళికను ప్రకటించారు. అనుమతులు ఉన్న లేఅవుట్లలో పెండింగ్ రిజిస్ట్రేషన్లను పరిశీలించి నిర్ణీత సమయంలో పరిష్కరించే విధానాన్ని తీసుకొస్తామని చెప్పారు. అంటే.. ఇంతకాలం 22ఎ జాబితాలో ఉందనే కారణంతో నిలిచిపోయిన ప్రతి ఆస్తిని ఒకే గాటన చూడకుండా, అనుమతులు ఉన్న లేఅవుట్లను ప్రత్యేకంగా పరిశీలించే దిశగా ప్రభుత్వం అడుగులు వేసినట్టయింది. ఈ అంశాన్ని బీఆర్ఎస్ ప్రభుత్వం మీద రాజకీయంగా పెద్ద ఎత్తున ప్రయోగించింది. 22ఎ జాబితాలో అక్రమాలు జరిగాయని ఆరోపిస్తూ బీఆర్ఎస్ నేతలు జ్యుడీషియల్ విచారణ, వైట్‌పేపర్, నిషేధిత భూముల పూర్తి వివరాలను బహిరంగపరచాలని డిమాండ్ చేశారు. 22ఎ బాధితులతో కేటీఆర్ సమావేశమై ప్రభుత్వం భూ నిషేధిత జాబితాను దుర్వినియోగం చేస్తోందని ఆరోపించారు. ఇవి బీఆర్ఎస్ చేసిన ఆరోపణలు మాత్రమేనని, వాటిపై ప్రభుత్వం భిన్నమైన వివరణ ఇచ్చిందని గమనించాలి. అదే సమయంలో అసెంబ్లీ సమావేశాల సందర్భంగా 22ఎ అంశాన్ని ప్రతిపక్షాలు ప్రధాన అస్త్రంగా తీసుకున్నాయి. బీజేపీ ఎమ్మెల్యేలు కూడా సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ అసెంబ్లీలో నిరసన తెలిపారు. ఇది కేవలం అసెంబ్లీ గోడల మధ్యే ఆగలేదు. 22ఎ జాబితాలో తమ భూములు చిక్కుకోవడంతో రిజిస్ట్రేషన్లు జరగక ఇబ్బందులు పడుతున్న బాధితుల సమస్య కూడా బలంగా ముందుకొచ్చింది. ఒకవైపు ప్రతిపక్షాల విమర్శలు.. మరోవైపు భూముల యజమానుల ఆందోళనలు.. ఇంకోవైపు అసెంబ్లీలో వరుసగా చర్చలు జరగడంతో ప్రభుత్వంపై ఒత్తిడి పెరిగిన వాతావరణం కనిపించింది. ఇదే సమయంలో బీఆర్ఎస్ నిరసనలకు సంబంధించిన పరిణామాలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వంతో ఆ పార్టీ మధ్య రాజకీయ ఘర్షణను మరింత తీవ్రతరం చేశాయి. ప్రభుత్వం మాత్రం దీనిని వెనక్కి తగ్గడంగా కాకుండా.. సమస్యకు శాశ్వత పరిష్కారం చూపే ప్రక్రియగా వివరిస్తోంది. 22ఎ వ్యవహారం అనేక రకాల భూములు, పాత రికార్డులు, కోర్టు వివాదాలు, ప్రభుత్వ భూములు, ప్రైవేట్ పట్టా భూములు, లేఅవుట్లు వంటి అంశాలతో ముడిపడి ఉందని ప్రభుత్వం చెబుతోంది. సీఎం రేవంత్‌రెడ్డి కూడా కొన్ని సందర్భాల్లో మొత్తం సర్వే నంబర్‌ను నిషేధిత జాబితాలో చేర్చడం వల్ల ప్రైవేట్ భూముల యజమానులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని అసెంబ్లీలో వివరించారు. కానీ రాజకీయంగా చూస్తే మాత్రం మరో కథ వినిపిస్తోంది. బాధితుల నుంచి పెరుగుతున్న ఒత్తిడి.. బీఆర్ఎస్, బీజేపీ వంటి ప్రతిపక్షాల ఆందోళనలు.. అసెంబ్లీలో నిరంతర ప్రశ్నలు.. 22ఎ అంశంపై ప్రజల్లో పెరిగిన అసంతృప్తి నేపథ్యంలో ప్రభుత్వం పరిష్కార మార్గాన్ని వేగవంతం చేసిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం ఒక సమస్యను పరిష్కరించేందుకు కొత్త విధానం ప్రకటించిందా? లేక సమస్య తీవ్రత రాజకీయంగా పెరగడంతో నష్టనివారణ చర్యలకు దిగిందా? అనేది ఇప్పుడు తెలంగాణ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రభుత్వం చెప్పే లెక్కల ప్రకారం 22ఎ జాబితాలోని మొత్తం భూములన్నీ ప్రైవేట్ భూములు కావు. అటవీ, ప్రభుత్వ, అసైన్డ్, ఎండోమెంట్, వక్ఫ్, వివాదాస్పద భూములు కూడా అందులో ఉన్నాయి. ప్రస్తుతం తీవ్రంగా చర్చకు వస్తున్నది ప్రైవేట్ పట్టా భూములకు సంబంధించిన సమస్య అని ప్రభుత్వం చెబుతోంది. అందుకే 22ఎ జాబితాలో ఉన్న ప్రతి భూమికి రిజిస్ట్రేషన్ అనుమతి వచ్చేసిందని భావించడం కంటే.. చట్టబద్ధమైన ప్రభుత్వ అనుమతులు ఉన్న లేఅవుట్లు, వాస్తవంగా ప్రైవేట్ యాజమాన్యంలో ఉన్న భూములు, వివాదాస్పద భూములను వేరు చేసి పరిష్కరించే ప్రక్రియ మొదలైందని చూడటం కీలకం. బాధితులు తమ భూములపై హక్కు, రిజిస్ట్రేషన్ కోరుతున్నారు. ప్రతిపక్షాలు ప్రభుత్వాన్ని నిలదీస్తున్నాయి. ప్రభుత్వం మాత్రం పాత రికార్డులు, గత ప్రభుత్వాల నిర్ణయాలు, అధికారుల స్థాయిలో జరిగిన తప్పిదాలను ప్రస్తావిస్తూ పరిష్కార చర్యలను ప్రకటిస్తోంది. అయితే ఒక విషయం మాత్రం స్పష్టంగా కనిపిస్తోంది. 22ఎ సమస్యను ఇకపై పక్కన పెట్టే పరిస్థితి ప్రభుత్వానికి లేదు. సమస్యపై రాజకీయ వేడి పెరగడంతో పాటు ప్రజల నుంచి వచ్చిన ఒత్తిడి కూడా దీనిని ప్రభుత్వ అజెండాలో ముందుకు తెచ్చింది. ఊఓఆం, ఉఊఓఅ, ఆఅఖ వంటి సంస్థల ఆమోదం ఉన్న లేఅవుట్ల పెండింగ్ రిజిస్ట్రేషన్లను పరిష్కరించేందుకు ప్రభుత్వం ప్రకటించిన చర్యలు అందులో భాగంగానే చూడవచ్చు. అందుకే ఇప్పుడు తెలంగాణలో వినిపిస్తున్న ప్రశ్న ఒక్కటే “22ఎపై మొదట ఇంత కఠినంగావ్యవహరించి.. చివరికి సడలింపులు ఎందుకు ఇవ్వాల్సి వచ్చింది? ప్రజా ఆగ్రహం, ప్రతిపక్షాల పోరాటం, బాధితుల ఒత్తిడే ప్రభుత్వాన్నిఈనిర్ణయం వైపు నెట్టాయా?”దీనికి సమాధానం మాత్రం రాబోయే రోజుల్లో కొత్త మార్గదర్శకాలు, వాస్తవంగా ఎన్ని రిజిస్ట్రేషన్లు క్లియర్ అవుతున్నాయి, ఎంతమంది బాధితులకు ఉపశమనం లభిస్తోంది అన్నదానిపై ఆధారపడి ఉంటుంది.

## బాలాపూర్ గణేష్ లడ్డూ వేలం

## 39 లక్షలకు దక్కించుకున్న సామ ప్రణీత్ రెడ్డి






హైదరాబాద్ ఆర్బన్ రియాలిటీ గ్రూప్కి చెందిన 35 ఏళ్ల వ్యాపారవేత్త సామ ప్రణీత్ రెడ్డి, రికార్డు స్థాయిలో రూ. 39,00,000/- (నలభై లక్షల రూపాయలు) వేలంలో వేసి పవిత్రమైన బాలాపూర్ గణేష్ లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్నారు. హైదరాబాద్లోని వనస్థలిపురానికి చెందిన సామ ప్రణీత్ రెడ్డి, ఇటీవల అమెరికా (జూ) నుండి తిరిగి వచ్చి ‘ఆర్బన్ గ్రూప్స్’ పేరుతో తన వ్యాపారాన్ని ప్రారంభించారు.

శుక్రవారం ఉదయం బాలాపూర్ గణేష్ చివరి పూజా కార్యక్రమం అనంతరం క్రేన్ సహాయంతో బాలాపూర్ గణేషుడ్ని మినీ ట్రక్కుపైకి ఎక్కించి? ఉదయం 7గంటలకు గ్రామ ప్రదక్షిణ నిర్వహించారు. ఉదయం 9:00 గంటలకు ప్రదక్షిణ పూర్తి చేసుకుని.. బాలాపూర్ గ్రామ బొడ్రాయి దగ్గరకు గణేష్ విగ్రహాన్ని తీసుకువచ్చారు. . ఉదయం 9:30 గంటలకు ప్రపంచవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన బాలాపూర్ గణేష్ లడ్డూ వేలం పాట కార్యక్రమం ప్రారంభమయింది. లడ్డూ వేలం తర్వాత హుస్సేన్ సాగర్కు బాలాపూర్ గణేష్ ను తరలించారు. 18 కిలోమీటర్లపాటు బాలాపూర్ గణేష్ శోభాయత్ర కొనసాగింది. . ఖైరతాబాద్ గణేశుడి తర్వాత భాగ్యనగరంలో అందరి దృష్టినీ ఆకర్షించేది బాలాపూర్ గణేశుడి లడ్డూ వేలం పాట. ఇక్కడి లంబోదరుడి చేతిలో ఉండే లడ్డూ వేలం పాటతో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తుంటోంది. లడ్డూను ఎవరు దక్కించుకుంటే వారింట సిరిసంపదలు కలుగుతాయని భక్తుల విశ్వాసం. అందుకే గణేశుడి లడ్డూ వేలం పాట కోసం సర్వత్రా ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తుంటారు. గతంలో లడ్డూ దక్కించుకున్న 32 మందితో పాటు ఈసారి కొత్తగా 8 మంది భక్తులు వేలంలో పాల్గొన్నారు.

## లోకేష్ కలిసినందుకే ఉద్యోగాలు ఇచ్చేసారు అంబటి

గుంటూరు డీఎస్సీ నియామకాల్లో షాకింగ్ విషయాలు వెలుగులోకి వస్తున్నాయని మాజీమంత్రి అంబటి రాంబాబు అన్నారు. స్పోర్ట్స్ కోటాలో అనర్హులకి.. కనీసం టెట్ కూడా రాయకుండానే లోకేష్ను కలిసినందుకు దాదాపు 370 మందికి ఉద్యోగాలు ఇచ్చేశారు. ఇలా ఉద్యోగాలు ఇచ్చేస్తే కష్టపడి చదవడం ఎందుకు? ఈ అక్రమాల్ని ప్రశ్నిస్తూ నిరసనలు తెలిపితే మమ్మల్ని రౌడీలు అంటున్నారు. మా వాళ్లపై రౌడీషీట్లు ఓపెన్ చేస్తున్నారుని ఆరోపించారు.

## తక్షణ చర్యలు తీసుకుంటున్నాం
## దుర్గగుడి కొండ చెరియలు విరిగిన ఘటన మంత్రి ఆనం



విజయవాడ దుర్గగుడి కొండచరియలు విరిగిపడిన ఘటనపై మంత్రి ఆనం రామ్ నారాయణ రెడ్డి స్పందించారు. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.మంత్రి మాట్లాడుతూ భక్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా తక్షణ చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

## కోస్ట్ టు కోస్ట్ వాణిజ్య కారిడార్ ఏర్పాటును పరిశీలించండి

### గుజరాత్ లో టిటిడి ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయ నిర్మాణానికి భూమి కేటాయించాలని కోరిన లోకేష్
### విజయవాడ ఉత్సవ్ కు రావాల్సిందిగా మంత్రి లోకేష్ ఆహ్వానం
### గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తో ఏపీ మంత్రి నారా లోకేష్ భేటీ

గాంధీనగర్ (గుజరాత్): గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తో ఏపీ విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ గాంధీనగర్ లో భేటీ అయ్యారు. తీరప్రాంత రాష్ట్రాల వృద్ధి, పారిశ్రామిక నియంత్రణ సడలింపు, ఆర్థిక సంస్కరణలు వంటి కీలక జాతీయ విధాన చర్చల్లో ఆంధ్రప్రదేశ్, గుజరాత్ ఏకతాటిపై ఉండాలని కోరారు. పశ్చిమ తీరంలోని గుజరాత్, తూర్పు తీరంలో గేట్‌వేగా ఉన్న ఆంధ్రప్రదేశ్ సమన్వయంతో ముందుకు సాగితే సముద్ర, పోర్టుల ఆధారిత పరిశ్రమ పెద్దఎత్తున అభివృద్ధి సాధిస్తుందన్నారు. గుజరాత్ మోడల్ సముద్ర రవాణా అభివృద్ధిలో భాగంగా రామాయపట్నం, మచిలీపట్నం, మూలపేట నాన్-మేజర్ పోర్టులను ఏపీ అభివృద్ధి చేస్తోందన్నారు. ప్రైవేట్ పోర్టు కన్సెషన్లు, పోర్టుల ఆధారిత పారిశ్రామికీకరణ (ఖ.ఎఱ) లో ఉత్తమ పద్ధతులను పంచుకోవడానికి ద్వైపాక్షిక లాజిస్టిక్స్, వాణిజ్య కారిడార్ ఆవశ్యకతను మంత్రి లోకేష్ వివరించారు. గుజరాత్ లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గిఫ్ట్ సిటీ ఫ్రేమ్‌వర్క్ ను ఆదర్శంగా తీసుకొని నూతన రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ లో వైజాగ్, అమరావతి ప్రాంతాల్లో పెద్దఎత్తున పారిశ్రామిక అభివృద్ధికి శ్రీకారం చుట్టినట్లు మంత్రి లోకేష్ చెప్పారు. దేశంలో అంతర్జాతీయ ఆర్థిక సేవలు, ఆవిష్కరణలకు గిఫ్ట్ ఎకూఆ ల్యాండ్ మార్క్ గా నిలిచిందని కొనియాడారు. అదే తరహాలో విశాఖపట్నం, అమరావతిలో ఆధునిక బిజినెస్ డిస్ట్రిక్ట్ లను అభివృద్ధి చేయడానికి ఏపీ అమలుచేస్తున్న వ్యూహాలను వివరించారు. గిఫ్ట్ సిటీలోని సింగిల్-విండో క్లియరెన్స్, డెవలపర్ ప్రోత్సాహకాలు, నియంత్రణ నిర్మాణాలపై ద్వైపాక్షిక పరిజ్ఞాన మార్పిడికి మద్దతు అందించాలని కోరారు. ఏపీలో సెమికండక్టర్ ట గ్రీన్ ఎనర్జీ ఎకోసిస్టమ్ ను అభివృద్ధి చేస్తూ పారిశ్రామిక సప్లయ్ చైన్ తో అనుసంధానిస్తున్నామని తెలిపారు. గ్రీన్ హైడ్రోజన్ (కాకినాడ హబ్), పారిశ్రామిక స్మార్ట్ సిటీలు (కొప్పర్తి, ఓర్వకల్లు), టెక్నాలజీ వర్క్‌ఫోర్స్ తయారీతో ఏపీ ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతోందని చెప్పారు. అక్టోబర్ 11 నుండి 20 వరకు పున్నమి ఘాట్ వేదికగా జరగనున్న విజయవాడ ఉత్సవ్ కు హాజరు కావాల్సిందిగా గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆహ్వానించారు. గోదావరి పుష్కరాల ప్రాముఖ్యతను తెలియజేస్తూ 2027 గోదావరి పుష్కరాలకు రావాల్సిందిగా గుజరాత్ సీఎంను కోరారు. గుజరాత్‌లో టిటిడి ఆధ్వర్యాన శ్రీవారి ఆలయ నిర్మాణం చేపట్టాలని భావిస్తున్నామని, ఇందుకు అవసరమైన భూమి కేటాయించాల్సిందిగా మంత్రి లోకేష్ విజ్ఞప్తి చేశారు. మంత్రి లోకేష్ వెంట రాజ్యసభ సభ్యుడు సానా సతీష్ ఉన్నారు.

## సత్తుపల్లిలో మతసామరస్యం వెల్లివిరిసిన వేళ



సత్తుపల్లి : సత్తుపల్లి హనుమాన్ నగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయ కమిటీ, హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణపతి నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో ఘనంగా ముగిశాయి. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలం కార్యక్రమానికి భక్తుల నుంచి విశేష స్పందన లభించింది. వేలంలో మొదటి లడ్డూను ఎస్కే బాజీ?రజియా రూ.20 వేలకు దక్కించుకోగా, రెండవ లడ్డూను రూ.10 వేలకు ఎస్కే నాగూరు దంపతులు దక్కించుకున్నారు. లడ్డూ వేలంలో పాల్గొని ఉత్సవాలకు సహకరించిన విజేతలను దేవాలయ కమిటీ సభ్యులు, హనుమాన్ యూత్ కమిటీ సభ్యులు అభినందించి లడ్డూలను అందజేశారు. ఈ దైవ కార్యక్రమానికి, నిత్య అన్నప్రసాద వితరణకు సహకరించిన భక్తులకు, దాతలకు, ప్రజలందరికీ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ నగర్ కమిటీ సభ్యులు, కాలనీవాసులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## తూప్రాన్‌లో మావోయిస్టు లేఖ కలకలం..ఇద్దరు అరెస్ట్




మెదక్ సెప్టెంబర్ 25 : మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయం ముందు ఎర్రబట్టపై మావోయిస్టు హెచ్చరికలు రాసినా కేసులో తూప్రాన్ మండలానికి చెందిన ఇద్దరు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ మేరకు శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎస్పీ శ్రీనివాసరావు వివరాలను వెల్లడించారు. గత 16వ తేదీన మేడారం సమ్మక్క- సారక్క దేవాలయంలో రేవంత్ రెడ్డి పర్యటన నేపథ్యంలో అక్కడ కూడా మావోయిస్టు హెచ్చరికలతో పాటు కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రభుత్వ నుంచి స్పందన రాకపోవడంతో తిరిగి తూప్రాన్ పోలీస్ స్టేషన్, మున్సిపల్ కార్యాలయానికి ఎర్ర ఎర్రబట్టపై హెచ్చరికల కరపత్రాన్ని నిందితులు కట్టారని ఎస్పీ తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని విచారించగా సోషల్ మీడియా, ఫ్యాన్ కోసం డబ్బు సంపాదనే ధ్యేయంగా మావోయిస్టు పేరును వాడుకోవడానికి తూప్రాన్ మండలం నాగులపల్లికి చెందిన మధు, చింతకింది శ్రీధర్ పథకం వేసినట్లు తెలిపారు. నిందితులను అరెస్ట్ చేసి శుక్రవారంకోర్టులో హాజరు పరిచామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ డిఎస్పి నరేంద్ర గౌడ్, ఎస్సై గంగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాలలో విద్యార్థినులను కరిచిన ఎలుకలు

జనగాం పాలకుర్తి నియోజకవర్గంలో దారుణం జరిగింది. గురుకుల పాఠశాలలో 14 మంది విద్యార్థినులను ఎలుకలు కరిచాయి. పాలకుర్తి మండల కేంద్రంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో రాత్రి ఎలుకలు కరవడంతో విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారు. చేతులు, కాళ్లపై ఎలుకలు కరవడంతో అస్వస్థతకు గురైన విద్యార్థినులను చికిత్స నిమిత్తం సిబ్బంది ఆసుపత్రికి తరలించారు.

## ప్రజల ధనానికి పూర్తి రక్షణే ప్రకాశం పోలీసుల ప్రధాన లక్ష్యం
### ఏటీఎంల వద్ద భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక తనిఖీలు

ప్రకాశం ,ప్రజల సొమ్ము, బ్యాంకింగ్ లావాదేవీలకు భద్రత కల్పించడమే లక్ష్యంగా ప్రకాశం జిల్లా పోలీసులు ఏటీఎం కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.ఏటీఎం కేంద్రాల్లో ఏర్పాటు చేసిన అఆఊ కెమెరాలు, అలారం వ్యవస్థలు, భద్రతా సిబ్బంది, లైటింగ్, ప్రవేశ?నిష్క్రమణ మార్గాలు తదితర భద్రతా అంశాలను పోలీసులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అనుమానాస్పద వ్యక్తులు లేదా కార్యకలాపాలు కనిపించినప్పుడు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఏటీఎం నిర్వాహకులు, బ్యాంకు సిబ్బందికి సూచించారు.అదేవిధంగా ఏటీఎం కేంద్రాల పరిసరాల్లో రాత్రి వేళల్లో పోలీసుల గస్తీ, నిఘా మరింత పెంచాలని సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. ప్రజలు ఏటీఎంల వద్ద అప్రమత్తంగా ఉండాలని, తమ ఏఓ ఖఎఔ, ూఖ, అఎఎ వంటి బ్యాంకింగ్ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులతో పంచుకోవద్దని పోలీసులు అవగాహన కల్పించారు.

## ఖైరతాబాద్ బడా గణేశుడి వద్ద బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన సీపీ వీసీ సజ్జనర్

హైదరాబాద్ నగరంలో వినాయక నిమజ్జనోత్సవాలు, శోభాయాత్రను అత్యంత ప్రశాంత వాతావరణంలో, వైభవంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ తరఫున అన్ని రకాల పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు నగర పోలీస్ కమిషనర్ శ్రీ వీసీ సజ్జనర్ తెలిపారు. ఖైరతాబాద్ బడా గణేశ్ నిమజ్జన సన్నాహాలను శుక్రవారం ఆయన ఉన్నతాధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.అంతకుముందు పోలీస్ అధికారులతో కలిసి బడా గణేశుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం సీపీ మీడియాతో మాట్లాడుతూ.. ఖైరతాబాద్ మహాగణపతి నిమజ్జనంతో పాటు, బాలాపూర్ నుంచి హుస్సేన్‌సాగర్ వరకు సాగే ప్రధాన శోభాయాత్ర నిర్విఘ్నంగా సాగేలా చర్యలు చేపట్టామన్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు జీహెచ్ఎంసీ, విద్యుత్, జలమండలి సహా అన్ని ప్రభుత్వ విభాగాలతో సమన్వయం చేసుకుంటూ ముందస్తు ప్రణాళికతో ముందుకెళ్తున్నట్లు వివరించారు. బందోబస్తు నిమిత్తం దాదాపు 20 వేల మంది సిబ్బందిని విధుల్లోకి దించినట్లు వెల్లడించారు. శోభాయాత్రను నిరంతరం పర్యవేక్షించేందుకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నామని పేర్కొన్నారు. ఊరేగింపు సాగే ప్రధాన మార్గాల్లోని దాదాపు 10 వేల సీసీ కెమెరాలను బంజారాహిల్స్‌లోని కమాండ్ కంట్రోల్ సెంటర్ (టీజీఐసీసీసీ)కు అనుసంధానించామని, అక్కడి నుంచే అధికారులు నిఘా ఉంచుతారని తెలిపారు. మహిళలు, యువతుల భద్రతకు పెద్దపీట వేస్తూ మూడు షిఫ్టుల్లో 26 'షీ-టీమ్స్' బృందాలు రద్దీ ప్రాంతాల్లో నిరంతరం విధుల్లో ఉంటాయన్నారు. నిమజ్జనోత్సవం సందర్భంగా నగర ట్రాఫిక్ విభాగం ఎప్పటికప్పుడు జారీ చేసే ట్రాఫిక్ మార్గదర్శకాలను ప్రజలు గమనిస్తూ, అందుకు అనుగుణంగా తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని సూచించారు. నిమజ్జన పర్వాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా ముగించేందుకు పోలీసు యంత్రాంగం నిరంతరం శ్రమిస్తోందని.. నగర ప్రజలంతా శాంతియుత వాతావరణంలో, ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకోవాలని సీపీ సజ్జనార్ పిలుపునిచ్చారు.

## పలు జిల్లాల్లో భారీ వర్షాలు

అమరావతి తీవ్రవాయుగుండం ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. వర్షాల ప్రభావంతో శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాల్లోని విద్యాసంస్థలకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సెలవులు ప్రకటించింది. విశాఖపట్నం నగరంలో 24 గంటల్లో 240 మిల్లీమీటర్ల భారీ వర్షపాతం నమోదైంది: ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా 300 మిల్లీమీటర్ల భారీ వర్షం కురిసింది. ప్రసాదంపాడు వద్ద చెన్నై-కోల్కతా జాతీయ రహదారిపై వరద నీరు చేరడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది.

## అంగన్వాడీ టీచర్ బండారి ఉమా మహేశ్వరి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ మంత్రి, సత్యవతి రాథోడ్



కురవి: డోర్నకల్ నియోజకవర్గం కురవి మండలానికి చెందిన అంగన్వాడీ టీచర్ బండారి ఉమ మహేశ్వరి గారు ఇటీవల మృతి చెందగా, మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ సత్యవతి రాథోడ్ నేడు వారి నివాసానికి చేరుకున్నారుఈ సందర్భంగా బండారి ఉమ మహేశ్వరి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు,అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలిపారు, మహేశ్వరి మృతి పట్ల విచారం వ్యక్తం చేస్తూ, వారి కుటుంబానికి అన్ని విధాలా అండగా ఉంటామని భరోసా కల్పించారుఈ కార్యక్రమంలో కురవి మండల బీఆర్ఎస్ నాయకులు ఐలి నరహరి గౌడ్, బోడ శ్రీను నాయక్, బాదే నాగయ్య తదితరులు పాల్గొన్నారు

## అలుగు ఉధృతి.. ఆగిన రాకపోకలు.. అవస్థల్లో ప్రజలు

కృష్ణా జిల్లా తిరువూరు మండలం మునుకుళ్ల గ్రామ శివారులోని శివాలయం వద్ద రోడ్డుపై అలుగు ప్రవాహం ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో ఊటుకూరు? తిరువూరు మధ్య శివారు గ్రామాలకు రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడి, రాకపోకలు నిలిచిపోయాయి. అలుగు ప్రవాహం ప్రమాదకరంగా ప్రవహిస్తున్నప్పటికీ, తప్పనిసరి పరిస్థితుల్లో స్థానికులు రాకపోకలు సాగిస్తున్నారు. ముఖ్యంగా చంటిబిడ్డలతో ఆస్పత్రికి వెళ్లాల్సిన తల్లులు ప్రవాహంలోనే వెళ్లాల్సిన పరిస్థితి నెలకొంది.

## బుడమేరు ను పరిశీలించిన ఎమ్మెల్యే రాము

గుడివాడ నందివాడలో బుడమేరుకు వరద ఉధృతి, .పుట్లగుంట వంతెన వద్ద ప్రవాహాన్ని ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పరిశీలించారు. ఎగువ నుంచి భారీ వరద వస్తోంది. .అడుగు పై నుంచి నీరు ప్రవహిస్తుంది. వరదతో పాటు గుర్రపుడెక్క భారీగా కొట్టుకొస్తుంది. మూడు ప్రొక్లైనర్లతో గుర్రపుడెక్క తొలగింపు పనులు జరుగుతున్నాయి. వరద కొల్లేరులోకి సాఫీగా వెళ్లేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులతో అన్నారు. ద్విచక్ర వాహనం, ట్రాక్టర్లపై రైతులతో ఎమ్మెల్యే కలిసి పంట పొలాల పరిశీలన చేసారు. వెయ్యి ఎకరాల్లో పంట ముంపునకు గురైయింది. గత వరద తీవ్రత దృష్టిలో పెట్టుకుని ముందే అప్రమత్తం చేశాం. రేపటికి పరిస్థితి అదుపులోకి వస్తుంది - పరివాహక ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

## ఐఎంఏ హాల్లో 'మీకోసం' ప్రజా సమస్యల పరిష్కార వేదిక
## కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ

కృష్ణా ప్రజల సమస్యలను నేరుగా తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకునే ఉద్దేశంతో నిర్వహించిన 'మీకోసం ? ప్రజా సమస్యల పరిష్కార వేదిక' కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పాల్గొన్నారు. గుడివాడ ఐఎంఏ హాల్లో నిర్వహించిన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుంచి ప్రజలు హాజరై తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. భూ సమస్యలు, పింఛన్లు, ఇళ్ల స్థలాలు, రెవెన్యూ, విద్య, వైద్యం తదితర అంశాలకు సంబంధించిన వినతులను ప్రజలు అధికారులకు అందజేశారు. ప్రజల నుంచి స్వీకరించిన ప్రతి అర్జీని పరిశీలించి, నిబంధనల మేరకు పరిష్కరించేందుకు సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించినట్లు సమాచారం. ప్రజలకు ప్రభుత్వ సేవలు, ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను మరింత చేరువ చేయడమే 'మీకోసం' కార్యక్రమం ఉద్దేశమని అధికారులు తెలిపారు

## రోడ్డు భద్రతకు తెలంగాణ కొత్త దిశ: TG-TMARSతో సురక్షిత ప్రయాణానికి బలమైన పునాది

(హెచ్.ప్రతాప్)

తెలంగాణ ప్రభుత్వం ట్రాఫిక్ నిర్వహణ, రహదారి భద్రత, రైల్వే భద్రతను మరింత సమర్థవంతంగా అమలు చేయడానికి లితెలంగాణ ట్రాఫిక్ మేనేజ్‌మెంట్, రోడ్ అండ్ రైల్ సేఫ్టీ బ్యూరో (TG-TMARS)లిను ఏర్పాటు చేయడం ఒక దూరదృష్టితో కూడిన నిర్ణయంగా చెప్పవచ్చు. రహదారి ప్రమాదాలు పెరుగుతున్న నేటి పరిస్థితుల్లో ట్రాఫిక్ నియంత్రణ, ప్రమాదాల నివారణ, అత్యవసర స్పందన వ్యవస్థలను ఒకే వేదికపైకి తీసుకురావడం ద్వారా ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది.

ఇప్పటివరకు ట్రాఫిక్ విభాగాలు వివిధ కమిషనరేట్లు, జిల్లాల్లో పనిచేస్తున్నప్పటికీ, రాష్ట్రవ్యాప్తంగా ఒకే విధమైన ప్రమాణాలు, సాంకేతికత, శిక్షణ, డేటా విశ్లేషణకు కేంద్రకృత వ్యవస్థ లేకపోవడం ఒక ప్రధాన సవాలుగా ఉండేది. TG-TMARS ఆ లోటును భర్తీ చేస్తూ ట్రాఫిక్ నియంత్రణ నుంచి ప్రమాదాల దర్యాప్తు వరకు అన్ని అంశాలను సమన్వయం చేయనుంది.

ఈ నిర్ణయంలో అత్యంత ప్రశంసనీయమైన అంశం రోడ్ క్రాష్ రెస్పాన్స్ ఆఫీసర్ వ్యవస్థను ప్రతి పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేయడం. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించి, క్షతగాత్రులను "గోల్డెన్ అవర్"లో ఆసుపత్రికి తరలించడం వల్ల అనేక ప్రాణాలను కాపాడే అవకాశం ఉంది. భారతదేశంలో రోడ్డు ప్రమాదాల అనంతరం సమయానికి వైద్యం అందక మరణించే వారి సంఖ్య ఆందోళనకరంగా ఉన్న నేపథ్యంలో ఈ చర్య ఎంతో ప్రయోజనకరంగా మారవచ్చు.

అలాగే ఈ–చలాన్లు, ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ రికగ్నిషన్, స్పీడ్ డిటెక్షన్ పరికరాలు, రియల్ టైమ్ మానిటరింగ్ వంటి సాంకేతిక పరిజ్ఞానాలను విస్తృతంగా వినియోగించడం ద్వారా ట్రాఫిక్ ఉల్లంఘనలను నియంత్రించవచ్చు. మద్యం సేవించి వాహనాలు నడపడం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, సీటు బెల్ట్ ధరించకపోవడం, ఓవర్ స్పీడ్, రాంగ్ సైడ్ డ్రైవింగ్ వంటి ప్రమాదకర అలవాట్లపై మరింత కఠిన చర్యలు తీసుకునే అవకాశం కలుగుతుంది.

ప్రత్యేకంగా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, ఔటర్ రింగ్ రోడ్‌లపై ప్రత్యేక హైవే పెట్రోలింగ్ యూనిట్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చు. ప్రమాదం జరిగిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే, ప్రమాదాన్ని ముందే నివారించడం ఉత్తమమైన వ్యూహం. TG-TMARS ఆ లక్ష్యాన్నే ముందుకు తీసుకెళ్తున్నట్లు కనిపిస్తోంది.

అయితే ఈ వ్యవస్థ విజయవంతం కావాలంటే కేవలం పోలీసు శాఖ ప్రయత్నాలు సరిపోవు. ప్రజల్లో ట్రాఫిక్ క్రమశిక్షణ పెరగాలి. ట్రాఫిక్ నియమాలను పాటించడం పౌర బాధ్యతగా మారాలి. సాంకేతిక పరిజ్ఞానం, సమర్థవంతమైన అమలు, ప్రజల సహకారం ఈ మూడు కలిసొస్తేనే రహదారులు మరింత సురక్షితమవుతాయి.

TG-TMARS ఏర్పాటు కేవలం ఒక పరిపాలనా సంస్కరణ కాదు. ఇది ప్రతి పౌరుడి ప్రాణ భద్రతను కేంద్రంగా ఉంచిన ఆధునిక ఆలోచన. తెలంగాణ ఈ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయగలిగితే, దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఇది ఆదర్శంగా నిలిచే అవకాశం ఉంది. సురక్షిత ప్రయాణం ప్రతి పౌరుడి హక్కు. ఆ హక్కును వాస్తవంగా మార్చే దిశగా TG-TMARS ఒక సాహసోపేతమైన ముందడుగు.

## బాపూజీ జయంతి కమిటీ సభకు వైస్ చైర్మన్లు గా తిరందాస్ యాదగిరి



హైదరాబాద్ సెప్టెంబర్ 25: బాపూజీ జయంతి కమిటీ సభకు వైస్ చైర్మన్లు గా నేషనల్ ప్రెసిడెంట్ తిరందాస్ యాదగిరి వైస్ ప్రెసిడెంట్ గా గోలి వినోద్ కుమార్ లు నియమియులైనారు.ఈ సందర్భంగా ప్రభుత్వానికి హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు ప్రత్యేకంగా బి.సి. సంక్షేమ ఉ రవాణా శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గారికి, పద్మశాలి కార్పొరేషన్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ కు కృతజ్ఞతలు టిలిపారు.27వ తేదీ ఉదయం 11 గంటలకు జరిగే బాపూజీ జయంతి వేడుకలకు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

## బిసిఎస్సీ,ఎస్టీ,హాస్టళ్ల సిబ్బందిని పెంచాలి ఉపముఖ్యమంత్రితో బి.సి నేతలు చర్చలు



హైద్రాబాద్ సెప్టెంబర్ 25 బిసి ఎస్సీ,ఎస్టీ, కాలేజి హాస్టళ్లలో సరిపోను సిబ్బంది లేక మరియు సీట్లు సరిపోక 10 లక్షల మంది విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమీక్షించి పరిస్థితులు మెరుగుపర్చాలని జాతీయ బి.సి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో డిప్యూటీ చీఫ్ మినిస్టర్ భట్టి విక్రమార్కను కలిసి చర్చలు జరిపారు. ఈ చర్చలలో రాష్ట్ర బి.సి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నీల వెంకటేష్, బి.సి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పగిళ్ల సతీష్, రాష్ట్ర బి.సి సంఘం అధ్యక్షులు సి. రాజేందర్ మరియు బి.సి నాయకులు అంజి గౌడ్, నరేష్ గౌడ్, శివ కుమార్ యాదవ్, బలరాం, కె. వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో బస్ గుర్తుకు వోటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలి జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్



ఆసిఫాబాద్ ఆర్టీసీ విలీనం,కార్మిక హక్కులు ఎంప్లాయిస్ యూనియన్ తోనే సాధ్యమని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బోగే ఉపేందర్ అన్నారు.శుక్రవారం రోజున ఆసిఫాబాద్ డిపోలో ఎంప్లాయిస్ యూనియన్(ఎంయు) ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల నిర్లక్ష్యం వలన ఆర్టీసీ నష్టాల్లోకి వెళ్లిందని అన్నారు,ఎన్నికల్లో ఆర్టీసీ కార్మికుల సమస్యలు పరిష్కరించి,విలీనం చేస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు సంవత్సరాల్లో కార్మికులను మోసం చేసిందని అన్నారు,ఇప్పటికైనా ఆర్టీసీ కార్మికులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని అన్నారు,ఆర్టీసీ కార్మిక హక్కులు ఇఉ తోనే సాధ్యమని అన్నారు.ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం,కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని,అధికారుల వేధింపులు తగ్గిస్తామని,పీఆర్సీ డబ్బులు పెండింగ్లో ఉన్న ,అలూ డబ్బులు ఇప్పిస్తామని అన్నారు. బ్రెడ్ విన్నర్స్ స్కీం కింద ఉద్యోగులను రెగ్యులర్ చేసిన ఘనత ఎంప్లాయిస్ యూనియన్ దే అని అన్నారు,డిపోలో కార్మికుల సమస్యలు పరిష్కారం చేసిన ఘనత ఇఉ దేనని,ఎన్నికలలో కార్మికులు బస్ గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుచున్నాము,2017,2021 ఖలీల బకాయిలు ఉద్యోగులకు ఇప్పించిన ఘనత ఎంప్లాయిస్ యూనియన్ అని అన్నారు,అలాగే 2025 కు సంబంధించి మెరుగైన వేతన సవరణ చేస్తామని,గ్యారేజీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం.ఆర్టీసీ సంస్థ పరిరక్షణ కోసం ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తాం,డ్రైవర్, కండక్టర్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని,అలూ డబ్బులు ఇప్పిస్తామని,గ్యారేజీ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం ఆర్టీసీ సంస్థ పరిరక్షణ కోసం ఆర్టీసీ కార్మికుల సమస్యలను ఎప్పటికప్పుడు యాజమాన్యం దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కరిస్తాం,కార్యక్రమంలో ఎంఇఉ జిల్లా అధ్యక్షుడు టి. దివాకర్, ఇఉ డిపో సెక్రటరీ ఏల్పుల అశోక్,వర్కింగ్ ప్రెసిడెంట్ ఖీఖ సింగ్, రీజినల్ సహాయ కార్యదర్శి రఫిక్,గ్యారేజీ కార్యదర్శి రవికుమార్లతోపాటు తదితరులు పాల్గొన్నారు

## మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులను అరికట్టాలి





కరీంనగర్ సెప్టెంబర్ 25 భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కరీంనగర్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు మంకమ్మతోటలోని వాణేశ్వరి డిగ్రీ ఉమెన్స్ కళాశాలలో మహిళలు, బాలికలపై జరుగుతున్న దాడులను అరికట్టాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.స్ ఫ్ ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు శ్రీరాముల సంజన మాట్లాడుతూ.. 80 ఏళ్ల స్వతంత్ర భారతదేశంలో రోజురోజుకూ మహిళలకు రక్షణ కరువవుతోందని అన్నారు. మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు ఉన్నప్పటికీ అవి కేవలం కాగితాలకే పరిమితమవుతున్న పరిస్థితి దేశంలో కనిపిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలపై దాడులు రోజురోజుకూ పెరుగుతున్నప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మహిళా రక్షణ చట్టాలను పకడ్బందీగా అమలు చేయడంలో విఫలమవుతున్నాయని విమర్శించారు.దేశంలో ప్రతిరోజూ ఏదో ఒక చోట మహిళలు, బాలికలపై దాడులు జరుగుతున్నాయని, ఇటువంటి ఘటనలు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు మరింత కఠినమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఇటీవల బీహార్‌లో మైనర్ బాలికపై జరిగిన దాడి, ఢిల్లీలో మైనర్ బాలికపై జరిగిన అత్యాచారం, హత్య ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొన్నారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్రంలోని గోదావరిఖనిలో మహిళపై జరిగిన హత్య ఘటన కూడా కలవరపరిచిందన్నారు.గత కొంతకాలంగా మహిళలు, బాలికలపై వరుసగా దాడులు జరుగుతున్నప్పటికీ ప్రభుత్వాలు వాటిని అరికట్టేందుకు సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన "బేటీ బచావో".. బేటీ పడావో" నినాదం కేవలం ప్రచారానికే పరిమితం కాకుండా, మహిళలు మరియు బాలికలకు భద్రత కల్పించేలా ఆచరణలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలను అరికట్టేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే మహిళా రక్షణ చట్టాలను, సంబంధిత ప్రత్యేక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. మహిళలపై నేరాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని, మహిళా రక్షణ చట్టాలపై క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించేలా ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు.మహిళలకు, బాలికలకు భద్రత కల్పించే వరకు ఎస్ఎఫ్ఐ నిరంతరం పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో నాయకురాళ్లు రమ్య, శృతి, శిరీష, స్వాతి, శ్రీజ, తేజ, తేజస్విని, చరణ్య తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి



హుజురాబాద్ బిజెపి హుజురాబాద్ పట్టణ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున పండిత్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారి జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి మొక్కులు నాటారు.

మొక్కలు నాటారు.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజురు మాట్లాడుతూ, పండిట్ దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారు దేశం కోసం, సమాజం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన మహనీయుడని అన్నారు. భారతీయ జనసంఘ్‌కు ఆయన అందించిన సేవలు, పార్టీ సిద్ధాంతాల నిర్మాణంలో ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారు ప్రతిపాదించిన "ఏకాత్మ మానవవాదం" భారతీయ జీవన విధానం, సంస్కృతి, విలువలకు అనుగుణంగా సమాజంలోని ప్రతి వ్యక్తి సమగ్ర అభివృద్ధిని లక్ష్యంగా చేసుకున్న గొప్ప ఆలోచనా విధానమని తూర్పాటి రాజు తెలిపారు.సమాజంలోని చివరి వ్యక్తి వరకు అభివృద్ధి ఫలాలు చేరాలనే "అంత్యోదయ" సిద్ధాంతాన్ని దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారు దేశానికి అందించారని అన్నారు. పేదలు, బలహీన వర్గాలు, అణగారిన ప్రజల సంక్షేమమే నిజమైన ప్రజాసేవకు ప్రామాణికమని ఆయన చూపించిన మార్గంలో ప్రతి బీజేపీ కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ గారు దీన్ దయాళ్ ఉపాధ్యాయ గారి అంత్యోదయ స్ఫూర్తిదాయకంగా పేదలకు ఇళ్లు, ఉచిత వైద్యం,ఉచిత రేషన్,బ్యాంకు ఖాతాలు, గ్యాస్ కనెక్షన్లు, మరుగుదొడ్లు, తాగునీరు, రైతులకు సంక్షేమ పథకాలు వంటి అనేక కార్యక్రమాల లక్ష్యం సమాజంలోని చివరి వ్యక్తిని అభివృద్ధిలో భాగస్వామ్యం చేయడమే లక్ష్యంగా భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలియజేశారు .దీన్‌దయాళ్ ఉపాధ్యాయ గారి ఆశయాలు నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకమని, ఆయన సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు సమాజంలోని పేదలు, సామాన్య ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని తూర్పాటి రాజు అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు,జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్ పట్టణ ప్రధాన కార్యదర్శులు తిప్పబత్తిని రాజు గంట సంపత్ 23వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీ దుర్గ పట్టణ ఉపాధ్యక్షులు ఇల్లందుల ప్రణీత్ పట్టణ కార్యదర్శులు కుసుమ సమ్మయ్య బోడిగె రాధా బోరగాల సారయ్య నీలం రవీందర్ గంధం అనిల్ పురాణం శ్రీనివాస్ తూర్పాటి రామచంద్రం పర్లం విజయ్ తూర్పాటి రాజ్ కుమార్ తూర్పాటి రమేష్ భూతం సాయిరాం తూర్పాటి ఐలయ్య తూర్పాటి సురేష్ తూర్పాటి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## అధ్యాపకుడు ఎ. కపిల్‌కు విశిష్ట సాహిత్య పురస్కారాలు?

ఉట్నూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల తెలుగు ఉపన్యాసకులు, యువ కవి ఎ. కపిల్‌ను వరుస సాహిత్య పురస్కారాలు వరించాయి. ఇటీవల వివిధ సాహితీ సంస్థలు నిర్వహించిన రాష్ట్ర, జాతీయ స్థాయి కవితల పోటీల్లో ఆయన విశేష ప్రతిభ కనబరిచి నిర్వాహకుల ప్రశంసలు అందుకున్నారు. ?తెలుగు కళారత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ, ఉషోదయ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన పోటీలలో మహాకవి గుర్రం జాషువా జయంతిని పురస్కరించుకుని రాసిన కవితకు గాను 'ప్రథమ విజేత'గా నిలిచి 'గుర్రం జాషువా సేవా సౌరభం' బిరుదును దక్కించుకున్నారు. అలాగే డాక్టర్ బోయి భీమన్న జయంతి సందర్భంగా నిర్వహించిన పోటీల్లో చక్కని కవితా శిల్పంతో అలరించినందుకు 'డాక్టర్ బోయి భీమన్న చైతన్య దీప్తి' బిరుదుతో పాటు ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. ?దీంతో పాటు, మహాకవి శ్రీ గురజాడ వెంకట అప్పారావు జయంతిని పురస్కరించుకుని ఆర్గనైజేషన్ ఆఫ్ గ్లోబల్ యునైటెడ్ టీచర్స్ (ఒౡఉ) ? సాహితీ విభాగం నిర్వహించిన ఆన్‌లైన్ కవితా పోటీలలో విశేష ప్రతిభ కనబరిచినందుకు గాను ఎ. కపిల్‌కు ప్రత్యేక ప్రశంసా పత్రం లభించింది. ఒౡఉ సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వి. రాఘవరావు, రాష్ట్ర కార్యదర్శి కె. శంకర్ రావు, మహిళా విభాగం బాధ్యులు పి. వి. ఎం. నాగ జ్యోతి, గంపల బి. వి. గంగాభవాని ఆయన విలువైన సాహితీ సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. ?కళాశాల తెలుగు ఉపన్యాసకుడు ఎ. కపిల్‌కు ఇటువంటి ప్రతిష్ఠాత్మక బిరుదులు, ప్రశంసా పత్రాలు లభించడం కళాశాలకే ఎంతో గర్వకారణమని ప్రిన్సిపాల్ టి. ప్రతాప్ సింగ్ కొనియాడారు. బోధనతో పాటు సాహితీ రంగంలో నిరంతరం శ్రమిస్తూ ఉత్తమ పురస్కారాలు అందుకుంటున్న ఆయనను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని తెలియజేశారు.?తెలుగు విభాగాధిపతి ఎస్.కె. ముజీబ్ మాట్లాడుతూ కపిల్ నిరంతర సాహిత్య పిపాస, సామాజిక స్పృహతో కూడిన రచనలు ఎందరికో స్ఫూర్తిదాయకమని ప్రశంసించారు. తమ విభాగం అధ్యాపకుడికి ఇటువంటి విశిష్ట పురస్కారాలు దక్కడం తమ శాఖకే కాక కళాశాలకు ఎంతో గౌరవాన్ని తెచ్చిపెట్టిందని ఆయన పేర్కొన్నారు.

# ఐలమ్మ ధైర్యసాహసాలు ఎప్పటికీ ఆదర్శమే ..

# మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు



**ఖమ్మం జిల్లా బ్యూరో సెప్టెంబర్ 25 ప్రజాబలం:**వీరనారి చాకలి ఐలమ్మ ప్రదర్శించిన ధైర్యసాహసాలు ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాయని బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఐలమ్మ జయంతి సందర్భంగా శుక్రవారం ఆమెకు నివాళులర్పిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. తెలంగాణలో ప్రజల హక్కుల కోసం సాగిన పోరాటంలో ఐలమ్మ పోషించిన పాత్ర మరువలేనిదని గుర్తుచేశారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి నుంచి విముక్తి కోసం సాగిన తెలంగాణ సాయుధ పోరాటంలో ఆమె ప్రదర్శించిన తెగువ, పౌరుషం తెలంగాణ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని చాటిందని నామ వెల్లడించారు. అన్యాయాన్ని ఎదిరిస్తూ హక్కుల కోసం ఐలమ్మ చూపిన ధైర్యం, సంకల్పం ఎంతో గొప్పవని నామ స్పష్టం చేశారు. సామాజిక అణచివేతకు ఎదురొడ్డి నిలిచిన ఆమె పోరాటం ప్రజల్లో చైతన్యాన్ని తీసుకొచ్చిందని వివరించారు. ముఖ్యంగా మహిళలు తమ హక్కుల కోసం ధైర్యంగా ముందుకు సాగేందుకు ఐలమ్మ జీవితం స్ఫూర్తిగా నిలుస్తుందని తెలిపారు. ఆమె త్యాగాలను, పోరాట స్ఫూర్తిని భావితరాలకు తెలియజేయాల్సిన అవసరం ఉందని సూచించారు. న్యాయం,సమానత్వం కోసం నిలబడే ప్రతి ఒక్కరికీ ఐలమ్మ జీవితం స్ఫూర్తిదాయకమని అభిప్రాయపడ్డారు.

# రాజోలు ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు యూనిఫాం పంపిణీ చేసిన సర్పంచ్



**ప్రజా బలం, మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 25**రాజోలు గ్రామ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు యూనిఫాం పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు మంగమ్మ దేవేందర్,ఉప సర్పంచ్ కొక్కు శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొని విద్యార్థులకు యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించడమే తమ లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలకమండలి సభ్యుడు బూర్గుల వెంకటేష్, ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్లూర్ వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న పంతుల్ నీ సన్మానించిన కాంగ్రెస్ పార్టీ ప్రెసిడెంట్ తుమ్మల సురేష్ యాదవ్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం ప గ్రామంలో వినాయక నిమజ్జనం సందర్భంగా పూజా కార్యక్రమంలో పాల్గొని గ్రామ ప్రజల సమక్షంలో పూజా నిర్వహించిన పంతులు స్వామిని శాలువాతో పెద్దలందరి సమక్షంలో ఘనంగా సన్మానించిన మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ యాదవ్ గ్రామం సంతోషంగా ఉండాలని ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో గ్రామ ప్రజలందరూ ఆశీర్వదించబడాలని పూజా కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు కార్యక్రమంలో గ్రామ పెద్దలు నాయకులు పండితులు గ్రామ సర్పంచ్ పరుశురాం గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పూజా కార్యక్రమంలో పాల్గొని అనంతరం వినాయక నిమజ్జనంలో శాంతియుతంగా సామరస్యంగా సంతోషంగా పండగ సంబరాలు జరుపుకోవాలని గ్రామ సర్పంచ్ పరుశురాం, మర్పల్లి మండల ప్రెసిడెంట్ తుమ్మల సురేష్ యాదవ్ తెలిపారు

# ఆళ్లగడ్డ లో దోమల నివారణకు గంభూషియా చేప పిల్లలు విడుదల



ఆళ్లగడ్డ పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా లోతట్టు ప్రాంతాలలో, స్థానిక కడప రోడ్డు లోని ఆళ్లగడ్డ పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా దోమల నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా లోతట్టు ప్రాంతాలలో, స్థానిక కడప రోడ్డు లోని గని గుంతలలో శుక్రవారం 1000 కి పైగా గంబుషియా చేప పిల్లలను వదిలినట్లు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తెలిపారు. ఈ చేపలు దోమల లార్వాలను తినడం ద్వారా దోమల నియంత్రణకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహ, హెల్త్ ఆఫీసర్ వంగల దస్తగిరి రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి, శానిటరీ కార్యదర్శి కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.గని గుంతలలో శుక్రవారం 1000 కి పైగా గంబుషియా చేప పిల్లలను వదిలినట్లు మున్సిపల్ శానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి తెలిపారు. ఈ చేపలు దోమల లార్వాలను తినడం ద్వారా దోమల నియంత్రణకు దోహదం చేస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహ, హెల్త్ ఆఫీసర్ వంగల దస్తగిరి రెడ్డి, మలేరియా సబ్ యూనిట్ అధికారి శివచంద్రారెడ్డి, శానిటరీ కార్యదర్శి కృష్ణ, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో వైయస్ జగన్‌ను కలిసిన వైఎస్సార్ ఆరోగ్యశ్రీ లబ్ధిదారు కుటుంబం

## 2019లో ఆరోగ్యశ్రీ కింద తమ కుమార్తెకు న్యూరో సర్జరీ జరిగిందని కృతజ్ఞతలు తెలిపిన తల్లిదండ్రులు

## చిన్నారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న వైయస్ జగన్

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్‌ను గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో నూజివీడు నియోజకవర్గం కొర్లగుంటకు చెందిన మహేష్, వినీల దంపతులు తమ కుమార్తె ధన్సికతో కలిసి కలిశారు. 2019లో శ్రీ వైయస్ జగన్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన కొద్దిరోజులకే, తమ కుమార్తె ధన్సిక రెండు నెలల పాపగా ఉన్న సమయంలో తీవ్ర అనారోగ్యానికి గురైందని వారు వివరించారు. ఆ సమయంలో ఏలూరులోని ఆశ్రం ఆసుపత్రిలో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం కింద అత్యంత క్లిష్టమైన న్యూరో సర్జరీ ఉచితంగా జరిగిందని, ఆ చికిత్సతో తమ కుమార్తె కోలుకుందని వైయస్ జగన్‌కు తెలిపారు. ఆపరేషన్ తర్వాత తమ కుమార్తె ఆరోగ్యంగా పెరుగుతోందని, నాడు తమ కుటుంబానికి అందిన సహాయాన్ని జీవితంలో మరిచిపోలేమని మహేష్, వినీల దంపతులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో శ్రీ వైయస్ జగన్‌ను గన్నవరం ఎయిర్‌పోర్ట్‌లో కలిసి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్నారి ధన్సికను ఆప్యాయంగా పలకరించిన శ్రీ వైయస్ జగన్, ఆమె ఆరోగ్య పరిస్థితిని తల్లిదండ్రులను అడిగి తెలుసుకున్నారు. బాగా చదువుకోవాలని చిన్నారికి సూచించి ఆశీర్వదించారు. చిన్నారి, ఆమె తల్లిదండ్రుల కోరిక మేరకు వారితో కలిసి సెల్ఫీ దిగారు. వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా తమ కుమార్తెకు అందిన వైద్య సహాయాన్ని ఎన్నటికీ మరిచిపోలేమని, తమ కుటుంబానికి జరిగిన మేలుకు ఎప్పటికీ రుణపడి ఉంటామని మహేష్ కుటుంబ సభ్యులు పేర్కొన్నారు.

# మంగళగిరిలో నకిలీ మద్యం కలకలం..

# ఏపీఎస్‌బీసీఎల్ యాప్‌లో స్కాన్ కాని మద్యం బాటిల్

గుంటూరు జిల్లా మంగళగిరిలో నకిలీ మద్యం కలకలం రేపుతోంది. స్థానికంగా ఉన్న లిక్కర్ మార్ట్‌లో విక్రయిస్తున్న మద్యం బాటిల్ ప్రభుత్వ అధికారిక యాప్‌లో స్కాన్ కాకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. దీనికి సంబంధించిన వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.మంగళగిరి పట్టణంలోని ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఉన్న లిక్కర్ మార్ట్‌లో ఓ వ్యక్తి బ్లెండర్స్ ప్రైడ్ (ఃశ్రీవనిటవతీ'బ ఖతీతిటవ) విస్కీ బాటిల్ కొనుగోలు చేశారు. అనుమానంతో ఆ బాటిల్‌పై ఉన్న క్యూఆర్ కోడ్‌ను ప్రభుత్వ అధికారిక ఐఖూఃఅఐ అనీనిబబీఎవతీ ఖనీతీబిజీశ్రీ యాప్‌లో స్కాన్ చేయగా “ఖీఖీ అనీటవ ఔనీబి ఈనీబీనిట / ఇతీతీనీతీ” అని చూపించింది.దీంతో అది కల్తీ, నకిలీ మద్యం అని బాధితుడు ఆరోపిస్తున్నారు. మంగళగిరిలోని లిక్కర్ మార్ట్‌లలో ఇలాంటి నకిలీ మద్యం అమ్ముతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వీడియోలో హెచ్చరించారు.నకిలీ మద్యం విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు వెంటనే స్పందించి విచారణ చేపట్టి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## గణేష్ నిమజ్జనాన్ని పరిశీలించిన హైడ్రా కమిషనర్

హైదరాబాద్ శుక్రవారం నాడు గణేష్ నిమజ్జనాన్ని హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ పరిశీలించారు. నిమజ్జన ఘాట్ వద్ద ఖైరతాబాద్ మహాగణపతికి ప్రత్యేక పూజలు చేసారు. నిమజ్జనానికి ముందు జరిగిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్ తో పాటు అడిషనల్ డైరెక్టర్ వర్ల పాపయ్య రు కూడా ప్రత్యేక నిమజ్జన పూజల్లో పాల్గొన్నారు. ఎన్టీఆర్ మార్గంలోని హైడ్రా కంట్రోల్ రూమ్ వేదిక నుంచి నిమజ్జనాన్ని అయన పరిశీలించారు. తరువాత హైడ్రా బోట్స్ పహారాను పరిశీలించారు. నిమజ్జనం పూర్తయ్యేవరకు అన్ని శాఖలతో హైడ్రా అధికారులు, సిబ్బంది సమన్వయంగా పని చేయాలని సూచించారు. అయనతో పాటు ఆర్ఎఫ్ వో జయప్రకాష్ఠ ఎస్ఎఫ్ వో చంద్రశేఖర్ బాబు ఉన్నారు.

## వినాయక నిమజ్జనాలు. త్వరగా ముగించుకోవాలి..

## సీఐ ఎస్ వి ఎస్ మూర్తి



గోకవరం మండలం లో వినాయక చవితి మహోత్సవాలు సందర్భంగా గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అక్కడక్కడ ఇంకా గణేష్ మండపాలు ఉండడంతో ఇంకా మిగిలి ఉన్న విగ్రహాలు శని ఆదివారాల్లో నిమజ్జన కార్యక్రమాలు ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించుకుని చీకటి పడకుండా ఉదయం పూటే నిమజ్జనం కార్యక్రమాలు ఊరేగింపు కార్యక్రమాలు ముగించాలి అని ముఖ్యంగా ఈ వర్షాల వల్ల నదులు చెరువులు పూర్తిగా నిండి ఉండడంతో భక్తులు గమనించుకుని గణేష్ నిమజ్జనాలు చేయాలని అలాగే నిమజ్జనాలకు ఉపయోగించే వాహనాలు ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని కమిటీ వారికి సిఐ మూర్తి శుక్రవారం పోలీస్ స్టేషన్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కు విజ్ఞప్తి చేశారు..వినాయక నిమజ్జనాలు. త్వరగా ముగించుకోవాలి..సీఐ ఎస్ వి ఎస్ మూర్తి ..గోకవరం మండలంలో వినాయక చవితి మహోత్సవాలు సందర్భంగా గత రెండు రోజులుగా వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అక్కడక్కడ ఇంకా గణేష్ మండపాలు ఉండడంతో ఇంకా మిగిలి ఉన్న విగ్రహాలు శని ఆదివారాల్లో నిమజ్జన కార్యక్రమాలు ఊరేగింపు కార్యక్రమాలు నిర్వహించుకుని చీకటి పడకుండా ఉదయం పూటే నిమజ్జనం కార్యక్రమాలు ఊరేగింపు కార్యక్రమాలు ముగించాలి అని ముఖ్యంగా ఈ వర్షాల వల్ల నదులు చెరువులు పూర్తిగా నిండి ఉండడంతో భక్తులు గమనించుకుని గణేష్ నిమజ్జనాలు చేయాలని అలాగే నిమజ్జనాలకు ఉపయోగించే వాహనాలు ట్రాఫిక్ కి అంతరాయం కలగకుండా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు అని కమిటీ వారికి సిఐ మూర్తి శుక్రవారం పోలీస్ స్టేషన్ ఎస్సై పవన్ కుమార్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కు విజ్ఞప్తి చేశారు..

## నేడు గొర్రెలు-మేకల బీమా పథకం అమలు, గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల సమావేశం

# ఇద్దరు రాష్ట్ర మంత్రుల రాక

కరీంనగర్ జిల్లా గొర్రెలు, మేకల అభివృద్ధి సహకార సంఘం ఆధ్వర్యంలో, జిల్లాలో ఉన్న గొర్రెలు-మేకల పెంపకం దారులకు నేడు స్థానిక ఇందిరా భవన్ లో ప్రత్యేక సమావేశం జరగనుంది.రాష్ట్ర పశు సంవర్ధక,పాడి పరిశ్రమాభి వృద్ధి, మత్స్య శాఖ మరియు క్రీడలు యువజన వ్యవహారాల శాఖా మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర రవాణా శాఖ మరియు వెనుకబడిన వర్గాల సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్, రాష్ట్ర గొర్రెలు మేకల అభివృద్ధి సహకార సమాఖ్య చైర్ పర్సన్ సరితా, తిరుపతయ్య రాష్ట్ర గొర్రెలు-మేకల అభివృద్ధి సమాఖ్య మేనేజింగ్ డైరెక్టర్ డా.బి.సుబ్బారాయుడు హాజరు కానున్నారు. సన్న జీవాల పెంపకంలో తరచుగా ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాల వలన నష్టాలు సంభవించడం సర్వసాధారణం. పెంపకం దారులు ఈ నష్టాలను తప్పించుకోవటానికి ఉన్న పరిష్కారం జీవాల బీమా.అలాంటి ఉపయోగకరమైన బీమా పథకం ప్రస్తుతం జీవాల పెంపకం దారులకు అందుబాటులోకి వచ్చింది. నేడు జరగబోయే కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఈ గొర్రెలు-మేకల బీమా పథకాన్ని ప్రారంభిస్తారు. 3 వేల రూపాయల ప్రీమియం నుండి 8 వేల రూపాయల వరకు ప్రీమియం ఉండే గొర్రెల బీమా పథకంలోని పూర్తి వివరాలను నేడు కార్యక్రమంలో మంత్రి వివరిస్తారు. నేటి ప్రత్యేక సమావేశంలో జిల్లా గొర్రెల పెంపకం దారుల సహకార సంఘాల ఎన్నికలు, ఆస్తుల పంపిణీ గురించి పలు విషయాలు చర్చించడం జరుగుతుందని, కరీంనగర్ జిల్లా పశువైద్య పశుసంవర్ధక శాఖాధికారి డా. ఎన్. లింగారెడ్డి తెలియచేశారు. జిల్లా గొర్రెలు మేకల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షుడు గా నూతనంగా ఎన్నికైన బాసవేని మల్లయ్య అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరుగుతుందని జిల్లా అధికారి డా. లింగారెడ్డి తెలిపారు.

# రూ.2.58 కోట్లతో సీసీ రోడ్లు, డ్రైన్లకు శంకుస్థాపన



**జహీరాబాద్, సెప్టెంబరు 25 ప్రజాబలం ప్రతినిధి:** పట్టణ అభివృద్ధిలో భాగంగా మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు ఎంపీ సురేష్‌కుమార్ షెట్కార్ అన్నారు. జహీరాబాద్ మున్సిపాలిటీ టౌన్ డెవలప్‌మెంట్ ఫండ్ ద్వారా రూ. 2.58 కోట్లతో పలు వార్డుల్లో చేపట్టనున్న సీసీ రోడ్లు, సీసీ డ్రైన్ల నిర్మాణ పనులకు శుక్రవారం ఆయన, మాజీ మంత్రి, జహీరాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఏ.చంద్రశేఖర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు. పట్టణంలోని వార్డులు 3, 6, 16, 17, 22, 33ల్లో ఈ పనులు చేపట్టనున్నారు. సీసీ రోడ్లు, డ్రైన్ల నిర్మాణంతో ఆయా ప్రాంతాల్లో రాకపోకలకు ఇబ్బందులు తొలగడంతో పాటు మురుగునీటి పారుదల సమస్యకు పరిష్కారం లభించనుందని తెలిపారు. పట్టణ ప్రజలకు మెరుగైన రహదారి, పారిశుద్ధ్య సౌకర్యాలు కల్పించే దిశగా అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మున్సిపల్ చైర్మన్ యూనుస్, వైస్ చైర్మన్ శిరీషారెడ్డి, సీడీసీ చైర్మన్ ముబీన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆర్షద్ అలీ, పట్టణ అధ్యక్షుడు నరేష్‌గౌడ్, మండల అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, ఉదయ్‌శంకర్ పాటిల్, పవన్ రాథోడ్, ఉజ్వల్‌రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు కండెం నర్సింలు, మాజీ మండల అధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి, మాక్సూద్ అహ్మద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతిరెడ్డి, కోహీర్ పట్టణ అధ్యక్షుడు ముజాఫర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు అస్మా తబస్సుమ్, కౌన్సిలర్లు జానాభాయ్, శ్రీధర్‌రెడ్డి, జమీలోద్దీన్, జఫ్ఫార్, జహంగీర్, ఏఎంసీ డైరెక్టర్ శేఖర్, కాంగ్రెస్ నాయకులు నయీమ్, అరవింద్, గౌస్, నవీద్, జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థినుల మధ్యే ఎమ్మెల్యే.. పాఠాలు విన్న రాగమయి

## KGBVలో ఆకస్మిక తనిఖీ.. విద్యార్థినులతో మమేకమై సమస్యలు తెలుసుకున్న ఎమ్మెల్యే

**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 25:** విద్యార్థినుల భవిష్యత్తే లక్ష్యంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (KGBV)లో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. పెనుబల్లి మండలం ఉప్పల చిలకలోని KGBV పాఠశాల, కళాశాలను రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు మట్టా దయానంద్‌తో కలిసి శుక్రవారం ఆమె సందర్శించారు.





ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థినులతో ఆప్యాయంగా మమేకమై, వారితో కొంతసేపు గడిపారు. హాస్టల్ గదులు, తరగతి గదులు, ప్రాంగణాన్ని పరిశీలించి విద్యార్థినులకు అందుతున్న సౌకర్యాలను స్వయంగా తెలుసుకున్నారు. మెనూ ప్రకారం భోజనం అందుతున్నదా? ఆహారం నాణ్యత ఎలా ఉంది? వంటి వివరాలను విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు.




**విద్యార్థినుల మధ్య కూర్చొని పాఠాలు..**

తరగతి గదిలో విద్యార్థినుల మధ్యే కూర్చున్న ఎమ్మెల్యే కొంతసేపు పాఠాలు విన్నారు. అనంతరం ఉపాధ్యాయురాలి పాత్రలో విద్యార్థినులను ప్రశ్నలు అడిగి, వారి సందేహాలను నివృత్తి చేశారు. డిజిటల్ తరగతులను వారితో కలిసి వీక్షిస్తూ, విద్యార్థినుల అభ్యసన సామర్థ్యాన్ని తెలుసుకున్నారు. విద్యార్థినులతోనే పాఠ్యాంశాలను చెప్పిస్తూ వారి ప్రతిభను పరిశీలించారు.

**ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ**

స్వతహాగా వైద్యురాలైన ఎమ్మెల్యే రాగమయి దయానంద్ విద్యార్థినుల ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. విద్యార్థినుల ఆరోగ్య పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ాచీవీలకు సూచించారు. హాస్టల్ పరిసరాల్లో చెత్త పేరుకుపోకుండా, నీరు నిల్వ ఉండకుండా పరిశుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థినులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందేలా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు.

**సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు**

ఈ సందర్భంగా విద్యార్థినులు ఫుడ్, కాస్మొటిక్ చార్జీలను పెంచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

విద్యార్థినులు కష్టపడి చదువుకుని పాఠశాలకు, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని జీవితంలో ఉన్నత స్థానాలను అధిరోహించాలని ప్రోత్సహించారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, దిశ కమిటీ సభ్యులు కిషోర్ పోతురాజు, మండల కాంగ్రెస్ నాయకులు, KGBV సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చిరు వ్యాపారులకు నోటీసులు - ఆందోళనలో వ్యాపారులు

## దుకాణాలు తొలిగిస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయి

## సింగూరు చిరు వ్యాపారులు ఆవేదన

**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజాబలం )సంగారెడ్డి జిల్లా** :పుల్కల్ మండలంలోని సింగూర్, గ్రామంలో చిరు వ్యాపారులు నిర్వహిస్తున్న దుకాణాలను తొలగించాలని, ఇరిగేషన్ శాఖ అధికారులు నోటీసులు జారీ చేశారు,మండల తహసీల్దార్, సింగూర్,గ్రామ పంచాయతీ కార్యదర్శి,ద్వారా నోటీసులు అందజేసినట్లు వ్యాపారులు తెలిపారు. నిర్ణీత గడువులోగా దుకాణాలు తొలగించకపోతే జేసీబీలతో తొలగిస్తామని నోటీసులో పేర్కొన్నారని, వారు ఆవేదన వ్యక్తం





చేస్తున్నారు, సింగూర్ ప్రాజెక్టు పర్యటక ప్రాంతం చేస్తామని అధికారులు చెపుతున్నారు, సింగూర్ పర్యటక ప్రాంతం అయితే సింగూర్ చాలా అభివృద్ధి చెందుతుంది, సింగూర్ ప్రాజెక్టు చూడడానికి వివిధ జిల్లాల నుండి పర్యటకులు వస్తూ ఉంటారు, కానీ వారు వస్తే కనీసం నీళ్లు తాగుదామంటే కూడా సింగూర్ లో ఉన్న చిరు వ్యాపారుల దుకాణాలు తీసేస్తే వచ్చినపర్యటకులు ఏమి తాగుతారు, లేదా ఎలా సేద తీసుకుంటారు, అని వ్యాపారులు వారి ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.''వ్యాపారుల ఆవేదన''సింగూర్ చిరు వ్యాపారుల దుకాణాలు వికలాంగులవి ఉన్నాయి, ఆ వికలాంగుల దుకాణాలు తొలగిస్తే వారి జీవనోపాదికష్టాల్లోపడతయి, మా జీవనోపాధి పూర్తిగా ఈ చిన్న దుకాణాలపైనే ఆధారపడి ఉన్నాయి,దుకాణాలు తీసేస్తే మా కుటుంబాలు రోడ్డున పడతాయని చిరు వ్యాపారులు వాపోతున్నారు, ప్రభుత్వం మాకు ప్రత్యామ్నాయం చూపించాలని కోరుతున్నారు. లేకపోతే మా కుటుంబాలు రోడ్డున పడుతాయని ఆలా అయితే మాకు ఆత్మహత్యలు చేసుకోవలసిన పరిస్థితి వస్తుంది అని అన్నారు,ఈ విషయంలో రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ దామోదర్ రాజనర్సింహ, జోక్యం చేసుకొని, చిరు వ్యాపారుల పట్ల దయతో వ్యవహరించి, దుకాణాల తొలగింపును నిలిపివేయాలని, సింగూర్ ఏరిగేషన్ శాఖ అధికారులకు చెప్పి మా దుకాణాలు తొలిగించొదని వ్యాపారులు విజ్ఞప్తి చేస్తున్నారు,పేదల పొట్ట కొట్టే విధంగా వ్యవహరించవద్దని, మానవతా దృక్పథంతో ఆలోచించాలని వారు కోరుతున్నారు.''సింగూర్ చిరు వ్యాపారాలు గ్రామ పంచాయతీకి వినతి'' సింగూరు గ్రామపంచాయతీ పాలనాధికారికి, గ్రామ సర్పంచ్ కు చిరు వ్యాపారులు అందరూ కలిసి, మా దుకాణలు తొలగించోద్దని, వారికి వినతిపత్రం అందజేశారు, ఇరిగేషన్ శాఖ అధికారులతో మాట్లాడి, మరియు ప్రభుత్వ అధికారులతో మాట్లాడి, దుకాణాలను తొలగించకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు, లేనియెడల పుల్కల్ తాసిల్దార్ కు, అలాగే జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేసి, కలెక్టర్ కార్యాలయం ముందు ఆందోళన చేపడతామని, చిరు వ్యాపారులు వారి ఆవేదన వ్యక్తం చేశారు.....

# దసరా కానుకగా ఉద్యోగులకు రెండు డీఏల చెల్లింపునకు సర్కారు గ్రీన్ సిగ్నల్




**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** తెలంగాణ : రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రెండు డీఏలు కలిపి 6.4 శాతం చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించింది. దసరా పండుగ కానుకగా ఈ మొత్తాన్ని అక్టోబర్ 1,న జరిగే కేబినెట్ భేటీలో ఆమోదించి, ఈ నెలాఖరు నాటికి పీఆర్సీ నివేదిక తెప్పించి, వచ్చే ఏడాది మార్చి నాటికి పెండింగ్ బిల్లులు చెల్లిస్తామని హామీ ఇచ్చింది. సీపీఎస్ రద్దుపై 3 నెలల కాలపరిమితితో ప్రత్యేక కమిటీ ఏర్పాటుకు ఒప్పుకుంది. ఈ నేపథ్యంలో హైదరాబాద్‌లో జరగాల్సిన జేఏసీ సమావేశాన్ని వాయిదా వేశారు. మొత్తం 69 సమస్యల పరిష్కారానికి క్రమం తప్పకుండా జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ భేటీలు నిర్వహిస్తామని సీఎస్ హామీ ఇచ్చారు.

# RTC ఎన్నికలలో గెలుపు లక్ష్యం గాINTUC తో కలిసి పనిచేయాలి

## ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్



ది 25-09-2026 స్థానిక సంజీవరెడ్డి భవనం లో ఏర్పాటు చేసిన సమావేశంలో లిఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ గారు మరియు జిల్లా ఐఌబఎ అధ్యక్షులు కొత్త సీతారాములు గారు,అర్బన్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు డిపో గౌరవ అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి మాట్లాడుతూ జిల్లా మరియు నగర మండల నాయకులు అందరూ

అక్టోబర్ 09 న జరగబోయే ఎన్నికలలో ఐఌబఎ బలపరిచిన అభ్యర్థుల విజయానికి ప్రత్యక్షంగా పరోక్షంగా కృషి చేయాలని కోరారు.

ది 27-09-2026 ఖమ్మం బస్ డిపో వద్ద ఉదయం 9:30 గంటలకు ఆదివారం నాడు ఐఌబఎ జెండా ఆవిష్కరణ ఉంటుందని జిల్లా నగర మండల నాయకులు మరియు INTUC నాయకులు కార్యకర్తలు పెద్ద పాల్గొనాలని తదుపరి జిల్లా కాంగ్రెస్ ఆఫీస్ లో జరగనున్న ఎన్నికల సన్నాహక సమావేశంలో పాల్గొనాలని పులుపినిచ్చారు.

ఈ కార్యక్రమంలో నగర intuc అధ్యక్షులు నరేష్ మోహన్ నాయుడు గారు, లీడర్స్ స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు హనుమంతరావు గారు, ఖమ్మం జిల్లా రీజినల్ కార్యదర్శి వినోద్ రావు గారు, రీజనల్ అధ్యక్షుడు ఉపేందర్ రెడ్డి గారు,ఖమ్మం డిపో సెక్రటరీ అంజయ్య గారు, అధ్యక్షులు యాదగిరి గారు,వీరభద్రరావు గారు,యాదగిరి గారు, శ్రీనివాస్ గారు,సురేష్ గారు,మూడుముంతల గంగరాజు యాదవ్ గారు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక పూజ కార్యక్రమంలో పాల్గొన్న పట్లూర్ సర్పంచ్ పరశురాం



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూరు గ్రామంలో వినాయక పూజా కార్యక్రమంలో పాల్గొన్న గ్రామ సర్పంచ్ పరుశురాం పట్లూర్ గ్రామాన్ని పార్వతి పరమేశ్వరుల కుమారుడువిగ్నేశ్వరుడు ఆశీర్వాదాలు గ్రామం పై గ్రామ ప్రజలపై ఎల్లవేళలా సమృద్ధిగా ప్రసన్నత కురిపించాలని గ్రామ సర్పంచ్ పరశురాం తెలిపారు

# శ్రీ వేంకటేశ్వర కాలనీ గణపతి లడ్డూ 3.25 లక్షలకు కైవసం.



**గండిపేట మండలం ప్రజాబలం ప్రతినిధి 25 సెప్టెంబర్ 2026.** నార్సింగి మున్సిపల్ కౌన్సిల్ అంతర్భాగం అయిన నెక్నంపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ వేంకటేశ్వర కాలనీ ఉత్సవ్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక పార్క్‌లో ఏర్పాటు చేసిన వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన గణపతి లడ్డూ వేలం పాట భక్తి శ్రద్ధల మధ్య పోటీ తీవ్రంగా జరిగింది, అందులో భాగంగా మహారాజా చాట్ బండార్‌కు చెందిన నర్మద, విరూపాక్షం దంపతులు మూడులక్షల ఇరవైఐదు వేలకు లడ్డూను దక్కించుకున్నారు. తదనంతరం శ్రీ వేంకటేశ్వర కాలనీ ఉత్సవ్ కమిటీ చైర్మన్ బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు కోటేశ్వరరావు, విశ్వనాథ్, జగదీష్, రాజా, నితీష్, ఉదయ్, శివ, ప్రవీణ్, చిన్న, చంద్రమౌళి, సమర రెడ్డి తదితరులు విరూపాక్షం, నర్మద దంపతులను మేళ తాళాలతో ఘనంగా సత్కరించి గణపతి లడ్డూను అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ బొమ్ము ఉపేంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ గణపతి లడ్డూ వేలంలో భక్తులు, కాలనీ వాసులు ఉత్సాహంగా పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. ఉత్సవాల ద్వారా కాలనీ ప్రజల మధ్య ఐక్యత, భక్తి భావం మరింత బలపడుతుందని పేర్కొన్నారు.

## ఈ నెల 29న నాగర్ కర్నూలు లో ఉచిత కంటి ఆపరేషన్ చికిత్స శిబిరం..జిల్లావైద్యఆరోగ్యశాఖ,



**నాగర్ కర్నూల్ జిల్లా ప్రజాబలం ప్రతినిధి** జిల్లా అందత్వ నియంత్రణ సంస్థ వారి ఆధ్వర్యంలో ఈనెల 29న మంగళవారం నాడు ఉదయం 9నుండి 11గంటల వరకు ఉచిత కంటి చికిత్స శిబిరము నిర్వహిస్తున్నట్లు నాగర్ కర్నూలు ఆప్తాలమిక్ అధికారి కొత్త బాలాజీ తెలిపారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పాత కలెక్టరేట్ భవనం లోని గదినెంబర్ 102లో కంటిశిబిరం ఉదయం 9 నుండి 11గంటల వరకు వచ్చిన రోగులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిబిరంలో రోగులకు ప్రత్యేక కంటి పరీక్షలు,సాధారణ పరీక్షలు నిర్వహించి, అందులో అవసరమైన వారికి,క్యాటరాక్టు పొర గలవారికి ఉచితంగా కంటిఆపరేషన్లు మహబూబ్ నగర్ ఏనుగొండ లయన్ రామ్ రెడ్డి కంటి ఆసుపత్రిలో నిర్వహించ నున్నట్లు తెలిపారు.రోగులకు ప్రత్యేక అంబులెన్స్ ద్వార ఏనుగొండకు పంపనున్నట్లుతెలిపారు.రోగులు ముందుగా బి.పి,షుగర్ పరీక్షలు చేసుక్కొని రిపోర్టు వెంటతెచ్చుకోవాలనితెలిపారు.ఈ ప్రాంత రోగులు ఆధార్ కార్డు,రేషన్ కార్డు,ఓటర్ కార్డు,ఏదేని గుర్తింపు కార్డు జిరాక్స్ కాపీ,ఫోన్ నెంబర్ ని తమవెంట తెచ్చు కోవాలని తెలిపారు.వివరాలకు 9440876556, 7386940480 లో సంప్రదించాలన్నారు.

## ఘనపూర్ విఘ్నేశ్వరుని హస్తంలో ఉన్న లడ్డు ప్రసాదాన్ని దక్కించుకున్న మాజీ ఎంపీటీసీ ఉల్లిగడ్డ బిచ్చన్న



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 25(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం కానీ విని ఎరుగని విధంగా మొట్టమొదటిసారిరికార్డ్ స్థాయిలో వేలం పాటలో ఘన పూర్ విలేజీలో, మాజీ ఎంపీటీసీ బిచ్చన్న లడ్డు ప్రసాదం వేలంపాటలో 41111 రూపాయలకు వేలం పాటలో దక్కిచ్చుకున్న ఎంపీటీసీ భీచ్చన్న ఆ విగ్నేశ్వర ఆశిశులు ప్రసన్నత ఆశీర్వాదంఊరి ప్రజల మీద మరియు అయన కుటుంబం పైనఉండాలని కోరుకుంటూ నాను అని మాజీ ఎంపిటిసి ఉల్లిగడ్డ బి చ్చన్న తెలిపారు కార్యక్రమంలో పెద్దలు ముఖ్య అతిథులు మాజీ సర్పంచ్ శివాల కల్పన శంకర పటేల్, నాగయ్య స్వామి ,ప్రవీణ్ ,నాగన్న ,శంకర్ ,సిద్దూ ,విజయ్ ,విను ,అంజయ్య ,సంగమేశ్వర్, శివకుమార్ ,సంతోష్ , పరశు రాం, శివాజీ యూత్ సభ్యులుప్రెసిడెంట్ సుధాకర్,లాలూ ,రహీం, గ్రామ ప్రజలు గ్రామ పెద్దలు కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారని తెలిపారు

## ఘనంగా జనసేన నాయకుడు సాయి చందు జన్మదిన వేడుక.



**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్ 25:** ఖమ్మం జిల్లా జనసేన పార్టీ నాయకులు సంగీతం సాయిచంద్ జన్మదిన వేడుక ఘనంగా నిర్వహించారు. అభిమానులు కార్యకర్తల మధ్య కేక్ కట్ చేసి స్వీట్స్ పంపిణీ చేశారు. అనంతరం యాదగిరిగుట్ట నరసింహస్వామి సన్నిధానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ప్రజాసేవలో మరింత ముందుకు వెళ్లాలని స్నేహితులు ప్రత్యేక పూజ్య కార్యక్రమాలు నిర్వహించారు.



# 35 మంది లబ్ధిదారులకు రూ.13.84 లక్షల CMRF చెక్కులు

### ప్రజల ఆరోగ్యానికి ప్రభుత్వం అండగా నిలుస్తోంది: ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్



**సత్తుపల్లి, ప్రజాబలం ప్రతినిధి సెప్టెంబర్ 25:** అనారోగ్యంతో చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి (CMRF) అండగా నిలుస్తోందని సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ అన్నారు. సత్తుపల్లి పట్టణం, మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.13,84,500 విలువైన CMRF చెక్కులను శుక్రవారం సత్తుపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు.



సత్తుపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 7 మంది లబ్ధిదారులకు రూ.5,50,500, సత్తుపల్లి మండలానికి చెందిన 28 మంది లబ్ధిదారులకు రూ.8,29,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ.. ప్రజల సంక్షేమం, ఆరోగ్య భద్రతకు తెలంగాణ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలకు లబ్ధిదారుల తరఫున ధన్యవాదాలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ రెహానా బేగం కమల్ పాషా, సత్తుపల్లి ూవీజ చైర్మన్ దోమ ఆనంద్, జాతీయ బీసీ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, సీనియర్ నాయకులు బొంతు వేణు, సుమలత, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గాదె చెన్నారావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్, చీూఖ× నాయకులు, ప్రజలు, లబ్ధిదారులు, మహిళలు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాలు...

### ఆర్యవైశ్య మండల సంఘం అధ్యక్షులు,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నంబూరి మోహన్ రావు





**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్ 25:** తల్లాడ పట్టణం నందు శ్రీ వాసవి కన్వెన్షన్ హాల్ నందు ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్న వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఏర్పాటు చేసిన, నంబూరి మోహన్ రావు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రజలందరికీ విఘ్నాలు తొలగి,ఆయురారోగ్యాలు,సుఖసంతోషాలు,శాంతి సమృద్ధులు కలగాలని శ్రీ వినాయకుడిని ప్రార్థించారు.

ఈ కార్యక్రమంలో నంబూరి నారాయణరావు,,వేమిశెట్టి వెంకటేశ్వరరావు, నంబూరి కనకయ్య, వేమిశెట్టి నాగన్న, నంబూరి నాగేశ్వరరావు, జవాజి పెద్ద నగేష్, అనుమోలు సర్వేశ్వరరావు, శ్రీను, బండారి నరసరావు, బండారి మురళి, సంతోష్, కాశి, లగడపాటి నెహ్రూ, వేమిశెట్టిశంకర్, కనకయ్య, మణికంఠ, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# త్రీఫేస్ ట్రాన్స్ఫారాన్ని ప్రారంభించిన...

### మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ మురళీకృష్ణ..



**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్ 25:** వైరా మున్సిపాలిటీ పరిధిలో ఏడో వార్డు కౌన్సిలర్ పణితి సైదులు ఆధ్వర్యంలో 100 కేబీ 3 ఫేస్ ట్రాన్స్ఫారాన్ని విద్యుత్ శాఖ అధికారులతో మున్సిపాలిటీ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ కలిసి ప్రారంభించారు. గృహాలకు వినియోగించే కరెంటు లో వోల్టేజ్ రావడంతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారని గ్రహించిన కౌన్సిలర్ పణితి సైదులు ఏడో వార్డుకి నాలుగో వార్డ్ కి కలిపి కొత్త ట్రాన్స్ఫర్ ని నిర్మించాలని విద్యుత్ శాఖ అధికారులను కోరగా ట్రాన్స్ఫారాన్ని ఏర్పాటు చేశారు. ఏడో వార్డు స్థానికులు కౌన్సిలర్ కు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాపా చంద్రకళ, ఏడో వార్డు కౌన్సిలర్ పణితి సైదులు, ముళ్లపాటి సీతారాములు, వేముల రత్నాకర్, శ్యాంబాబు, చెరుకూరి శ్రీను సరిపుడి కోటేశ్వరరావు, పనితీ నాగార్జున, అబ్బాస్, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు

# పట్లూర్ విగ్నేశ్వరుని ఆశీర్వాదాలు మా గ్రామం పై నిండుగాఉండాలి మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి సెప్టెంబర్ 25 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం పట్లూర్ గ్రామంలో గణనాధుని పూజలు ఘనంగా నిర్వహించి ఆ విగ్నేశ్వరుని ఆశీస్సులు మా గ్రామం పై సదాకాలము ఉండాలని మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ తెలిపారు ఒకటి మాత్రం నిజం నమ్మదగిన విషయం 45 రోజుల నుండి వర్షాలు కురవక ప్రజలు ఎంతో బాధతో విచారంతో గుండె నిండా బాధతో ఉన్న రైతన్న గుండెల్లో చిరు చిరుజల్లు లు కురిపించిన విఙ్ఞేశ్వరుడి రాకతో మరొకసారి మనసు పూర్తిగా శిరసు వంచి వందనాలు తెలియపరుస్తున్నాను అని మాజీ సర్పంచ్ ఇందిరా అశోక్ తెలిపారు

# స్వచ్ఛ గ్రామంగా తయారు చేయడమే ప్రధాన లక్ష్యం

**అన్నారుగూడెంలో ముమ్మరంగా పారిశుద్ధ్య కార్యక్రమం .**
**దొడ్డ శ్రీనివాసరావు పర్యవేక్షణలో బీసీ కాలనీలో పరిశుభ్రత పనులు .**
**లక్ష్యాలు చేరుకోవడానికి ప్రజలు విధిగా భాగస్వాములవ్వాలి**
**మాజీ ఎంపీపీ, స్థానిక సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ పిలుపులి .**

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్ 25:** అన్నారుగూడెం గ్రామాన్ని పరిశుభ్రతకు ఆదర్శంగా నిలపాలనే లక్ష్యంతో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు పర్యవేక్షణలో,స్థానిక సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ నేతృత్వంలో శుక్రవారం ప్రత్యేక పారిశుద్ధ్య కార్యక్రమం నిర్వహించారు. అన్నారుగూడెం రామాలయ పరిసరాల నుంచి బీసీ కాలనీ అంతటా పారిశుద్ధ్య పనులు చేపట్టి, పేరుకుపోయిన చెత్తాచెదారం, మురుగు, పిచ్చిమొక్కలను తొలగించారు.




ఈ సందర్భంగా దొడ్డ శ్రీనివాసరావు మాట్లాడుతూ గ్రామంలో పరిశుభ్రమైన వాతావరణాన్ని నెలకొల్పడం ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రజల ఆరోగ్య పరిరక్షణకు పారిశుద్ధ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉందన్నారు. అన్నారుగూడెంను స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యంలో పరిశుభ్రత కార్యక్రమాలు ఒక్కరోజుకే పరిమితం కాకుండా నిరంతరం కొనసాగాలి.ప్రజలు కూడా తమ ఇళ్లతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సహకరించాలని ఆయన పేర్కొన్నారు.

గ్రామంలోని ప్రధాన వీధులు,కాలనీల్లో పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక దృష్టి సారించాలని, మురుగు నిల్వలు లేకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రజలు చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా గ్రామపంచాయతీ సిబ్బందికి సహకరించాలని కోరారు.

స్థానిక సర్పంచ్ గొడ్ల ప్రభాకర్ మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు పంచాయతీ ఆధ్వర్యంలో నిరంతర చర్యలు చేపడుతున్నామని తెలిపారు.ప్రతి కుటుంబం పారిశుద్ధ్య బాధ్యతలో భాగస్వామయితేనే స్వచ్ఛ అన్నారుగూడెం లక్ష్యాలు సాధ్యమవుతాయని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో తల్లాడ మాజీ ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, సర్పంచ్ గొడ్ల ప్రభాకర్,వార్డ్ మెంబర్ రాజబంటి వంశీ, పంచాయతీ సెక్రెటరీ కె వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు సుంకర రోశయ్య, సుంకర జగ్గయ్య, సుంకర నాగేశ్వరరావు,గ్రామ ప్రజలు,పంచాయతీ గుమస్తా రమేష్, పంచాయతీ సిబ్బంది,స్థానిక నాయకులు పాల్గొని పారిశుద్ధ్య పనుల్లో భాగస్వాములయ్యారు.

# వైరా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో

**లయన్స్ హార్ట్ ఐ ట్రస్ట్ ఫౌండేషన్కు ,రూ 1.25000 విరాళశీ..**
**చెక్కు అందించిన పీడీజి డాక్టర్ కాపా మురళీకృష్ణ**

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్ 25:** నల్గొండలో జరిగిన లయన్స్ ఇంటర్నేషనల్ మల్టీపుల్ డిస్ట్రిక్ట్ 320 స్పెషల్ కన్వెన్షన్ సందర్భంగా, లయన్స్ హార్ట్ ఌ ఐ ట్రస్ట్ ఫౌండేషన్ కు లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా తరఫున ?1,25,000/- విరాళం ను ఫాస్ట్ డిస్టిక్ గవర్నర్ డాక్టర్ మురళీకృష్ణ అందజేశారు. ఈ కార్యక్రమంలో. పీడీజీ డాక్టర్ కాపా మురళి కృష్ణ ,తో పాటు గా జిల్లా జిఈటి కోఆర్డినేటర్ శ్యాంబాబు , జిల్లా ఎల్సిఐఎఫ్ కోఆర్డినేటర్ లగడపాటి . ప్రభాకర్ జోన్ చైర్మన్ తోటకూర శ్రీకాంత్ మరియు లయన్స్ అధ్యక్షులు కొల్లా రాంబాబు లయన్స్ క్లబ్ అవని అధ్యక్షులు గద్దె నీరజ సెక్రెటరీ సుగ్గల మాధవి గ్రేట్ విజన్ క్లబ్ డిస్ట్రిక్ట్ మహిళా కోఆర్డినేటర్ వుంద్రు వరలక్ష్మి సెక్రటరీ జాలా మహాలక్ష్మి పాల్గొన్నారు. సేవే లయన్స్ లక్ష్యం. గా సమాజ సేవలో లయన్స్ క్లబ్ ఆఫ్ వైరా ఎల్లప్పుడూ ముందుంటుందని . మీ నాయకత్వం అంకితభావం మరియు నిరంతరకృషి లయనిజం విస్తరణకు మరింత బలాన్ని చేకూరుస్తాయని భవిష్యత్తులో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలు చేసి జిల్లాకు వైరా క్లబ్ కు గర్వకారణంగా నిలవాలని వైరా లయన్స్ సభ్యులు అభినందనలు తెలియచేసారు.




# వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి పోరాటం

గుడివాడ విలేజ్ రెవెన్యూ అసిస్టెంట్లు (వీఆర్ఏ) ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు పిలుపునిచ్చారు. వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని, అర్హత ఉన్న వారికి వీఆర్వో, స్పెషల్ వాచ్మెన్, అటెండర్ తదితర పోస్టుల్లో పదోన్నతులు కల్పించాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. తమ న్యాయమైన సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. వీఆర్ఏల సమస్యలను పరిష్కరించాలి.. సమస్యల సాధన కోసం పోరాటం కొనసాగిస్తాం" అని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు.

# వైరా మున్సిపాలిటీకి నూతన పారిశుద్ధ్య వాహనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే రాందాస్ నాయక్.



**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్ 25:** వైరా మున్సిపాలిటీ పరిధిలో తడి, పొడి చెత్త సేకరణ కోసం ఏర్పాటు చేసిన 4 నూతన పారిశుద్ధ్య వాహనాలను వైరా ఎమ్మెల్యే రామదాస్ నాయక్ మరియు ఖమ్మం సుడా చైర్మన్ శ్రీ పువ్వాళ్ళ దుర్గ ప్రసాద్ మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ కలిసి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి పరిశుభ్రమైన వైరా పట్టణంగా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ కమిషనర్, రామచంద్ర రావు కౌన్సిలర్లు, ముళ్లపాటి విజయలక్ష్మి దీరావత్ వెంకటేశ్వర్లు వేముల శ్రావణి మోర్ శ్రీకాంత్ పణితి తి సైదులు మున్సిపల్ మేనేజర్ సుధీర్ , శీలం చంద్రశేఖర్ రెడ్డి వీరంశెట్టి శెట్టి సీతారాములు ముళ్లపాటి సీతారాములు వేముల రత్నాకర్ దాసరి డానియల్ గుమ్మ రోశయ్య ఏదునూరి సీతారాములు పమ్మి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



# సమగ్ర భూ సర్వేతో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం..

**రైతుల భూముల హక్కులకు మరింత భద్రత ..**
**ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్.**

**ఖమ్మం జిల్లా బ్యూరో ప్రజాబలం సెప్టెంబర్ 25:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర భూ సర్వే కార్యక్రమంలో భాగంగా కొణిజర్ల మండలంలోని లింగగూడెం, వేతంకుంట గ్రామాల రెవెన్యూ పరిధిలో కొనసాగుతున్న భూ సర్వే ప్రక్రియను వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ , సుడా చైర్మన్ పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పరిశీలించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సమగ్ర భూ సర్వే ద్వారా భూముల వాస్తవ పరిస్థితులను క్షేత్రస్థాయిలో నమోదు చేసి, భూ రికార్డులను మరింత పారదర్శకంగా, కచ్చితంగా రూపొందించేందుకు అవకాశం ఏర్పడుతుందని అన్నారు.

భూములకు సంబంధించిన హద్దులు, విస్తీర్ణం, యాజమాన్య హక్కులు తదితర అంశాలను సమగ్రంగా పరిశీలించడం ద్వారా భవిష్యత్తులో భూ వివాదాలను తగ్గించేందుకు ఈ సర్వే దోహదపడుతుందని పేర్కొన్నారు.



రైతులు, భూ యజమానులు సర్వే అధికారులకు అవసరమైన సహకారం అందించాలని ఎమ్మెల్యే కోరారు.

సర్వే సమయంలో భూ యజమానుల అభ్యంతరాలు, సూచనలను అధికారులు నమోదు చేసి, నిబంధనల ప్రకారం పరిశీలించాలని సూచించారు. ప్రతి రైతుకు తన భూమికి సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో భూములకు సంబంధించిన సమస్యలు రైతులకు ఇబ్బందులు కలిగించకుండా, సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తూ భూ రికార్డులను ఆధునీకరించడమే సమగ్ర భూ సర్వే లక్ష్యమని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు సూరంపల్లి రామారావు, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి పమ్మి అశోక్, గుమ్మా రోశయ్య, రెవెన్యూ అధికారు తదితరులు పాల్గొన్నారు.



# వేలంపాటలో లడ్డు దక్కించుకున్న గోగి కార్ బాలాజీ

కార్వాన్ నియోజకవర్గం హకీమ్ పెట్ ఏరియాలో శ్రీరామ భజన మండలి యూత్ అసోసియేషన్ లో లడ్డు వేలం పాటలో నిజాం కాలనీ,డివిజన్ బిజెపి అధ్యక్షులు గోగి కార్ బాలాజీ ఒక లక్ష ఐదు వేల రూపాయలకు దక్కించుకున్నారు ఈ కార్యక్రమంలో జి రాజేష్, జి జగదీష్, జి కన్నయ్య లాల్, గోగి కార్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# అన్ని శాఖల అనుసంధానంతో రైతులకి లబ్ది చేరే ప్రక్రియ మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ కూటమి అధికారంలోకి వచ్చాక కళ్యాణ్ చొరవతో ఖరీఫ్ ధాన్యం కొనుగోలు పెరిగింది. 12గంటల లోపే ధాన్యం డబ్బులు రైతుల కథలో వేడి చరిత్ర సృష్టించం. దీనివెనుకాల చాలా కృషి ఉందని మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. 2619 ధాన్యం కొనుగోలు కేంద్రాలు నవంబర్ ఒకటి నుంచి ఏర్పాటు చేస్తున్నాం. 31000ట్రాన్స్పోర్ట్ వెహికల్స్ ఙజూబ అవకాశం కూడా కల్పించి చేస్తున్నాం. మొదటిసారి ట్రాన్స్పోర్ట్ చార్జెస్ రైతుల కాటలో వేసే కొత్త సంస్కరణ ప్రారంబించాంఎ ఎల్నినో ప్రభావం కారణంగా ఇబ్బందులు ఎదురు అవుతాయి అనుకునం కానీ వర్షాలు కొంత ఊరట కల్పించాయి. అన్ని శాఖల అనుసంధానంతో రైతులకి లబ్ది చేరే ప్రక్రియ చేస్తాం. రైతులు అందుబాటులో మిల్ దగ్గరకి ట్రాన్స్పోర్ట్ చేస్కునే విధంగా ఏర్పటు చేసాం. గతంలో కోటి అరవై లక్షలు ధాన్యం ఏర్పాటు చేస్తే ఇపుడు ఎల్నినో వల్ల కోటి పడి లక్షలకు చేరిందని అన్నారు.పరిస్థితి బాగుంటే భవిష్యత్తులో ఇంకా మార్పులు ఉంటాయని అయన అన్నారు.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com